

# వస్త్రసుందరి

## అన్నిమిల్లుల బట్టల షోరూమ్

కాళేశ్వరరావురోడ్డు * గవర్నరుపేట * విజయవాడ

స్కూలు యూనిఫారంక్లాత్ హోలుసేలు ధరలకు తానులుగాను మిల్లుధరలకు రిటైలుగాను లభించును

అన్నిరంగుల చీరలకు మ్యాచింగులు మా ప్రత్యేకత

శుభకార్యములకు రోజువారికి కావలసిన వస్త్రములు

నరసమైన ధరలలో నాణ్యమైన రకములు లభించును

---

# లిటిల్ ఫ్లవర్ స్కూల్

## (ఇంగ్లీష్ మీడియం స్కూల్)

ముదినేపల్లి (P.O.), కృష్ణా జిల్లా.

తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోరే తల్లిదండ్రులకు చక్కని అవకాశము, 5 సంవత్సరములు నిండిన బాల, బాలికలనుండి, 15 సంవత్సరముల వరకు గల బాల బాలికలకు ఆధునికమైన అన్ని వసతులతో గ్రామీణ వాతావరణమునందు హాస్టల్ వసతులతో గల ఇంగ్లీషు మీడియం పాఠశాల.

1968 నుండి ఇప్పటివరకు పంపించిన అన్ని మెట్రిక్యులేషన్ బేచెస్ నూటికి నూరుశాతం కృతార్థులు. 1975 వ సంవత్సరమున పంపించిన విద్యార్థులు 78% ఫస్టుక్లాసులో కృతార్థులై ఆంధ్రలో విజయవాడలో గల అత్యుత్తమ కాలేజీనందు అడ్మిషన్ పొంది ఇంటర్మీడియట్ చదువుచున్నారు.

అడ్మిషన్స్ జూన్ మరియు డిశంబర్

B. S. S. S. ప్రసాదరావు. B. A., B. Ed.

ప్రిన్సిపాల్.

ALITY
SERVICE

DURABILITY
HONESTY.



*The Famous Retail Cloth Shop*

# M/s LAKSHMI GENERAL STORES

**BESANT ROAD :: GOVERNORPET**

**VIJAYAWADA-2**

*Offers a Fabulous Range of Modern Sarees of Elegance and Beauty in their*

**MODERN BIGGEST SHOW ROOM**

* Latest and Stylish Nylex Printed Sarees.
* Fashionable Designs in Handloom Sarees.
* Deluxe & Special Quality Pure Silk Sarees.
* Aristocratic Designs in 100% Terene & Terycot Suitings and shirtings.

REASONABLE AND RIGHT PRICES
COMFORTABLE ACCOMMODATION WITH A SMILE

PLEASE MAKE IT A PRIVILEGE TO PURCHASE IN OUR DECENT SHOP.

ALL KINDS OF GENUINE QUALITY COTTON & SILK SAREES
FROM ALL FAMOUS CENTRES AVAILABLE TO SUIT EVERY TASTE.

Please Purchase always genuine and First Quality Fabrics
which will be more durable and longlasting.

**DO NOT PURCHASE IMITATION & SHOP SOILED GOODS AT DISCOUNTED VALUES.**

It is always a loss for you and will be easily spoiled.

Published by M. Venkataratnam on behalf of A. P. United Teachers Federation From U. T. F. office
Akulavari Veedhi, Vijayawada-2 and Printed by him at Prajasakti Press, Vijayawada-2
*Editor* : M. Venkataratnam

UPADHYAYA
Subscription 116-00
ly ,, 10-00
e Copy 1-00
Ikya Upadhyaya
Akulavari Street,
Vijayawada-2

# ఐక్య ఉపాధ్యాయ

సంపాదకవర్గం :
మైనేని వెంకటరత్నం
(ప్రధాన సంపాదకుడు)
నాదెళ్ళ సీతారామాచారి
కోడూరు నారాయణరావు
అప్పారి వెంకటస్వామి
మోతుకూరు నరహరి

సంపుటి 2 జనవరి 1976 సంచిక 1


## ...త్రిక జన్మదినోత్సవం

... పత్రిక బాలారిష్టాలు దాటి, దినదిన ప్రవర్థమానయై ... పుంజుకొని, ఓ వసంతానికే నిత్యయవ్వన శోభా ...యి. 'జన్మదినసంచిక'గా మీ ముందు నిల్చింది.

ఐక్య ఉద్యమవాణిగా యీ స్వల్పకాలంలోనే తన ...కిని, అచంచలంగా ప్రస్ఫుటంగా తీర్చిదిద్దుకొని వివిధ ...లతో, ఉద్యమ వార్తలతో, జి. ఓ. లతో, స్టేట్ మెంట్లతో ...రంగాలవారి ఆప్యాయత, మాన్యత, ఆదరాభిమానాలు ...ంది, ఆంధ్రప్రదేశ్ నల్దెసల వ్యాపించి, అత్యధిక ప్రచారం ...ల విద్యా వైజ్ఞానిక పత్రికగా ఖ్యాతిగాంచింది. అదురూ బెదురూ ఎడనాడి సమరశీలతతో ఉపాధ్యాయుల కోర్కెల కొరకు, సంక్షేమం కొరకు అనంత పోరాటం సాగింపదలచిన ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ కార్యకలాపాలకు దర్పణమై, ...ది చేపట్టిన ఉద్యమాలకు ఊతమై, ప్రాంతీయ భేదాలనే ...గోడల్ని విచ్ఛేదించి, విశాలాంధ్ర వ్యాప్తమైన ఐక్య ...ధ్యాయ ఉద్యమానికి కరదీపికయై, పీడితోపాధ్యాయుల ...సన్నిధిగా తన చారిత్రక కర్తవ్యాన్ని నెరవేర్చటానికి ...ణిగా రూపొందింది.

...క్య ఉపాధ్యాయకు ఎవరిపైనా అమిత్రవైఖరి లేదు. ...లనారంగంలో పేరుకొనివున్న అవినీతిని తుద...లనీ, దోపిడీశక్తుల ఆటలు కట్టించాలనీ, అధికారదుర...ంలో నియమనిబంధనలు ఉల్లంఘించుతూ నల్లేరుపై ...లా ఉపాధ్యాయులపై జులుంసాగించే అధికార అనధికారు...కర్తవ్యబోధ చేయాలనీ, విద్యారంగంలో ప్రశాంతపరిస్థి... ఏర్పరచాలనీ, పత్రికదీక్ష ... సంకల్పం. ఇది ఎవరికి కోప...ణమైనా లేక తాపకారణమైనా మేము చేయగలిగింది ...లేదు, మరింత దీక్షతో ఉపాధ్యాయుల బాధామయ ...గాథల పరిష్కారానికి కృషిచేయటం తప్ప.

పత్రిక మీది. దాన్ని మీ ఆశలకు ఆశయాలకు అనుగుణంగా మీరే తీర్చిదిద్దుకున్నారు. అందుకు కావలసిన ...వనలు ... వార్తలు ... ప్రకటనలు పంపుతూ కన్నబిడ్డలాగా ...ంటి పాపలాగా అదరిస్తున్నారు... అండగా నిలబడుతున్నారు. నిర్వహణ వ్యయం పెరిగి మొదట కొన్ని అవాంతరాలు ఏర్పడినా, అసంఖ్యాకంగా చందాదారులుగా చేరి స్వయం పో... ...కి బాటలు వేశారు. జీవిత చందాదారులుగా ...ర్థిక పునాదులు వేశారు. ఈ రోజుల్లో ... ఉద్యమ పత్రిక నిర్వహణ ఎంత కష్ట సాధ్యమైనా, తగు ఉత్సాహ ప్రోత్సాహాలిచ్చి మమ్మల్ని ముందుకు నడిపి అన్ని అటంకాల్ని అధిగమించేట్టు చేశారు సహృదయులైన పాఠకులు ... ఉద్యమ కార్యకర్తలు.

అయితే పత్రికను పెంచి పోషించిన మీ ఆదరణ మాపై మరింత గురుతర బాధ్యతను మోపింది. దానికనుగుణంగా యీ సంచికలో మరికొన్ని కొత్త శీర్షికలు ప్రవేశపెడుతున్నాం. అవి మీ ఆమోదాన్ని పొందగలవని భావిస్తున్నాం. భవిష్యత్తులో కూడా మీ అభిప్రాయాలకనుగుణంగా పత్రికను తీర్చిదిద్ద గలమని విన్నవించుకొంటున్నాం.

దేశం ప్రగతి పథంలో పయనించేదానికి అవసరమైన శాస్త్రీయ నూతన విద్యా విధానం రూపొందించేదానికి, సోషలిస్టు చైతన్యం సంస్కృతుల వ్యాప్తికి, ఉపాధ్యాయ సంక్షేమానికి, వృత్తిభద్రతకు, హక్కుల సాధనకు మరింత పదునైన ఆయుధంగా ఐక్య ఉపాధ్యాయ తన కర్తవ్యం నెరవేర్చుతుందని మనవి చేస్తున్నాం.

ఈ సందర్భంలో పత్రికాభివృద్ధికి అహర్నిశలూ కృషి చేసిన.... చేస్తున్న కార్యకర్తలకు, రచయితలకు, విద్యావేత్తలకు, పత్రికా పాఠకులకు తన జన్మదినోత్సవ సందర్భాన ఐక్య ఉపాధ్యాయ నూతన సంవత్సర శుభాకాంక్షలు అందిస్తోంది.

---

### స్వాగతం !

శ్రీ కూరపాటి శేషంరాజు

చెన్నుపాటి హృదయానికి
ప్రతిబింబమై ఉదయించిన
ఆంధ్రావని యంతటనూ
మహాఖ్యాతి నార్జించిన
భయం బాధ పారద్రోలి
నిజం, నీతి ప్రకటించిన
ఓ యు టి. యఫ్. పత్రికారాజమా !
అధ్యాపకులపాలిటి నీరాజనమా !
అందుకో నా స్వాగతం ! అందుకో !!

### దీవెన

శ్రీ జి. యస్. ప్రసాదరావు

ఓ ఐక్యోద్యమ వాణీ !
మహదాశయ శర్వాణీ !
అందుకొనుము నా దీవెన
హృదయపూర్వక మీ భావన !

# జయం

శ్రీ కాసారం కుప్పుస్వామి, యమ్. ఎ.
జూనియర్ కాలేజి, కావూరు

ఐక్యఉపాధ్యాయ జయము !
అధ్యాపక అభ్యుదయము !
వేనవేల ఒజ్జలకిల
వేగుచుక్క దిగ్విజయము !
ఒక్క వర్షమందె నీవు
వయసులోకి వచ్చావు.
ఐక్కచిక్కు పంతుళ్ళకు
బాసటగా నిలిచావు
పంతుళ్ళంతా ఒకటే
బంతిభోజన మ్మిడుమని
ఆంధ్ర తెలంగాణములను
అతికించిన ధీశక్తివి !
ప్రాంతీయత... కేటగిరీ
ప్రత్యేకపు సంస్థలనెడి
బండారము బయటపెట్టి
బ్రతుకునుచూపిన ముక్తివి !
ఉద్యోగములన్ని ఒకటె
ఉపాధ్యాయు లందరొకటె
'ఎయిడెడ్' అని 'సర్కార్' అని
'పంచాయతీరాజ్యమ్మ'ని
చీల్చి... కాల్చి... పాలించెడి
చేతల నెదిరించావు
కడుపులొకటె కవళమొకటె
భారత రాష్ట్రమ్మొకటె
భాషల భావము లొకటే
రాష్ట్రంలో ఉద్యోగుల
రక్తము క్షుత్తును ఒకటే
పదవులు జీతము వేరుగ
పంచిపెట్టు ప్రభుతయేల ?
అన్యాయం అక్రమమని
చాటిచెప్పి దీటుజూపి
వెలుగొందిన మాగాణివి !
తలపుల నూతన బాణివి !
చెన్నుపాటివారి స్మృతికి
మన్నుదిన్న పాములదర
మిన్నుల శంపాలతవై !
అన్యాయం అక్రమాల
అర్జనలకు దుర్భిణివై
'గుసగుసల'లో అవినీతిని
రచ్చకీడ్చి రాటుదేలి
'శహభాష్' అనిపించుకొన్న
చైతన్య జ్వలితాగ్నివి !
మల్లివి... చెల్లివి... తల్లివి
మమతల మా పాల్వెల్లివి !
'ప్రశ్నలు-జవాబు'లుగా
ప్రజ్ఞానం పెంచు ఖనివి
రసనాగ్రమునందు శాస
నములుగొన్న వాల్మీకివి.
'పరగడుపున పస్తులున్న
పంతుళ్ళకు పొద్దుపేమిటి ?
సరిపడు జీతాలులేక
సౌభాగ్యపు బ్రతుకేమిటి ?
పొట్ట ఊరుకొన్నగదా
కట్టుట ముడి ... పెట్టుట :
చట్టి తూటుబొడిచి నింప
జాలుదురే శ్రమపడి ?'
'విద్యయెవుడు సంఘానికి
వెల్గించునొ వెలుగుల మడి
సద్యఃఫలితలములతోడ
సాగించును బ్రతుకురవడి'
అంచు కంచుఘంట మొరసి
అరచెడి ఉద్యమవాణివి !
— ఐక్య ఉపాధ్యాయ జ[యము]
అధ్యాపక అభ్యుదయ[ము]
వేనవేల ఒజ్జలకిల
వేగుచుక్క ! దిగ్విజ[యము]

## హారతులివిగో !

ఆంధ్రావని యు. టి. యఫ్.
అమ్మ కన్న చంటివి
'ఐక్య ఉపాధ్యాయ' నామ
ధేయంబును గంటివి.
ఆదిలోనె మేధావుల
ఆశీస్సుల గొంటివి
అధ్యాపక లోకమందు
అందల మందుంటివి.
హక్కులకై పోరాడగ
సఖ్యత నెలకొంటివి
బాధ్యత గుర్తింపజేయ
బాసటగా నుంటివి.
అధికారం దుర్వినియో
గంబు వద్దనంటివి
అది గాంచిన ఎదిరింపక
వదలను నేనంటివి.
నిర్బంధపు జీవోలను
నిలువుజేయు మంటివి
నిర్భాగ్యపు పంతుళ్ళకు
నీవే దిక్కనంటివి.
నీ జన్మదినోత్సవమ్ము
మా పండగ యంటిమి
అభివందన హారతులివి
గో ! గైకొను మంటిమి.

స్త్రీలకు కనులకింపైన రంగులు, ఆకర్షణీయమైన డిజైనులు గల పట్టుచీరెలు
మరియు మీ అందాన్ని ద్విగుణీకృతం చేయుటకు వలయు అమెరికన్ జార్జెట్
ప్రింటు, యంబ్రాయిడరీ చీరెలు స్టాకు వచ్చియున్నవి.



పురుషులకు కావలసిన

టెరీన్, టెరీకాట్, టెరీవూల్, టెక్ట్సొరైజ్,

సూటింగ్స్, షర్టింగులకు

# అశోక్ స్టోర్సు : బీసెంటు రోడ్ విజయవాడ-2

Phone : 77053 P.P.

# వస్త్ర సుందరి




## అన్ని మిల్లుల బట్టల షో రూమ్

కాళేశ్వరరావురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

అన్నిరంగుల చీరలకు మ్యాచింగులు మా ప్రత్యేకత
శుభకార్యములకు రోజువారికి కావలసిన వస్త్రములు
సరసమైన ధరలలో నాణ్యమైన రకములు లభించును

స్కూలు యూనిఫారం క్లాత్ హోల్‌సేలు ధరలకు
తానులుగాను, మిల్లు ధరలకు రిటైలుగాను లభించును

పట్టు, నూలు, వెండి, జరీ ధరలు పెరిగినమాట వాస్తవము. అయినను యిబ్బందిలేదు.





మావద్ద గ్యారంటీ రంగులు
గ్యారంటీ వెండి, బంగారు
జరీతో వాణ్యముగా
తయారు చేయించబడిన

## డీలక్స్
అండ్
## స్పెషల్ క్వాలిటీ

కంచి ♦ బెనారస్
కుంభకోణం ♦ ధర్మవరం
బెంగుళూర్ ♦ తంజావూర్
అరణి
పట్టుచీరలు

టెరిలిన్సు, నైలెక్సు, ఫాన్సీ వస్త్రములు అన్నిరకములు వేలకొలదిగా సరిక్రొత్త స్టాకులు వచ్చియున్నవి. సరసమైనధరలకు సప్లైచేయగలము.

నకిలీరకములనుకొని మోసపోవద్దు

ఒకసారి మా షాపునకు
విచ్చేయండి

M/s. లక్ష్మీ జనరల్ స్టోర్సు & M/s. శిష్ట్లా లక్ష్మీపతిశాస్త్రి ఫరం

బీసెంటురోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2

ఫోన్స్ : 77052, 73457

హోల్ సేల్ షాపు ఫోన్ నెం. 580
రిటైలు ,, 274
నివాసం ఫోన్ నెం 577

# గొల్లు వెంకన్న అండ్ కో (ఎ.సి)

మఫత్‌లాల్ గ్రూఫ్ ఆఫ్ మిల్సు హోల్‌సేల్ అండ్ రిటైలు

కట్‌పీసెస్ క్లాత్ మర్చంట్సు :: భీమవరం-2

సరికొత్త రకములకు, సరసమైన ధరలకు నేడే సందర్శించండి

పశ్చిమ గోదావరి జిల్లాలో మేము నిర్ణయించిన ధరలకు అమ్మే డీలర్లు

1. శ్రీనివాసా కట్ పీసెస్ యంపోరియం, తణుకు ఫోన్ నెం. 209
2. మఫత్‌లాల్ కట్ పీసెస్ సెంటర్, ఏలూరు ,, 663
3. మఫత్‌లాల్ క్లాత్ సెంటర్, నిడదవోలు ,, 240

ఆఫీస్ : ఫోన్ 74726 రెసిడెంట్ 61644, ఆటోనగర్ 86-328

# శ్రీ సూర్యా మోటార్ వర్క్సు

బీసెంటురోడ్, గవర్నరుపేట, విజయవాడ-2

పయనీర్స్ ఇన్ ఆటోమొబైల్ ఇండస్ట్రీ అన్నిరకముల ఆటోమొబైల్స్ పనులకు, అన్ని రకముల లేత్ వర్క్సుకు ఆధునిక యంత్రములపై అనుభవముకల పనివారిచే సకాలంలో రిపేర్సు చేయబడును.

మెట్కో మెటల్ స్ప్రేయింగ్ మా ప్రత్యేకత

# జీవిత చందాలు

## నిజామాబాద్ జిల్లా



శ్రీ వై వి. కృష్ణయ్య,
జి. జె. కాలేజి, బోధన్.



శ్రీ పి. అమరేశ్వరరావు,
హెచ్.యమ్.పి యస్. స్కూలు, వర్ని.



శ్రీ నన్నపనేని సుబ్బారావు,
టీచర్, కోటగిరి



శ్రీ మున్నంగి సుబ్బారావు,
టీచర్, హెగడల్లి.

**పరిచయం**

నిజమాబాద్ జిల్లాలో శ్రీ పి. అమరేశ్వరరావుగారు విశేష ప్రోత్సాహం అందిస్తున్న సహచరుల అండతో తానే సంఘంగా కదిలి, చొరవతో, దీక్షతో దాదాపు 150 పత్రికలు, 5 జీవిత చందాలు సేకరించిన ఆదర్శ కార్యకర్త.



శ్రీ కె. సింగయ్య,
బి.ఏ.బి.యిడి, ఎరాజ్‌పల్లి.

## పశ్చిమ గోదావరి జిల్లా



**పరిచయం**

శ్రీ తోలేటి పశ్చిమ గోదావరి జిల్లా ఉద్యమ నిర్మాత. శ్రీచెన్నుపాటి సహచరుడైన సీనియర్ కార్యకర్త. చెన్నుపాటి వర్ధంతి సభకు అధ్యక్షత వహించి, అమర జీవి ఆదర్శాలను ఐక్య ఉపాధ్యాయ ముందుకు తీసుకు పోతున్నదని శ్లాఘిస్తూ ఆ నిండు సభలో జీవిత చందాదారుగా చేరేరు.

శ్రీ పరమహంస గారు యు. టి. యఫ్‌కు గర్వింప దగిన చరిత్రగల మొగల్తూరు సమితిలో ఉద్యమాభిమాని.



శ్రీ తోలేటి సుబ్బారావు,

శ్రీ యస్.ఆర్.కె. పరమహంస, టీచర్,
కలుపాలెం, మొగలూరు సమితి.



శ్రీ కె. నారాయణమూర్తి
ఉపాధ్యక్షుడు, ఈమని సమితి
యు.టి.యఫ్ శాఖ, అనంతవరం.



శ్రీ కె. చిట్టిఅబ్బాయి, టీచర్
జడ్.పి. హైస్కూలు, అనంతవరం.




శ్రీ మైనేని రాజగోపాలరావు,
రేపల్లె పంచాయతీ సమితి అధ్యక్షులు.

## పరిచయం

శ్రీ కె. నారాయణమూర్తి, చిట్టి అబ్బాయిగార్లు తెనాలిలో జరిగిన జిల్లా కౌన్సిల్ లో జీవిత చందాదార్లుగా చేరిన ఉద్యమ కార్యకర్తలు.

శ్రీ మైనేని రాజగోపాలరావు గత 30 సం॥ నుండి చాట్రగడ్డ హైస్కూలు కరస్పాండెంటుగా నుండి దానిని ఆదర్శవంతంగా నడిపిస్తున్న విద్యాదాత, విద్యాపోషకుడు మిగిలిన యిరువురూ పెసర్లంక హైస్కూలులో జరిగిన సభలో పత్రిక యెడ ఆదరాభిమానాలు వెల్లడించి జీవిత చందాదార్లుగా చేరేరు.



శ్రీ యస్. సత్యనారాయణ, హెడ్మాష్టర్,
పెసర్లంక, రేపల్లెతాలూకా.



శ్రీ జి. వేణుగోపాలరావు,
వి.యమ్. పెసర్లంక.

# ప్రశ్నోత్తరాలు

శ్రీ వి. లక్ష్మణరెడ్డి, యమ్. ఏ. గన్నవరం, కృష్ణాజిల్లా.

ప్రశ్న : ఉదారపించను అమలునకు వచ్చిన స్థితిలో పి. యఫ్. కు బోనసు యివ్వరని గత సంచికల్లో వ్రాశారు. అనగా మేనేజిమెంటు, ప్రభుత్వము-రెండూ యిచ్చే బోనసా? లేక ప్రభుత్వపంతు మాత్రమేనా ? వివరణ తెలియ జేయండి.

జవాబు : మేనేజిమెంటు ప్రభుత్వ కంట్రిబ్యూషనులు రెండూ యివ్వరు. ఈ పించను అమలు పర్చుతూ జారీచేసిన మొదటి జి ఓ. లో ప్రభుత్వ కంట్రిబ్యూషన్ యుండదని తెలియ జేశారు. తదుపరి విద్యాశాఖా డైరెక్టరుగారు జారీ చేసిన ఎండార్సుమెంటు నెం. 5636/డి1/74 తే 31-8-74 లో తే 1-4-73 వరకు యున్న మేనేజిమెంటుకంట్రిబ్యూషనును, డెత్ - కమ్ - రిటైరుమెంటు గ్రాట్యూటీకి ఉపయోగ పర్చుటకు గాను, గవర్నమెంటు ట్రెజరీలలో జమకట్టవలసినదిగా మేనేజిమెంట్లును కోరాగు.

ప్రశ్న : 25 సంవత్సరముల పూర్తిచేసిన లేక 50 సంవత్సరముల వయస్సునకు చేరిన ఉపాధ్యాయులను రిటైరు చేయబోదురని తెలిసింది. అట్లు రిటైరు అయిన వారికి యెన్ని మాసముల జీతము ముందుగా లభించును ?

జవాబు : ముందుగా లభించేది మూడు నెలల నోటీసు ఈ నోటీను యివ్వనప్పుడు మూడు నెలల వేతనము ముందుగా యిచ్చి రిటైరు చేస్తారు.

ప్రశ్న : సమితి స్థాయి రివ్యూ కమిటీలోనున్న ఆ కమిటి చైర్మన్, బి. డి. ఓ. వగయిరాలు, సమర్థత కలిగియున్నారని, ఉపాధ్యాయులకు సర్టిఫికేట్లు యిచ్చినచో 55 సం॥ వరకు సర్వీసులో కంటిన్యూ అగుటకు అవకాశమున్నదని అంటున్నారు. దీనిపై మీ అభిప్రాయము తెలియజేయండి.

జవాబు : రివ్యూ కమిటీలను యేర్పాటు చేసినది రిటైరు చేయబడవలసిన వారి జాబితాలను తయారు చేయుటకని అభిప్రాయ పడుచున్నా. ఆ జాబితాలలోనున్న వారు తప్ప మిగిలిన ఎంప్లాయీస్ 55 సం॥ల వయస్సు నిండు వరకును సర్వీసులో కంటిన్యూ అగుటకు అర్హులని రివ్యూ కమిటీ అభిప్రాయ పడిందని మనము భావించ వచ్చును.

శ్రీమతి యన్. భారతలక్ష్మిబాయి, కురుమద్దాలి

ప్రశ్న :- నేను సెకండరీగ్రేడు ట్రయిండు ఉపాధ్యాయినిని. నాజీతం రూ 132/- లు. నాకు హాఫ్‌లీవు శాంక్షను అయింది. హాఫ్ పే రూ66/-లు, ఫుల్ డి ఎ రూ 120/-లు వేసి మా పాఠశాల హెడ్మాష్టరుగారు బిల్లుచేసి పంపగా మాసమితి ఆఫీసు హాఫ్‌పేకు పూర్తి డి. ఏ యే ఆర్డరుప్రకారం చేసితిరి అని బిల్లుపైవ్రాసి త్రిప్పిపంపారు, హాఫ్‌పేకు ఎంత డి. ఎ వేసి బిల్లు చేయవలెనో తెలుపండి పూర్తి డి. ఏ పొందుటకు వీలున్న యెడల ఆ ఆర్డరుకాపీని ప్రచురించగోరుచున్నాను.

జవాబు :- పూర్తి డి. ఏ. వేసి బిల్లుచేసిపంపుట సక్రమమైనది. జి ఒ యం. యన్. నెం. 51 ఫైనాన్సు(టి ఏ) డిపార్టుమెంటు 14-2-69 లో "They acordingly direct that the pay for drawal of full D. A. during leave be enhunced from Rs. 200/- to Rs. 500/- అనియున్న విషయము మేరకు మీరు ఫుల్ డి. ఏ. పొందుటకు అర్హులు. ఈ జి.ఓ ను ఈ సంచికలోనే ప్రచురిస్తున్నాం.

శ్రీ కె. వీరభద్రరావు, రామవరము, తూ.గో. జిల్లా.

ప్రశ్న : నేను సెకండరీగ్రేడు ట్రయింగు టీచరును ఒక సమితి ఎలిమెంటరీస్కూలు హెడ్మాష్టరుగా నున్నాను. 19-3-73 నాటికి పాతస్కేలులో 200/-లు గరిష్టవేతనము పొందితిని, ది 1-4-74న సెలెక్షను గ్రేడుకు ప్రమోషనుయిచ్చి ఆ గ్రేడులో రూ210/-లుగా జీతము నిర్ణయించారు. తే1-4-75 నాటికి ఆ గ్రేడులో నాజీతము రూ 220/-లు. క్రొత్తస్కేలులో నేనెప్పుడు ఆప్షను కోరకొనుట లాభసాటిగా యుంటుంది? ఆ తేదీప్రకారం నాకు నిర్ణయించబడు జీతము అలవెన్సులు యెంతెంతయుండునో తెలియజేయండి.

జవాబు : తే 1-1-74న సెకండరీ గ్రేడు స్కేలులో నుండి తే 1-4-74 సెలెక్షను గ్రేడుకు ప్రమోషను అయిన మీరు తే 1-4-74న నే రివైజుడు సెలెక్షన్ గ్రేడు స్కేలులోనికి వచ్చుటకు ఆప్షను కోరుకొనుట మంచిది. మీకు 1-4-74న రివైజుడు స్కేలులో రూ. 400లుగా జీతము నిర్ణయించుతారు. ది. 1-4-75 యింక్రిమెంటు మంజూరు అవుతుంది. అప్పుడు మీ జీతం రూ. 415లు అగుతుంది. ఈ జీతముతోపాటు అడ్‌హక్ కరువుభత్యం రూ. 74-70లు యిస్తారు.

4. శ్రీ యన్. యన్. గుప్త-దేవరపల్లి, విశాఖజిల్లా

ప్రశ్న : నేను హయ్యరుగ్రేడ్ ట్రయిండు టీచరును - దేవరపల్లి వి. యస్. ఎలిమెంటరీ స్కూలులో అసిస్టెంటుగా పనిచేస్తున్నాను. 1974 సం॥లో యింటర్మీడియట్ స్పెషల్ తెలుగులో ప్యాసయి యున్నాను. నాకు జిల్లాపరిషత్ గ్రేడు II తెలుగు పండిట్‌గా ప్రమోషను యివ్వవచ్చునా ? జి. ఓ. తెలియ జేయండి.

జవాబు : యివ్వరాదు. విద్యాశాఖా డైరెక్టరు గారి ఆర్.సి. నెం. 11368 జి. 2/70 ది. 23-11-70 ప్రకారం, డిగ్రీకోర్సులో స్పెషల్ తెలుగుతో గ్రాడ్యుయేటు అర్హత కలిగియున్నప్పుడు మీరు గ్రేడు II తెలుగు పండిట్‌గా, ట్రయిండు పండిట్ స్టేకిస్‌లో జిల్లాపరిషత్తు జి ఓ. యం. యన్ నెం. 417 పంచాయతీరాజ్ (సమితి) ది 1-4-65 లోని ఆదేశములమేరకు ప్రమోషను చేయగలరు-అందుకొరకు కృషిచేయండి.

ప్రశ్న : నేను ఇంటరు ప్యాసైనందుకు ఎన్ని అడ్వాన్సు యింక్రిమెంట్లు యిస్తారు ? ప్రస్తుతం నా జీతం రూ 121 లు గా నున్నది. వివరంగా తెలియ జేయండి.

జవాబు : అడ్వాన్సు యింక్రిమెంట్లు కలిసిన ప్రారంభ వేతనము రూ 87/లకు మించి యెక్కువ జీతమును అనగా రు 121 లు డ్రా జేస్తూన్న మీకు అడ్వాన్సు యింక్రిమెంటు మంజూరు అగు అవకాశములేదు. జి ఓ. ఎమ్. ఎస్. నెం,1818 ఎడ్యుకేషన్ తే 4-12-71 లోని ఆదేశముల మేరకు, అవి ప్రారంభకులకు, లేక రు 87 ల కంటె తక్కువ జీతము పొందు చున్నవారికి మాత్రమే ఉపయోగపడగలవు.

# గుసగుసలు

మెర్జిడ్ స్కేల్సువలన ఉపాధ్యాయులకు ప్రయోజనం ఎండమావులందు దప్పికతీర్చుకొనటమేనని తేలింది. గుర్రం గుడ్డిదైనా దాణాకుకొదవుండదన్నట్లు జాప్యానికి మారుపేరుగా నున్న కొందరు అధికారులకు ఇవి పండుగ రోజులుగా ఉన్నాయి.

అప్పుడే కొన్ని సమితుల్లో అప్షన్ ఫారాలు ప్రింటుకని ఒక్కొక్క టీచరునుండి 2నుండి 4 రూపాయలుదాకా వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. పర్సెంటేజీల వసూళ్ళకు ఉపాధ్యాయులలో ఏజంట్లను సెలక్టు చేసుకోవటం సాగిపోతున్నదని విన వస్తున్నది.

ఉదాహరణకు గుంటూరుజిల్లా వరసత్యాళ్ళూరుసమితిలో టేకెనోవర్ టీచర్ల రీఫిక్సేషన్ సందర్భంలో 23శాతం వసూలు చేసినట్లు తెలుస్తున్నది. మరి అలవాటుపడిన ప్రాణంఊరుకో దుగా! మళ్ళీ మెర్జెడ్ స్కేళ్ళ పండగరాగానే అధికారులుఏజంట్ల ద్వారా అప్షన్ ఫారాలకని టీచర్లనుండి రు. 2/- చొప్పున వసూలుచేసినట్లు, ఎరియర్సులో పర్సంటేజీ నిర్ణయాలకుకూడా సంప్రదింపులు జరుగుతున్నట్లు, ఉపాధ్యాయిలు అప్షన్ఫారాలపై సంతకాలుచేసి పంపితేచాలు మిగతావన్నీ తామే పూర్తిచేయ గలమనిచెప్పి, ఉపాధ్యాయులను చేజిక్కించుకొని తమచుట్టూ ప్రదక్షిణం చేయించుకొనుటకు తగిన ఏర్పాట్లు చేసుకొంటు న్నట్లు టీచర్లు బహిరంగంగా చెప్పుకొంటున్నారు. తమ స్వప్రయోజనాల సాధనకు "ఎమర్జన్సీ వున్నదనీ... నిఘాసంఘాలున్నాయనీ.... జాగ్రత్త!" అని బెదరిస్తున్నట్లుకూడా తెలుస్తున్నది.



## అడుగడుగునా అమ్యామ్యా

"గజానికొక గాంధారి కొడుకన్నట్లు పంచాయతీ రాజ్‌లో అడుగడుగునా అమ్యామ్యాగాళ్లు తయారౌతున్నారు. అసలే మిన్నంటిన ధరలమధ్య టీచర్లు ఉక్కిరిబిక్కిరి ఔతుంటే పులిమీద పుట్రలా ఈ అమ్యామ్యాగాళ్ళ దారుణదోపిడీ ఉచ్ఛస్థాయికి చేరుకొన్నదని రాష్ట్రం నలుమూలలనుంచి వార్తలు వస్తున్నాయి. ఉదాహరణకి తూర్పుగోదావరిజిల్లా రాయవరం సమితి ఇ. ఓ. (ఎడ్యుకేషన్) గారి రేట్లు బదిలీఒక్కింటికి రు 100 నుండి రు 200, డి. యస్. సి. అభ్యర్థుల పోష్టింగు ఆర్డర్సుకు రు 50. హాజరు తక్కువకారణంగా కొన్నిచోట్ల పోస్టులను డిప్యుటేషన్‌చేసి వారిని తిరిగియధాస్థానంలో ఉంచటానికి రు 20, అప్‌గ్రేడ్ ఎరియర్స్‌కు రు 20, యస్. ఆర్. లు ఓపెన్‌చేయటానికి రు 10, ఇక విజిట్ కు 5, రిపోర్టింగుకు జత కోడిపెట్టలు! శేర్‌సెంటర్లనుండి నూనెడబ్బాలు! ఈ పాపం పెరిగి రిపోర్టులుపోతే డిశంబరులో బి. డి. ఓ గారు ఎంక్వయిరీ చేశారట! — ఇదిగోల. ... సమితిఆఫీసు ఎదురు కొబ్బరిచెట్ల క్రిందా రామచంద్రపురం సత్రందగ్గరా!

## దేవుడు వరమిచ్చినా....

తూ. గో. జిల్లాలో సంక్రాంతి పండుగ ముందు అరియర్స్‌తోసహా నూతన వేతనాలు టీచర్లకివ్వాలని చాలా మంది బి. డి. ఓ. లు, ఆఫీసు గుమాస్తాలు ఎంతో శ్రమించి బిల్స్ ప్రిపేర్ చేయించి, ఆథరైజేషన్ కొరకు పంపగా పంచాయితీ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ యల్. యఫ్. ఎగ్జామినర్ ఆఫీసు (కాకినాడ) గుమాస్తాలు రు 200 నుండి రు 400 దాకా ముడుపులు చెల్లిస్తేగాని నూతన జీతాలు ఇవ్వం అని ఏవేవో వంకలుపెట్టి త్రిప్పివేస్తున్నారని, జిల్లా అంతటా గందరగోళంగా వుంది. అత్యవసర పరిస్థితి ఆడిట్ ఆఫీసువారి లంచాల వసూళ్ళకు అడ్డుగావటంలేదా? అని టీచర్లు బాధను వ్యక్తంజేస్తున్నారు. ముందుగా సక్రమంగా పంపిన బిల్లులను కాదని, తదుపరి వచ్చిన బిల్లులను ప్యాస్‌చేసి పంపటం కొంత మంది బి: డి. ఓ. లను ఆశ్చర్య పరిచింది. "దీనిమర్మమేమి తిరుమలేశ!"

## కార్యకర్తలకు, రచయితలకు, పఠితలకు విజ్ఞప్తి

1. రిపోర్టులుగాని, రచనలుగాని పేజీకి ఒక వైపుననే స్పష్టంగా వ్రాసి పంపాలి.

2. ఇంగ్లీషు మాటలు, అక్షరాలు తెలుగు లిపిలో వ్రాయాలి.

3. విద్యాసమస్యలు, సాంఘిక సమస్యలపై ప్రగతిశీల దృక్పథంతో వ్రాసిన గేయాలు, నాటికలు, వ్యంగ్య రచనలు, విమర్శలు, వ్యాసాలు, కార్టూనులు మొదలైన వివిధ సారస్వతప్రక్రియల్ని ప్రచురణకు ఆహ్వానిస్తున్నాం. అవి పావుటావు సైజులో పేజీకి ఒక వైపున(వ్రాతలో) 4 పేజీలకు మించి ఉండరాదు. గేయాలు 10 పంక్తులకు మించరాదు.

4. పాఠకుల కోరిక ననుసరించి క్రొత్తగా "మనమూ - మన ఆరోగ్యమూ" 'నూతన మూల్యాంకన అభిప్రాయవేదిక' ఈ సంచికతో ప్రారంభిస్తున్నాం వాటిని సద్వినియోగ పరచుకొనగోరుతున్నాం.

పాఠకులకు, ఉద్యమాభిమానులకూ

**మా నూతన సంవత్సర శుభాకాంక్షలు!**

ఎడిటర్, 'ఐక్య ఉపాధ్యాయ'

ఆకులవారివీధి, విజయవాడ-2

విజయ కట్ పీసెస్ అండ్ క్లాత్ స్టోర్

రాజవీధి, గూడూరు

సరికొత్త డిజైనులలో అన్ని రకముల వస్త్రములు
సరసమైన ధరలకు మా వద్ద లభించును

ప్రొప్రయిటర్ : సి. ధనంజయ

VISIT ONCE

**SANKAR CLOTH STORES**

RAJA STREET, GUDUR Nellore Dt.
For All Kinds of Cohes Variety Cut Pieces
prop. J. Dasaradharami Reddy

*For Supeirer Quality Use*

**KESORAM CEMENT**

(AJANTA BRAND)

Stockists :- **RADHA AGENCIES**
GAMALLA PALLEM
GUDUR. Nellore Dt.
*Managing Partner* : J. BALAIAH

అందమైన ఫొటోలకు

**రవి ఫొటో స్టూడియో**

ఫొటోగ్రాఫర్స్ మెయిన్ బజారు
గూడూరు, నెల్లూరు జిల్లా

**ఆజంజాహి మిల్స్**

రిటైల్ క్లాత్ షో రూమ్

బీసెంట్ రోడ - విజయవాడ-2

మిల్లువారు నిర్ణయించిన రేట్లకు
ప్రింట్సు, షర్టింగ్సు, కోటింగ్సు
చీరలు,ధోవతులు దుప్పట్లు మరియు
కంట్రోలు బట్టలు దొరుకును

**విజయలక్ష్మి ఎలక్ట్రానిక్స్**

డిస్ట్రిబ్యూటర్లు, కాంమెట్, టెర్క్, బి. ఆర్. పి ప్రొడక్ట్సు

రేడియో మార్కెట్, విజయవాడ-2

డీలర్లు లేనిచోట్ల డీలరు షిప్పులకు
ఉత్సాహవంతులైన స్త్రీ, పురుషుల నుండి
కమిషను పద్ధతిపై రేడియోలు విక్రయించుటకు
అప్లికేషన్సు కోరబడుచున్నాయి.

# నిరక్షరాస్యత నిర్మూలనంలో మన దేశం - సోషలిస్టు దేశాలు

మీరు నమ్మండి నమ్మకపోండి. గత పాతిక సంవత్సరాల్లో మన ప్రభుత్వం అక్షరాస్యత కార్యక్రమం కోసం ఖర్చు పెట్టింది పాతిక కోట్ల రూపాయలు మాత్రమే.

అంటే సంవత్సరానికి ఒక కోటి రూపాలన్న మాట. ఇంకా సరిగ్గా చెప్పలంటే ప్రతి నిరక్షరాస్యుడిపై ప్రభుత్వం ఖర్చుపెట్టింది యేడాదికి రెండు మూడు పైసలు మాత్రమే

ప్రపంచంలో అనేక విషయాల్లో మన దేశానిదే అగ్రస్థానం. అలాగే నిరక్షరాస్యులను హెచ్చుమందిని కలిగివుండటంలో కూడా మనదే అగ్రతాంబూలం. మనదేశంలో 55కోట్ల మంది జనాభా వుంటే అందులో 37 కోట్లకు పైగా నిరక్షరాస్యులే. ఆసియా మొత్తంమీద 50 కోట్ల మంది నిరక్షరాస్యులున్నారు. అందులో 75 శాతం మనభారతదేశంలోనేవున్నారు.

## లాభపడినవారు పై వర్గాలవారే

అయితే, యింతమాత్రాన మన ప్రభుత్వం విద్యకోసం పెద్దగా ఖర్చుపెట్టలేదని అనుకోనవసరంలేదు. గత పాతిక సంవత్సరాలల్లోను ప్రభుత్వం 2100 కోట్లరూపాయలవరకూ విద్యకోసం ఖర్చుపెట్టినమాట వాస్తవమే. అయితే ఈ ఖర్చు పెట్టిన మొత్తమంతా మామూలుగానే పై తరగతులవారికి మాత్రమే ఉపయోగపడింది. మరోరకంగా చెప్పాలంటే; ఈ డబ్బంతా మనదేశానికి లాభదాయకంగా ఉపయోగపడనివారికి ఖర్చుపెట్టబడిందన్నమాట.

గతమాసంలో భారతదేశానికి చెందిన ఇద్దరు ప్రముఖ విద్యావేత్తలు ప్రసంగించారు. అందులో ఒకరు డాక్టర్ మాల్కమ్ ఆదిశేషయ్య ఆయన మద్రాసు యూనివర్సిటీ వైస్ చాన్సలర్: భారత అడల్ట్సు ఎడ్యుకేషన్ అసోసియేషన్ అధ్యక్షుడుకూడా.

ఆయన అక్టోబరు 27వతేదీన పత్రికా విలేకరులతో ముచ్చటించుతూ మన ప్రభుత్వం విద్యకోసం ఖర్చుపెట్టే మొత్తంలో 99 శాతం మామూలు విద్యకోసం వినియోగించుతుంది. ఒక్క శాతం మాత్రమే నిరక్షరాస్యులను అక్షరాస్యులను చేసే విద్యావిధానంకోసం ఖర్చుపెడుతున్నది అని చెప్పారు.

మామూలు విద్యావిధానం అనేక మందిని నిరుద్యోగులను తయారుచేస్తున్నది. ప్రస్తుతం అలాంటి నిరుద్యోగులలో 45 లక్షలమంది గ్రాడ్యుయేట్లు మెట్రిక్యులేషన్ ప్యాసైనవారున్నారు.

మరో ప్రముఖ విద్యావేత్త డాక్టర్ వి వి జాన్ బొంబాయిలో అక్టోబరు 27 వ తేదీన ప్రసంగిస్తూ యిలా అన్నారు: "సరియైన విద్య, సరియైన సాంఘిక వ్యవస్థ - ఈ రెండూ ఒకదానిపై మరొకటి ఆధారపడివున్నాయి. ఇవి ఎంతగా ఒకదానిపై మరొకటి ఆధారపడివున్నాయంటే; ఒకదానికంటే మరొకదానికి ప్రాధాన్యత యివ్వడం సరికాదు '

ఆయన యింకా ఇలా చెప్పారు:

మనదేశంలో ఎక్కువ జనాభాగలదని మనం అధికంగా విచారపడనవసరంలేదు, న్యాయమైన సాంఘికవ్యవస్థలో ఒక వ్యక్తిని వేరొక వ్యక్తి దోపిడీచేయని సమాజంలో ప్రతి ఒక్కరికి అవకాశాలు, సాధ్యమైనంత హెచ్చుగా తన శక్తిసామర్థ్యాలనూ పెంపొందించుకోవడానికి, తమ విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకొని, వాటిని వినియోగించడానికి తగిన అవకాశం గల సమాజంలో సమానత్వం అన్నదానిని ఆదాయం ఎంత అన్నదానితో గాక స్వయంసంపూర్తి అన్నదానితో కొలుచుకోవచ్చు.'

## అంధకార ప్రపంచం

భారతదేశంలో 37 కోట్లమంది నిరక్షరాస్యులలోనూ దాదావు పదికోట్లమంది 5-14 యేండ్ల వయస్సు మధ్య నున్నవారే. వారు అంధకార ప్రపంచంలోనే జీవించుతారు. తమ జీవనోపాధికి వారికి శారీరక శ్రమ మినహా వేరే మార్గంలేదు, అలాంటప్పుడు ప్రజాస్వామ్యం అన్నదానికి అర్థమే లేదు. ఇందుకు ఏదైనా తీవ్రమైన మార్పును తెస్తేతప్ప

అందరినీఅక్షరాస్యులనుచేసే కార్యక్రమానికి తగినంతగా వనరులు మనకులేవు అన్న సాకుకు అవకాశమేలేదు. చదువూ, పనీ - రెండు కలిసివుండే పద్ధతిలో విద్యా విధానాన్ని మనం రూపొందించుకోవలసివుంది. అంటే ఒకవైపున చదువుకుంటూనే సంపాదించుకోవడం, అలాగే సంపాదించుకొంటూనే చదువుకోవడమన్న మాట.

మనదేశ జనాభా 22 కోట్ల 70 లక్షల మంది అంటే 50 7 శాతం 19 సంవత్సరాల వయస్సుకు లోపు వారే మనకు ఎంత పెద్దగా వనరులున్నప్పటికీ వారందరికీ సంపాదించుకొనే ఏదో పని లేకుండా కేవలం స్కూళ్ళకు పంపడం సాధ్యమయ్యే పని కాదు అందువలన మన విద్యా విధానంలో తీవ్రమైన మార్పులను తీసుకొని రావలసివుంది. అప్పుడు మాత్రమే మనదేశంలో నిరక్షరాస్యత అనే పిశాచాన్ని నిర్మూలించ గలుగుతారు.

## 18 మాసాల్లో నిరక్షరాస్యతను నిర్మూలించిన క్యూబా

ఉత్తరవియత్నాం, లేదా క్యూబాలాంటి దేశాల్లో నేడు దాదావు నిరక్షరాస్యులు లేనేలేరు క్యూబాలో విప్లవానికి పూర్వం గ్రామీణ ప్రాంతాలలో 70 నుండి 80 శాతంవరకూ నిరక్షరాస్యులుండేవారు. విప్లవానంతరం దాదావు 18 మాసాల్లోనే క్యూబాలో నిరక్షరాస్యత పూర్తిగా నిర్మూలించబడింది.

ఈ విషయంలో క్యూబావారు ఖచ్చితంగా విప్లవ పద్ధతిలో వ్యవహరించారు. ప్రతిస్కూలునీ, ప్రతి కాలేజీనీ,

ప్రతి ఫ్యాక్టరీని, ప్రతివ్యవసాయ క్షేత్రాన్ని వాళ్ళు విద్యాలయంగా మార్చివేశారు. అక్షరాస్యులందరినీ అయా సంస్థల్లోనూ ప్రదేశాల్లోనూ ఉపాధ్యాయులుగా జేశారు. నిరక్షరాస్యులను ఇంత త్వరితగతిని నిర్మూలించడంలో వారు అనుసరించిన లక్ష్యమేమంటే; ప్రతినిరక్షరాస్యునికి అక్షరాలు నేర్పడం. వారి అక్షరాభ్యాసాన్ని పరిమితంగానే అంటే ఒక వెయ్యిమాటల వరకు నేర్పడం ఈ పరిమితమైన మాటల సహాయంతోనే నేడు క్యూబాలో పరిపాలనలో వున్న సమాజ స్వభావాన్ని వివరించేవారు. అలాగే దేశంలోవచ్చిన మార్పులను, తాముసాధించిన విప్లవాన్ని, సమాజంలోనూ, ప్రకృతిలోను వ్యక్తియొక్క పాత్రను ఆ పరిమితమైన మాటలుగల బాషలోనే క్లుప్తంగా నేర్పేవారు.

ఆ తరువాత వార్తాపత్రికలు ఇతర పత్రికలు కూడా సామాన్య ప్రజలకు అర్థమయ్యేట్టు ఆ పరిమితమైన మాటలతోనే ప్రచురించేవారు. ఆ విధంగా సామాన్య ప్రజలు తమ పరిమితమైన మాటలుగల భాష ద్వారానే తమంతతాము అభివృద్ధి కావడం ఇంకా ఎక్కువ మాటలను నేర్చుకొని ఉన్నత విజ్ఞానాన్ని ఆర్జించుకొనేవారు,

## వియత్నాంలో కూడా

వియత్నాంలో కూడా ఇదే విధంగా జరిగింది, ఆ దేశంలో ఫ్రెంచివారు, అమెరికావారు దారుణమైన యుద్ధాలు సాగించి వర్ణించవలవిగాని విధ్వంసాన్ని జరిపినప్పటికీ, వారు తమ దేశంలో నిరక్షరాస్యతను సమూలంగా తుడిచిపెట్టి వేయగలిగారు.

కాబట్టి భారతదేశానికి నిరక్షరాస్యతనిర్మూలనకు అనుసరించదగినగుణపాఠాలు లేకపోలేదు. కాని భారతదేశంలో ప్రస్తుతం ఉన్నతస్థానంలో వున్నవారు ఇంకా వలసవిధానపు విలువలకే కట్టుబడి వున్నందున, ఈరకంగా మొత్తంజనసామాన్యానంతటినీ అక్షరాస్యులను చేసే కార్యక్రమాన్ని ఎన్నటికీ అమలు జరపరు. ఎందువల్లనంటే ఈరకమైన కార్యక్రమం చివరికి నేడు ఉన్నతులుగా వున్నవారు గొప్పగా విశ్వసించే, బహుళ ప్రచారం చేసే విలువలనే ప్రజలు తిరస్కరించేందుకు దారితీస్తుంది.

## బ్రిటిష్ వారి కుహవాలు

బ్రిటిష్‌వారు మనదేశాన్ని పాలించేటప్పుడు ఎంతో కుత్రబుద్ధితోనే ఇలాంటి 'ఉన్నతు' లను తయారు చేశారు. సార్త్రే చెప్పినట్లుగా ఈ యూరోపియన్ ఉన్నతులు ఈ దేశంలోకూడా 'ఉన్నతుల'ను తయారుచేయడానికి పూనుకున్నారు. వారు తమకు బాగా పనికివచ్చేవారిని ఎన్నిక చేసుకొనేవారు, వారికి పాశ్చాత్య సంస్కృతిని నూరిపోసేవారు. ఆడంబరమైన పదజాలంతో వారి నోళ్ళను కుక్కేవారు. ఈ రకమైన ఆడంబరమైన విద్యతోనూ, పచ్చి అబద్ధాలతోనూ వారు సంతృప్తిపడి తాము గొప్పవారమనుకొనేవారు. తమ తోటి సోదరులకు నేర్పేదేమీ వారివద్ద వుండేదికాదు. బ్రిటిష్ వారు ఏమి చెబితే అదే గొప్పదని తందాన తానగా తయారయిపోయేవారు.

అక్షరాస్యులు లేకుండా నైపుణ్యతలేని ప్రజలు లేకుండా మనదేశ ఉత్పత్తిని ఎన్నటికీ పెంచలేము మన దారిద్ర్యాన్ని నిర్మూలించుకోలేము. మనదేశంలోని అత్యధిక మెజార్టీ ప్రజలను అంధకారంలోవుంచి సంతకాలం మనదేశం నేడుఏస్థితిలో వున్నదో అదేస్థితిలోనే వుండిపోతుంది. మనదేశంలో సగం మంది అహారం లేక అలమటిస్తూ వుంటారు. మరో 40 శాతం మంది దారిద్ర్యంతో బాధపడుతూవుంటారు. తక్కిన పది శాతం ప్రజలు మాత్రమే బాగా తిని తెగబలుస్తూ వుంటారు.

—'బ్లిట్జ్' నవంబరు 8 వ తేదీ సంచికనుండి


సంక్రాంతి శుభాకాంక్షలతో

మధురమైన మిఠాయిలు మరియు కాలాకు

భారత్ స్వీట్ స్టాలును

మరియు

రుచికరమైన దక్షిణ భారత ఫలహారములకు

హోటల్ శ్రీనివాస్‌ను

సందర్శించండి.

మహాత్మాగాంధీ రోడ్, కొత్తగూడెం.

With the best compliments from :

SREE PANDURANGA IRON STORES

Iron, Hardware & Paints Merchants

Mahatma Gandhi Road,

KOTHAGUDEM

Stockists for :

BRITISH PAINTS

OPENING SHORTLY

With the best compliments for the New year from :

SRI GANESH OIL MILLS

FOR PURE AND QUALITY OILS

Groundnut Oil, Coconut Oil gingelly Oil, KUSUMA OIL and all kinds of edible Oils.

Main Bazar, KOTHAGUDEM.

శ్రీ గణేశ్ ఆయిల్ మిల్లు

(కుటీర పరిశ్రమలను ప్రోత్సహించండి)


12

సీరియల్

# అభినవ నీతిచంద్రిక

'రత్నం'

అనగనగా ఓ వీర్రాజు

ఆయనకు పెద్ద పెద్ద మీసాలు.

అందుకని ఆయన్ని 'మీసాల వీర్రాజు' అని అంటారు.

మనిషి లాగనే ఆ మీసాలుకూడా ముసిలివై మసిలి పోయినయ్.

వెండి తీగల్లా మెరిసే ఆ మీసాలు నిమురుకొంటూ వెనకటి తన వంశ వైభవాన్ని ... ప్రాభవాన్ని ... ఠీవినీ ... దర్జానీ గుర్తుకు తెచ్చుకొంటూ కాలంగడపటం ఆయన అలవాటు.

ఇప్పటికీ ఆయనకు పల్లెటూళ్ళో ఓ పాతికెకరాల భూవసతీ పెద్ద మండువాలోగిలీ ఉంది. ఇరవైయేళ్ళు ఏకచ్ఛత్రాధిపత్యంగా పంచాయతీనేలిన మహారాజాయన అపుడు ఆయనకు చుట్టుపక్కల పెద్దపేరు. ఊళ్ళో ఏతగాదా వచ్చినా ఆయన లోగిలిలోనే తీర్పులు జరుగుతుండేవి. అపుడాయన నందంటే నంది ... పందంటే పంది. అందుకని ఎన్నికలు వచ్చినవుడల్లా అభ్యర్థులు ఆయన్నే ఆశ్రయించేవాళ్ళు, నాయకులూ, వినాయకులూ ఆయన యింటిచుట్టూ బలాదూరు తిరుగుతుండేవాళ్ళు.

సమయం, సందర్భం చూసి మొదట ఓ ప్రైవేట్ బస్ రూట్ సంపాదించాడు వీర్రాజు. ఆ తర్వాత రకరకాల పర్మిట్లూ ... కాంట్రాక్టులూ ఒళ్లోకే వచ్చిపడినయ్ 'ఇంతింతై వటుడింతయై' అన్నట్టు ఎదగటం మొదలెట్టేడు క్రమంగా. రెండుచేతులా ఎడాపెడా సంపాదించి పట్టణంలో ఓ మేడగట్టుకొని స్థిరపడ్డాడు. ఓ వడ్లమిల్లుకూ, రెండు సినిమాహాళ్ళకూ యజమాని అయ్యాడు. డబ్బు పోగయినకొద్దీ అధికారం కూడ అదే తోవకువచ్చింది.

మొదట వాళ్ళ వార్డులో మునిసిపల్ కౌన్సిలర్ అయ్యాడు. తర్వాత చైర్మన్ అయ్యాడు క్రమంగా అగ్రశ్రేణికి చెందిన పట్టణ ప్రముఖుల జాబితాలోకెక్కాడు. ఓ కాలేజీ కమిటీకి ప్రెసిడెంటుకూడా అయ్యాడు.

ఇవుడాయన పూర్తిపేరు 'మాజీ చైర్మన్ మీసాల వీర్రాజు :

డబ్బునుగురించీ సంపాదనగురించీ ఆయనకు ఓ దృక్పథముంది.

'ఈ రోజుల్లో డబ్బున్నవాడే మనిషి. సమాజంలో అతనికే గౌరవం ... పలుకుబడి! డబ్బుంటే కొండమీద కోతినైనా దింపవచ్చు మహామంత్రులనైనా ఆకట్టుకోవచ్చు. ఏపదవులైనా పొందవచ్చు. ఎన్ని సుఖాలైనా అనుభవించవచ్చు.

అంత కీలకంగా ఉన్న 'డబ్బును' గడించైనా సంపాదించాలి. ఏపని తలపెట్టినా దానికి 'లాభమే' పరమావధిగా ఉండాలి. రోడ్లు చెడిపోయినా .... వంతెనలు కూలిపోయినా .... భవనాలు మట్టమైనా ... ఆనకట్టలు కొట్టుకుపోయినా ఫరవా లేదు.

ఎన్ని జీవితాలు ఆరిపోయినా లక్ష్యపెట్టకూడదు.
అసలు ఒకళ్ళు ఆరిపోతేనే మరొకళ్ళు వెలిగేది!
ఒకటి కూలిపోతేనే మరొకటి పైకి లేచేది!

దయ .... దాక్షిణ్యం ... ప్రేమ ... అనురాగం మొదలైన మానసిక భావాలన్నీ డబ్బునుబట్టి ఏర్పడేవే ... దాని చుట్టూ తిరిగేవే.

డబ్బొకటే నిత్యం ... సత్యం!
మిగతాదంతా భాష్ ... భ్రమ!

మొదట ఓ లక్ష కూడబెట్టటం కష్టం. ఆ తర్వాత అదే పిల్లల్ని పెడుతుంది.

లోకంలో ఎక్కడైనా చూడండి ... డబ్బుదే రాజ్యం!

— ఇలా సాగుతుంది ఎరిగినవాళ్ళు కన్పించినపుడల్లా ఆయన ఉపన్యాసం.

అంత సంపాదించీ ... విశ్రాంతి ననుభవిస్తున్న అతనికి ఓ దిగులు పట్టుకొంది. అది క్రమంగా మనోవ్యథగా మారింది.

'తాను కూడబెట్టిన డబ్బు నీళ్ళలా ఖర్చుపెడుతున్నారు పిల్లలు.

పెద్దవాడు సమితి ప్రెసిడెంటు అయ్యాడు. వారానికి రెండు మూడు రోజులు కారేసుకొని సమితి ఆఫీసుకు వెళ్ళి వస్తాడు. మిగతా కాలమంతా ఏ హైదరబాదో ... ఏ ఢిల్లీయో ఓ గుంపును వెంటేసుకొని తిరుగుతుంటాడు. వాళ్ళంతా బెల్లం చూట్టూ మూగే ఈగలని తెలీదువాడికి. ఆ మధ్య 'మంత్రి'


Step in with Confidence!

VIJAI NOVELTIES

Fancy & Ladies Centre
Vysya Satram Lane,
KOTHAGUDEM.

STEP OUT WITH SATISFACTION

విజయ్ నావెల్టీస్



సంక్రాంతి శుభాకాంక్షలతో

తీయని జ్ఞాపకాలకు – సకాలంలో అందజేసే
మీ చిరకాల స్నేహితుడు-ఫొటోగ్రాఫీలో అనుభవంగల

రామా స్టూడియోకి

(బోళ్ళవారి బిల్డింగ్సు) దయచేయండి లేదా
ఫోన్ 560 తో సంప్రదించండి.

ప్రో॥ కావలి సీతారామయ్య (తాతయ్య)

పాలకొల్లు. ప. గో. జిల్లా


13

అవుతాడని ఓ పుకారు పుట్టింది. అక్కడినుండి ఖర్చుకూడా పెరిగింది.

కట్నంగా వచ్చిన లక్ష రూపాయలూ సమితి ఎన్నికల్లో హారతి కర్పూరమైనయ్ ఇంటికి వచ్చినపుడల్లా మిల్లులోనో... సినిమా హాల్లోనో ఖర్చు రాసి ఓ పచ్చ నోట్ల పొత్తి ఖద్దరు సిల్కు లాల్చీ జేబులో కుక్కుకొని బయులుదేరతాడు వంది మాగధుల్తో. తిరిగి వచ్చేసరికి పైసా ఉండదు జేబులో.

ఇక రెండోవాడికి క్లబ్బు పిచ్చి. వాడికి తిండీ నిద్రా అక్కడే. ఆపైన తాగుడు. ఉంపుడుకత్తెలూ, పట్టణంలోని పేరుమోసిన రౌడీలూ... బడాచోర్లు, పనికిమాలినవాళ్ళంతా వాడి స్నేహితులు. ఎప్పుడో చుక్క తెగి పడినట్టు ఊడపడతాడు ఇంటికి. పెళ్ళాన్ని గొడ్డును బాదినట్టు బాది అందిన డబ్బూ దస్కం, నగానట్రా పట్టుకుపోతాడు. పుట్టినచోటల్లా అప్పులు చేస్తాడు.

ఎప్పుడూ జాలీ... జలాని ! – ఇదీ వాడి జీవితం.

ఇక కూతురు ఉంది. ఆమె జీవితమే కాస్త పచ్చగా ఉంది. అల్లునికి ఢిల్లీలో ఉద్యోగం. సంవత్సరానికో రెండు సంవత్సరాలకో తండ్రిని చూట్టానికి వస్తుంది. వచ్చినపుడల్లా ఓ బిడ్డను విడిచిపెట్టి పోతుంది,

ఇంట్లో ఇప్పుడు పదిమంది పిల్లలు. వాళ్ళసందడి.

పెద్దాడికి ముగ్గురు రెండోవాడికి ఇద్దరు, కూతురికి ఐదుగురు.

ఆ మనవలూ మనవరాళ్ళతోనే తన కాలక్షేప మిప్పుడు. స్వంతబిడ్డలు "వంశోద్ధారకు"లవుతారన్న ఆశ ఎప్పుడో చచ్చింది వీర్రాజుకు. ఇపుడాయన తపనంతా వాళ్ళ పిల్లలమీదే.

ఆ పిల్లలూ సరిగ్గా పెరగటంలేదు.

తన ఊహకు తగినట్టు ఎదగటంలేదు.

ఒక్కొక్కళ్ళదీ ఒక్కొక్కకథ విన్పిస్తునది రోజూ.

తండ్రుల్లాగానే వాళ్ళు డబ్బు నీళ్ళలా ఖర్చుపెడుతున్నారు.

పదిరూపాయలనోటు పది నయాపైసల క్రింద లెఖ్ఖ వాళ్ళకి.

వాళ్ళకి దేన్నిగురించీ ఓ లక్ష్యంలేదు... నిలకడలేదు

వాళ్ళని ఎలాగైనా దారికితేవాలి.

తనతర్వాత తనంతటివాళ్ళని చేయాలి.

కాని ఎలా ? ఎలా ?? ఎలా ???

—ఆ ఆలోచనల్లో సతమతమౌతూ చుట్ట వెలిగించి... ఈజీఛైర్లో వెనక్కి చేరగిలబడి ఓ నిట్టూర్పు విడిచాడు వీర్రాజు.

అంతలో వచ్చారు మిత్రులు ఒకరొకరే

అంతా రిటైరైన వాళ్ళు... జీవితానుభవాలు పండిన వాళ్ళు.

ఓ సబ్ కలెక్టరు ... ఓ మాజీ యం. యల్. ఏ... ఓ ప్లీడరు... మరో డాక్టరు ! అంతా హైరేంక్ వాళ్ళు.

వాళ్ళతో పిచ్చాపాటీ మాట్లాడుతూ ప్రతిసాయంత్రం గడపటం వీర్రాజు హాబీ.

అందరికీ బిస్కట్లూ... టీలూ అందియ్

అప్పుడు వచ్చాడు విశ్వనాథం... రిటైర్డ్ ప్రిన్సిపాల్ ... ఆయనవెంట ఓ కొత్తముఖం.

'వీరెవరు?' అన్నట్టు చూశాడు వీర్రాజు ... విశ్వనాథం వంక.

'విష్ణుశర్మగారని... మన కాలేజీలో ఎడ్వర్టైజ్ చేయ

సంక్రాంతి శుభాకాంక్షలతో

Phone : 3 4 2

విశ్వశాంతి

లారీ సప్లయి ఆఫీసు

ప్రొ॥ టి. అంజనేయులు

కెనాల్ రోడ్ - పాలకొల్లు

With the best compliments from :

Phone : 482

INDUKURI CHINA VENKATRAJU & Co.

FERTILISERS, PESTICIDES DEALERS,

Bram Exporters & Commission Agents

CANAL ROAD

PALAKOL.

P. C. 534260 West Godavary.

లేదూ... ఆ హిస్టరీ లెక్చరర్ పోస్టుకు అప్లై చేశాడు మిమ్మల్ని పరిచయం చేద్దామని తీసుకొచ్చాను:

విష్ చేశాడు విష్ణుశర్మ.

తానూ విష్ చేసి 'కూర్చోండం'టూ కుర్చీ చూపేడు వీర్రాజు అతిథికి. వళ్ళీ టీలూ బిస్కట్లూ వచ్చినయ్.

'మన విష్ణుశర్మగారు విజ్ఞాన నిధి. మా ఊరే మా పిల్లలందరికీ చదువు చెప్పిన వాడీయనే ఎలిమెంటరీ స్కూలు టీచర్‌గా చేరి... క్రమంగా గ్రాడ్యుయేటయి ఇప్పుడు ఫస్ట్ క్లాస్‌లో మాస్టర్ డిగ్రీపొందారు. స్వయం కృషితో పైకివచ్చారు. పత్రికల్లో 'బృహస్పతి' పేరుతో వచ్చేవి వీరి రచనలే.

బోలెడన్ని టేలెంట్స్ ఉన్నయ్... మీరే చూస్తారుగా! అంటూ ఉపోద్ఘాతం ప్రారంభించాడు విశ్వనాథం,

'ఓహో... అలాగా!' ఓ ఆకర్షణ కలిగింది విష్ణుశర్మ అంటే వీర్రాజుకు. తొలిపరిచయంలోనే తనకవసరమైన వ్యక్తిగా కన్పించాడు.

క్రమంగా వారి సంభాషణ 'చదువుల' మీదికి తిరిగింది.

ఇక మొదలెట్టాడు వీర్రాజు.

'ఏం చదువులో ఏమో ఎందుకూ కొరగాకుండా పోతున్నయ్. మా పిల్లల్ని చూస్తున్నాగా. తెల్లారి లేచింది మొదలు వాళ్ళ వేషాలేమో... భాషలేమో? లేవటమే జాముపొద్దెక్కి లేస్తారు. ఒళ్ళు వని ముట్టుకోరు. స్కూళ్ళకి వెళ్తున్నారన్న మాటేగాని చదువేమీ వంటబట్టటం లేదు.

మొన్న మన కాలేజీకల్లే వెళ్ళేను చూద్దామని. అసలక్కడ చదువు వాతావరణమే లేదు. గోడలన్నీ చెడరాతకి ఉన్నయ్ రకరకాల రాతల్తో.

ఎక్కడచూసినా ఎ. యన్. ఆర్ జిందాబాద్!

ఎన్. టి. ఆర్. జిందాబాద్!

దానికి తగినట్టు సినిమాపోస్టర్లు.

అర్ధనగ్నంగా... మత్తుచూపుల్తో ఉంటాయ్ ఆబొమ్మలు.

వాటివంక చూస్తూ అష్టవంకర్లు పోతుంటారు పిల్లలు.

ఏ విద్యార్థినైనా చూడండి... పత్రికవస్తే ముందుసినిమా పేజీలు తిప్పుతాడు. ఆతర్వాత అవతల పారేస్తాడు. అతనికి దేశం సంగతి పట్టడంలేదు. సంఘంసంగతి పట్టటంలేదు. దానికి తగినట్టు చౌకబారు చెత్త పుస్తకాలు.

కాలేజీదగ్గర అన్ని బడ్డీకొట్లు ఉన్నాయా... వాటినిండా డిటెక్టివ్ పుస్తకాలు... సెక్సునవలలు... బూతు పత్రికలు. ఆ బొమ్మల్ని చూస్తుంటే దోకువస్తుంది.

పిల్లల చూపంతా ఆ పుస్తకాలమీదే ఆ బూతుబొమ్మల మీదే,

ఎక్కడజూచినా సెక్స్... సెక్స్... సెక్స్!

ఇక వేషాలుచూద్దామా వాళ్ళు చదువుకోనే పిల్లలుగా లేరు. ఫేన్సీడ్రస్ పోటీకి తయారైనట్టుంటారు.

ఆ పెరిగిన చెంపలూ, పక్షిగూళ్ళలా జుట్టూ, బడి చక్రాల కళ్ళజోళ్ళూ, లంగాడిజైన్ షర్టులూ, బెల్బాటమ్ ప్యాంట్లు రోమియోఫోజులా ఇకిలింపులూ సకిలింపులూ ఓహ్ కుర్రతరం ఎంత అపమార్గం పడుతున్నదో మన కర్మకాలి తుదకు ఆ సేపు రోడ్డుమీద నుంచుంటే.

అబ్బాయిలే అలాఉంటే అమ్మాయిలింకా రెండాకులు ఎక్కువే చదువుతున్నారు. అన్నీ కృత్రిమ హావభావాలు. వేషం ఎంత సెక్సీగా ఉంటే అంత కల్చర్ పెరిగినట్టు భావిస్తున్నారు. గురూషర్టులూ, కమీజులూ స్లీవ్‌లెస్‌లూ మినీట్యూట్లూ ఎక్స్‌పోజ్రబాలూ బొడ్డుక్రింద చీరలూ అన్నీ నకిలీ కల్తీ! ఉత్తి ఫాల్స్ ప్రెస్టేజీ! మాట్లాడితే పార్వర్డు అంటారు ఈ కుర్రకారు. చాలా నికిదగిన వ్యక్తిత్వం సంస్కారం వీళ్ళకి అలవడటంలేదు. అంతా కృత్రిమ జీవితంలో మునిగితేలుతున్నారు. మా పిల్లలూ ఆ నుడిగుండంలో చిక్కుకున్నారు. వాళ్ళని ఎలాగైనా ఉద్ధరించాలి. అటువంటి మనిషికోసమే వెతుకుతున్నాను' అంటూ తన మనసులోని వ్యధనంతా బయటపెట్టి ఓనిట్టూర్పు విడిచాడు వీర్రాజు.

కాస్త కుదుటబడి 'మా పిల్లల్ని అప్పగిస్తాను... వాళ్ళని దారికి తేగలరా? అని అడిగేడు విష్ణుశర్మను చివరికి.

ఆలోచనలో పడ్డాడు విష్ణుశర్మ.

'ఒప్పుకోండి... ఫరవాలేదు' - ప్రోత్సహించాడు విశ్వనాథం.

'సరే... ఓ నెల రోజులు టైమివ్వండి అభివృద్ధికన్పించి నా పద్ధతి మీకు నచ్చితే అలాగే ఆ తర్వాత కూడా కొనసాగిస్తాను.' అన్నాడు విష్ణుశర్మ తన అంగీకారాన్ని తెల్పుతూ.

వెంటనే ఓ వెయ్యిరూపాయిల చెక్కు ఇచ్చి 'ఇవి వాడుకొంటూ ఉండండి. ఇదే మీరాశించిన ఉద్యోగమనుకోండి. ఎంత ఖర్చయినా సరే నాక్కావలసింది పిల్లలు బాగుపడటం. సరయిన దారికి రావటం. ఇక వాళ్ళ బాధ్యతంతా మీదే!' అంటూ పిల్లలందర్నీ వరసగా పిల్చి ఒక్కొక్కరినే పరిచయం చేశాడు విష్ణుశర్మకు వీర్రాజు.

బంతుల్లా ఉన్నారు పిల్లలు. తెలివితేటలుకూడా తక్కు


సంక్రాంతి శుభాకాంక్షలతో

మహర్షీస్ జనరల్ స్టోర్సు

బుక్ సెల్లర్స్; పి. పి. రోడ్,

పాలకొల్లు - 534260

ఎలిమెంటరీ హైస్కూలు మరియు కాలేజీ పుస్తకములు,

స్టేషనరీ ఫ్యాన్సీ రకములు సరసమైన ధరలకు

లభించు ముఖ్య కేంద్రము.



సంక్రాంతి శుభాకాంక్షలతో

అంతర్జాతీయ మహిళా సంవత్సరమున మహిళలు

సాధించిన ప్రగతికి మా జోహార్లు

అంతర్జాతీయ మహిళా సంవత్సరమునకు వీడ్కోలు

"స్త్రీల అలంకరణ వస్తువుల ప్రప్రథమ షోరూం"

పూనమ్ ఫ్యాన్సీ & కంగన్‌హాల్

స్టేషన్ రోడ్డు - కొత్తగూడెం.

సరసమైన ధరలు-సరిక్రొత్తడిజైన్లు ఇదేమాప్రత్యేకత

గా ఏమీ లేవు. వాళ్ళతో రెండురోజుల్లో కలిసిపోయాడు విష్ణుశర్మ. క్రమంగా వాళ్ళల్లో ఒకడయ్యాడు. వాళ్ళ అభిరుచులన్నీ కనిపెట్టాడు.

ఇక 'బ్రెయిన్ వాష్' ప్రారంభించాడు.

ఓరోజు వాళ్ళందరిని వెంటబెట్టుకొని వాళ్ళ తాతగారి ఊరు తీసుకెళ్ళాడు తోటా... దొడ్డీ తిప్పాడు. కాలువల్లో ఈత లేయించాడు. కోతి కొమ్మంచి, గోడుంబిళ్ళాటా ... చెరపట్టీలూ ఆడించాడు బురదలో ... దుమ్ములో, ధూళిలో నడిపించాడు. అక్కడి పిల్లల్తో కలిపి కేరింతలు గొట్టించాడు. చివరికి ఓ మామిడి తోపుంటే అక్కడికి చేర్చాడు.

ఓ పచ్చటి చెట్టుకింద కూర్చోబెట్టి మీకు 'మీసాలయ్య' కథ తెలుసా అని అడిగాడు.

'ఉహు...'

'మోసాలయ్య కథో...?'

'అబ్బే...'

'వేషాలయ్య కథో...?'

'అస్సలు తెలియదు.'

'భలే పిల్లలే మీరు. ఈరోజుల్లో వీళ్లు ఎక్కడజూసినా కన్పిస్తారు. నేనో కథ చెప్తాను. సాంతం విని ఆ మీసాలయ్య ఎవరో మీరు తక్కిన చెప్పాలి. చెప్పేదా?' అని అడిగాడు పిల్లల్ని విష్ణుశర్మ; 'చెప్పండి ...చెప్పండి' అంటూ చుట్టూ చేరారు పిల్లలు. విష్ణుశర్మ ప్రారంభించాడు మీసాలయ్యకథ.

[సశేషం]


సంక్రాంతి శుభాకాంక్షలతో

బాలాజీ మైనపు వత్తులు

తయారు చేయువారు :

బాలాజీ ఇండస్ట్రీస్

కొత్తగూడెం, ఖమ్మం జిల్లా



సంక్రాంతి శుభాకాంక్షలతో

మీకు కావలసిన అన్నిరకముల స్కూలు పుస్తకములు, పురాణ గ్రంధములు, ఉపాధ్యాయులకు కావలసిన అన్ని రకముల ఫారములు, స్టేషనరీ సామాన్లు సరసమైన ధరలకు లభించును.

గోపాల్ స్టోర్స్, పాలకొల్లు.

ఏజంట్సు : వెంకట్రామ అండ్ కో.,


# నూతన మూల్యాంకన

అనుభవంగల ఒక విద్యాధికారి

(మన పత్రికా పాఠకులనేకులు 'నూతన మూల్యాంకన' శీర్షిక ప్రారంభించమనికోరుతున్నారు. మనము వద్దన్నాకద్దన్నా ప్రాథమిక సెకండరీ పాఠశాలల్లో ఆ విధానము అమలులోకి వచ్చింది అందుకని యీ శీర్షిక ఉపాధ్యాయుల ప్రయోజనం కోసం ప్రారంభిస్తున్నాం. ఈ విధానంమీద సందేహాలుపంపితే సమాధానాలు ఇవ్వబడతాయి. ఆచరణలో ఎదురౌతున్న అనుభవాలు వ్రాస్తే వాటికి 'అభిప్రాయవేదిక' కింద ప్రచురింపగలం. కాన పాఠకులు సంగ్రహంగా... సమగ్రంగా తమ అభిప్రాయాన్ని, సందేహాల్ని పంపి ఆ శీర్షికకు న్యాయంకలగజేయుటానికి ఆహ్వానిస్తున్నాం. —సం.)

మూల్యాంకన మనకు క్రొత్తపదము కాదు. కాని నూతన మూల్యాంకన అందరకు క్రొత్తదిగా కనుపించుట ఆశ్చర్యకరము. అందుచే ఈ నూతన మూల్యాంకన విధానమును ఒకసారి పరిశీలింతము.

మనదేశ రాజ్యాంగ చట్టమునందలి ఆదేశ సూత్రము 45 ప్రకారము 14 సంవత్సరముల వయోపరిమితి గల పిల్లలకు ఉచిత నిర్బంధ విద్య యివ్వవలసియున్నది. కాని ఆ లక్ష్యమును మనము సాధించలేకపోతిమి 6-11 సం॥ బడి యీడు బాలబాలికలకు మాత్రము ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య లభించునట్లు ఉత్తర్వు లిచ్చినను అవి అమలు పరచుటలో కృతార్థులము కాజాలకపోతిమి. కారణము సాంఘికపరమగు ఆచారములు - అలవాట్లు - ఆర్థికవనరులు-తల్లిదండ్రుల అసక్తి లోపము మరియు విద్యాచట్టములోని బలహీనత ముఖ్యము. తత్కారణముగ ఒకటవ తరగతిలో చేరినవారిలో షుమారు 50 శాతము IV తరగతి పూర్తిచేయుచుండిరి. 30% మాత్రము VII తరగతి వరకు చేరుచుండిరి, కనుకనే జాతీయ విద్యా సంఘము 'నిలుపుదలలు అపవ్యయము, అనుజాడ్యములు ప్రాథమికవిద్యను పీడించుచున్నవి. వీటికిముందు పాఠశాలలు ఆకర్షణీయముగ తయారయి పిల్లలను పాఠశాలలు వదలకుండునట్లు చూచుట అవసరము' అని ఉద్ఘాటించింది

ఆ ఉద్దేశ్యముతోనే ప్రభుత్వమువారు 27-11-71 తేదీన విడుదలచేసిన ఉత్తర్వు నంబరు G. O. 1781 ప్రకారము 7, 10 తరగతులలోతప్ప మిగిలిన తరగతులలో నిలుపుదలలను ఆపిచేయుచు, విద్యార్థుల వికాసమును నిరంతరము పలువిధములగు మూల్యాంకన పద్ధతులద్వారా తెలుసుకొను పద్ధతి అమలులోకి వచ్చింది. అదియే ఈ నూతన మూల్యాంకనపద్ధతి

ఈ పద్ధతి లక్ష్యప్రధానతగలది. విద్యాలక్ష్యములను దృష్టిలో ఉంచుకొని విద్యార్థియొక్క మూర్తిమత్వాభివృద్ధిని పరిశీలించుటకు అతనియొక్క జ్ఞానరంగము, భావావేశరంగము, మరియు మానసిక సంచలనాత్మక రంగములందలి పరిణామములను వివిధరకములగు నికషలు, నిర్దేశములు, క్రమాభివృద్ధి పత్రావళుల సాయమున నిరంతరము పాఠశాలలో ప్రవేశించి

16

నది మొదలు పాఠశాలను వదలి వెళ్ళువరకు పరిశీలించి అంచనా వేయుట జరుగును.

విద్యావిధానమును క్రింది ముక్కోణపు ఆంతశ్చర్యగ చెప్పవచ్చును.

లక్ష్యములు

బోధన అభ్యాసనకృత్యాలు △ మూల్యాంకన

విద్యాలక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని వానిని సాధించుటకు అనువగు బోధనాభ్యసన కృత్యాన్ని ఏర్పాటుచేసుకొని ఉపాధ్యాయుడు బోధనసాగించి లక్ష్యసాధనకు అంచనావేయుటకు మూల్యాంకనపద్ధతుల నుపయోగించుట ఈ విధానములోని కార్యక్రమము.

ముందు లక్ష్యముల గురించి కొంత ఆలోచింతము. విద్యా లక్ష్యములు సూక్ష్మముగ మూడు రకములు.

1. జ్ఞానరంగమునకు సంబంధించినవి.
   i జ్ఞానము ii అవగాహన iii. నైపుణ్యము.
2. భావావేశరంగమునకు సంబంధించినవి.
   i దృక్పథములు ii. అసక్తులు.
3. మానసిక సంచలనాత్మకరంగమునకు సంబంధించినవి.
   i నైపుణ్యము ii చేతితోచేయు యిశరపనులు.

ఈ లక్ష్యములను గమనించుటకు ఉపయోగపడునవి స్పష్టీకరణములు. విద్యార్థి ఒక లక్ష్యమును సాధించినట్లు స్పష్టము చేయుటకు వాడు సాధనమే స్పష్టీకరణ. పైతెల్పిన లక్ష్యములన్నింటికి కొన్ని స్పష్టీకరణలను ఈ క్రింద పొందు పరచుట జరిగినది.

| లక్ష్యము | స్పష్టీకరణ |
| --- | --- |
| 1. జ్ఞానము | i గుర్తించుట ii తిరిగిచెప్పుట. |
| 2. అవగాహన | i ఉదహరించుట ii వర్గీకరించుట iii వ్యక్తపరచుట iv పోల్చుట-భేదములు తెల్పుట v తప్పులను కనుగొనుట, vi తప్పులను సవరించుట. |
| 3. నైపుణ్యము : | i పటములు గీయుట ii. వస్తువులను సేకరించి,అమర్చుట iii నమూనాలు చేయుట. |

ఒక విద్యార్థి రెండువస్తువులను పోల్చి లేక రెండు వస్తువుల భేదములను చెప్పగల్గిన అవి విద్యార్థి చేసిన స్పష్టీకరణలు. ఆ స్పష్టీకరణలవల్ల విద్యార్థి ఆ రెండు వస్తువులను అవగాహన చేసికొనినట్లు భావింతుము. కాన మన పాఠ్యప్రణాళికలయందు ఈ లక్ష్యములకు, స్పష్టీకరణలకు ప్రముఖస్థానము గలదు. మూల్యాంకనయందు కూడా ఆ స్పష్టీకరణలు, లక్ష్యములకు సంబంధమగు ప్రశ్నలుండును. ఈలక్ష్యములలో భాషలకు, భాషేతర విషయములకు కొలదిభేదము లుండును. భాషలలో విషయజ్ఞానము, భాషాజ్ఞానము, సాహిత్యజ్ఞానము సముపార్జించాలి.

1. విషయజ్ఞానము :- పాఠ్యాంశము, కవిజీవితాలు, పూర్వగాథలు మొదలగునవి.

2 భాషాజ్ఞానము :- వాక్యభాగములు - పదజాలము - నుడికారములు - పదభేదములు - వ్యాకరణము - విరామ స్థానములు-ఉచ్చారణ-వర్ణక్రమము.

3. సాహిత్యజ్ఞానము:- శైలి, అలంకారములు, ఛందస్సు, రసములు, పద్యగద్య నాటక స్వరూపములు.

ఈ పై మూడింటికి కొన్ని స్పష్టీకరణలు ఈ క్రింది విధముగా నుండును. (సశేషం)

## బి. యిడి. హిందీ పండిత శిక్షణాభ్యర్థులకు వెంటనే జీతాలు స్టయిఫండ్ చెల్లించాలి ప్రభుత్వానికి హైదరాబాద్ సభ విజ్ఞప్తి

హైదరాబాద్‌లోని ప్రభుత్వ బోధనాభ్యసన కళాశాలలో బి.యి.డి, హిందీ పండిత శిక్షణా విద్యార్థుల సమావేశం నవంబరు 20 న జరిగింది. తెలంగాణాలోని అన్ని జిల్లాలనుండి, కర్నూలు జిల్లానుండి సైతం వచ్చిన విద్యార్థులు ఆ సభలో పాల్గొన్నారు. శ్రీ నరసింహాచారి (వరంగల్) ఆ సభకు అధ్యక్షత వహించారు. రాష్ట్రీయ టి యఫ్. కార్యదర్శి శ్రీ యం. నరహరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అధ్యక్షులు తొలిపలుకులతో ఏ ఉపాధ్యాయ సంఘం తమకు జీతాలు, స్టయిపెండు వచ్చేట్టుకృషిచేస్తే వారిని తాముఆదరిస్తామని అంటూ కొన్ని ప్రసిద్ధ సంఘాలు, ఉపాధ్యాయ ప్రతినిధులుగా చెలామణి అవుతున్నవారు తమ సమస్యను పట్టించుకోకపోవటంపట్ల తమ విచారాన్ని వెల్లడించారు.

ఆ సభలో శ్రీయుతులు అర్. రామిరెడ్డి, (మహబూబ్ నగర్ జిల్లా) రాఘవాచారి (ఆదిలాబాద్ జిల్లా) కృష్ణకుమార్ ఎస్. శ్రీవాత్సవ (హైదరాబాద్, బాలయ్య (మెదక్) విజయ భాస్కర్ (ఖమ్మం) తమ సమస్యల్ని వివరించి యు టి. యఫ్. వాటి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. శ్రీ యం. నరహరి ప్రసంగిస్తూ యు టి యఫ్. సంవత్సర కాలంలో రెండు రాష్ట్ర వ్యాపిత కార్యక్రమాలు నిర్వహించిందనీ, శాఖలు ఉన్నచోటల్లా సమస్యల సర్వే కార్యక్రమాన్ని చేపట్టి నిర్విరామంగా సామూహిక వ్యక్తిగత సమస్యా పరిష్కారానికి కృషి సాగిస్తున్నాయనీ, మీ శిక్షణాభ్యర్థులకు జీతాలు, ఫ్రెష్ వారికి స్టైయిఫండ్ ప్రభుత్వం చెల్లించే విధంగా యు టి.యఫ్. కాయకష్టులా కృషి చేయగలదనీ, నెలసరి జీతాలు వస్తున్న వారే నగరంలో అనేక ఇబ్బందులు పడుతుండగా జీతాలు లేకుండా ఇలా ఆర్థిక దిగ్బంధనం విధించటం దారుణమనీ, సంఘటిత శక్తి దేనినైనా సాధించగలదనీ ఉద్బోధించారు. బి. యి. డి. హిందీ పండిత శిక్షణాభ్యర్థులకు వెంటనే జీతాలు, స్టైయిఫండ్ చెల్లించాలని ఆ సభలో తీర్మానించారు.

సంక్రాంతి శుభాకాంక్షలతో
రవీంద్రా జనరల్ స్టోర్సు
పెనుగొలను - (కృష్ణాజిల్లా)
ప్రొప్రయిటరు : కొత్తూరు గుర్నాధం.
మావద్ద సైకల్ స్పేర్‌పార్ట్సు, పావులర్, బియస్ సి, ట్రైంఫ్, సి.యస్ సి. పాదరక్షలు, స్టేషనరీ, టెక్స్టు బుక్స్. అన్నిరకముల ఫ్యాన్సీ వెరైటీస్, సరసమైన ధరలకు లభించును.



17

గమనిక : ఏ ఉపాధ్యాయుణ్ణి, విమర్శిస్తూకాదు, మూల్యాంకనా విధానాన్ని అగౌరవిస్తూకాదు. కేవలం కాసేపునవ్వించుటకుమాత్రమే.

ఉపాధ్యాయునిపేరు : సంతానం కుచేలరావు

# వినోదాత్మక సమగ్ర విషయ విభాగ ప్రణాళిక

పాఠ్యాంశము : బ్రతుకలేని బడిపంతులుగారి సంసార గణితము

తరగతులు : 1 నుండి 5 తరగతులు

విద్యార్థుల సంఖ్య : 150

| పీరియడ్లు | పాఠ్య విభాగములు | బోధ నాంశములు | బోధనా లక్ష్యములు స్పష్టీకరణ | అధ్యాపకుని కృషి | విద్యార్థుల కృషి | బోధనా పద్ధతులు | బోధ నోపకరణములు | నిర్దేశ్యములు |
|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 |
| 30 రోః (ఒకనెల) | 1 ముసలితల్లి | బియ్యము<br>పప్పు<br>ఉప్పు | జ్ఞానము: ఉపాధ్యాయుని సంసారమునుగురించును. జ్ఞప్తికి తెచ్చుకొనును. | ప్రైవేట్లు చెప్పుట, ప్రోనోట్లు వ్రాయుట, వంటింట్లో దాగుకొని | గోలీలాడుట కుస్తీ పట్టుట గంతులేయుట దెబ్బలాడుట కప్పులేచి పోయేలా | పిల్లలను బెదరించుట కొట్టుట గ్రుద్దుట, జుట్టు పట్టు | 1. బెత్తము<br>2 చుట్టలు<br>3. అగ్గిపెట్టె<br>4 మంచినీళ్ల కుండ | 1. ఉపాధ్యాయుని జీతం రూ 300 ఖర్చు రూ.400 అప్పు ఎంత ? |
| | 2. రోగిష్టి భార్య | చింతపండు<br>ఉల్లిగడ్డలు<br>మిరప కాయలు | అవగాహన: ఇంతమంది పిల్లలను కనడం బుద్ధి తక్కువ అనుకొనును. | లేదని పించుట జీతము రాలేదని బొంకుట వచ్చిన జీతమును ఎవరెవరికి ఎంత | అరచుట పెదబొబ్బలు పెట్టుట కూనిరాగాలు తీయుట ఇక బడికి రావద్దని అనుకొనుట | కొని పైకి ఎత్తుట చెవులు మెలి వేయుట గోడ కుర్చీ వేయించుట కోదండం తీయించుట | 5 చెంబు<br>6. కుక్కి మంచం<br>7. దిండు<br>8. నశ్యం డబ్బి | 2. పూరింపుము జీతం — తేదీన వచ్చును.<br>3. వచ్చిన జీతం — నిమిషములుండును. |
| | 3. ఐదుగురు ఆడపిల్లలు | మంచినూనె<br>కొబ్బరి నూనె<br>కిరస నాయిలు<br>ఇంటి అద్దె | వినియోగం: ఉపాధ్యాయ పదవి శత్రువు సైతం చేయగూడదు. అని అనుకొనును. | ఇవ్వాలి అనే సమస్యను పరిష్కరింపలేక బడికి ఎగనామం పెట్టి భుక్తి కోసం తిండీతిప్పలు లేకుండ వీధుల్లో | | తలగోక్కొనుట లెంపలు వాయించుకొనుట. గోచి సవరించుకొనుట గురక పెట్టుట | | 4. అప్పులను — జన్మలలో తీర్చును. (పూరింపుము) ఈ జన్మ, వచ్చే జన్మ మరో జన్మ. |
| | 4. ముగ్గురు మగపిల్లలు | పాలు,<br>పెరుగు,<br>చాకలి,<br>మంగలి, | వర్గీకరణ: ఉపాధ్యాయుని ఇతర ఉద్యోగుల జీతబత్తెములతో పోల్చుకొనును. | యాచించుట భార్యసణుగుడు వ్యర్థ ప్రయత్నముతో అవుట తల్లికి కావలసిన మందులదండకం, | | | | 5 ఉపాధ్యాయుని తలపై నున్న వెంట్రుకలు ఎన్ని ? |
| | | వగైరా<br>వగైరా | నైపుణ్యము: ఉపాధ్యాయునిలా కనిపించిన వారినెల్లా అప్పుకోసం పీడించుట. | పిల్లల గొంతెమ్మకోరికలను ఓపిగ్గా వినుట | | | | |

రచన: కూరపాటి జగన్నాథం, బి. ఏ.,
ప్రధానోపాధ్యాయులు, ఊటుకూరు, ఖమ్మంజిల్లా.

మా ఖాతా దారులకు శ్రేయోభిలాషులకు
సంక్రాంతి శుభా కాంక్షలు
పండుగకు 20-12-75 నుంచి 20-1-76 వరకు 15 % + 5%
ప్రత్యేక రిబేటు
వన్నెలీనే రంగులు, ఆకర్షణీయమైన డిజైనులు గల
అసలైన వెండి జరీతో తయారయిన కంచిపట్టు
చీరలకు, లంగాలకు తప్పక దయచేయండి
హైదరాబాదులోని ఆలిండియా ఇండస్ట్రియల్
ఎగ్జిబిషన్‌లో గాంధీ భవన్ పక్కగా గల
లైనులో మా స్టాలును దర్శించండి

**కంచి కామాక్షమ్మ పట్టు చేనేత**
**కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్**

హెడ్డాఫీసు : కంచి
బ్రాంచి : ఆరండల్ పేట
మసీదువీధి, విజయవాడ-3
ఫోన్ నెం. 77375

గమనిక:- కంచి ధరలకే మా బ్రాంచిలోలభించును



పాఠకులకు నూతన సంవత్సర శుభా కాంక్షలతో
సమర్పించు మా కొత్త ప్రచురణలు

1. మృత్యోర్మా అమృతంగమయ -తేజోవతి 8-00
(రాక్షసనామ సం.లో ప్రథమ బహుమతి పొందినది)
2 కళ్యాణ వేదిక -ఎ. జి. హేమలత 6-00
ఆంధ్రప్రభ దినపత్రిక సీరియల్
3 మబ్బునీడలు -దోనేపూడి రాజారావు 6-00
కృష్ణా పత్రిక సీరియల్
4 పరువు ప్రతిష్ట -నెల్లూరు వేదవతీదేవి 6-00
5. బ్రతుకు బాధలు -ఎన్. జె. ప్రకాశరావు 6-00
ప్రజామత సీరియల్
7. మతములు ప్రవక్తలు -దేవర కొండ 16-00
8. విరియని వెన్నెలలో వినిపించని రాగాలు 11-00
-కోడూరు పద్మిని

ప్రతులకు : **వాహినీ పబ్లిషింగ్ హౌస్**
గవర్నరుపేట, విజయవాడ-2
ఫోన్ 73686



ఫోన్ నెం. షాపు 409
నివాసం 755

**శ్రీనివాసా క్లాత్ యంపోరియం**

మేనేజింగు పార్టనర్ : కచాల అప్పారావు
హోల్ సేల్ మరియు రిటైల్ కట్ పీసెస్ క్లాత్ మర్చంట్స్
పి. పి. రోడ్ - భీమవరం - 534202 (ఆం.ప్ర)

వివాహాది శుభకార్యములకు పట్టుచీరలు, నేత, జరీచీరలు,
మరియు రోజువారీ వాడుకకు మిల్లు వస్త్రములు,
కట్ పీసెస్‌లో సరసమైన మిల్లు ధరలకు
టోకుగాను, చిల్లరగాను లభించును.



Contract From

**M/S. NAGESWARA TALKIES**

HIGH CLASS EXHIBITORS
IN
ALL LANGUAGES

KOTHAGUDEM

# మనమూ-మన ఆరోగ్యం

డా॥ యం. రామారావు యమ్.బి.బి.యస్.
ప్రజా వైద్యశాల, విజయవాడ

(ఉపాధ్యాయులు ఎక్కువమంది, మారు మూల గ్రామాలలో అనారోగ్యకర పరిస్థితులలో పని చేయవలసి వుంటుంది. గనుక ఆ ప్రాంతాలలోని ప్రజలకంటె కొద్దిగా తెలిసినవారు గనుక వారే. వారికి, యితరులకు సహాయకారిగా వుంటుందనే ఉద్దేశ్యంతో యీ శీర్షిక ప్రారంభించుతున్నాం. నెల నెలా ఒక్క వ్యాధి దాని నివారణోపాయాలు వివరించబడతాయి. స్వయంగా సలహాలు కావలసినవారు డాక్టరుగారికి వ్రాసి పొందవచ్చు.)

## టి. బి.

ఈ జబ్బు-ట్యూబర్క్యులస్ బాసిలై-అనె క్రిములవల్ల వస్తుంది. మైక్రోస్కోపుద్వారా చూసినప్పుడు ఇవి చిన్నచిన్న ( - - - ) లాగా కనిపిస్తాయి.

మనం పీల్చే గాలి ద్వారాగాని, తీసుకొనే అహారం ద్వారాగాని ఈ క్రిములు మన శరీరంలో ప్రవేశిస్తాయి. రక్తంద్వారా ఈ క్రిములు శరీరంలో ఏ భాగాన్నయినా చేరగలవు-ఆ భాగములో జబ్బును సృష్టించగలవు. ఎక్కువగా మనం పీల్చే గాలిద్వారా ఊపిరితిత్తులలో ప్రవేశించి పల్మనరీ ట్యూబర్క్యులోసెస్ (పి. టి.) అనే జబ్బును కలిగిస్తాయి. కీళ్ళలోచేరి ట్యూబర్క్యులస్ ఆర్థ్రైటిస్, మెదడులోచేరి ట్యూబర్క్యులోమా-మొదలగు జబ్బులను కలిగిస్తాయి. వీటన్నిటిలోకి పి. టి. ముఖ్యమయినది, ఎక్కువగా వచ్చేది.

పి. టి. లక్షణాలు:- 1. సామాన్యంగా దగ్గుతో ప్రారంభమవుతుంది. పొడిదగ్గు - సాయంత్రము, రాత్రులు ఎక్కువగా వుండవచ్చు. ఇది క్రమేణా ఎక్కువవుతుంది.

2. సాయంత్రం అయ్యేసరికి నీరసంగా ఉంటుంది. కొద్ది పాటి జ్వరం కూడ ప్రారంభమవుతుంది. రోజులు గడిన కొలది ఎక్కువవుతుంది.

3. రాత్రిళ్ళు సరిగా నిద్రరాకపోవటం,

4. ఆకలి లేకపోవటం.

5. క్రమేణా మనిషి చిక్కిపోవటం, బరువు తగ్గటం జరుగుతుంది.

6. విశ్రాంతి సమయాల్లో, నిద్రపోతున్నప్పుడు కూడా నాడి వేగంగా కొట్టుకొంటుంది.

ఊపిరి తిత్తులలో చేరిన ఈ క్రిములు క్రమేణా ఊపిరి తిత్తులను ధ్వంసం చేస్తాయి. ఈ క్రిములచుట్టూ వచ్చటి చీములాటి పదార్థం గూడుకడుతుంది. వీటిని ట్యూబర్కిల్స్ అండారు. కొన్నిచోట్ల ఊపిరితిత్తులను తినివేయటంవలన కేవిటీను-ఏర్పడవచ్చును. ఇలా ఊపిరితిత్తులతోపాటు రక్త నాళాలుకూడా దెబ్బతింటే-దగ్గినప్పుడు రక్తంపడవచ్చు. కొంతమంది పేషంట్లు దగ్గినప్పుడు రక్తం పడుతోందన్న కంప్లైంటుతోనే హాస్పిటలుకు వస్తారు. (అంతకుముందు కొద్దిపాటిజ్వరం, దగ్గువున్నా అశ్రద్ధచేసి వుండవచ్చు.) కొందరిలో ఈ రక్తంపడటమనేది మొదటిదశలోనే జరగవచ్చు.

జబ్బు నిర్ధారణ :- దగ్గు, ఒకవూటు జ్వరము, చిక్కిపోవటం-ఉన్నప్పుడు ఈ దేశంలో మొట్టమొదటిసారిగా ఆలోచించవలసింది టి. బి గురించి ఊపిరితిత్తులలో ఈ క్రిములు కలిగించే విధ్వంసాన్నిబట్టి గాలిపీల్చేటప్పుడు కొన్ని ధ్వనులు వినిపిస్తాయి, వానినిబట్టి జబ్బును అది ఏ ప్రాంతములో వున్నది తెలుసుకోవచ్చును. రక్తపరీక్షలో E. S. R. బాగా ఎక్కువగా ఉంటుంది. ఎక్సరేవలన వ్యాధిని నిర్ధారణ చేయవచ్చు. ఎంత వరకు వున్నది, ఏ రూపంలో ఉన్నది నిర్ధారణ చేయవచ్చు. ట్యూబర్కిల్సు వున్నప్పుడు opasity వుంటుంది. Cavlties వుంటే కనిపిస్తాయి.

ఊపిరితిత్తుల పైపొరకు టి. బి వస్తే ఆ పొర మందమెక్కడంగాని, ఆ పొరలమధ్య నీరు చేరటంగానీ జరుగుతుంది. అవుడు ప్లూరసీ అని, ప్లూరలోయి, ఫ్యూజన్ అని పిలుస్తారు.)

వైద్యం : ఈరోజుల్లో టి. బి శాస్త్రరీత్యా నయంచేయగలిగిన జబ్బుల్లో ఒకటి. కాని, ఈ సమాజంలో, ఈ పెట్టుబడిదారీ వ్యవస్థలో దారిద్ర్యం, అవిద్య, అనారోగ్యం రాజ్యమేలుతున్న ఈ దేశంలో ఈ జబ్బును అందరిలోను నయంచేయటం సాధ్యంకాదు. డబ్బున్నవారిలో మాత్రమే నయంచేయదగిన జబ్బుల్లో ఒకటిగా మాత్రమే దాన్ని పరిగణించవచ్చు.

ఈ వ్యాధిని నయంచేయటానికి విశ్రాంతి, అహారము, మందులు ఈ మూడు ముఖ్యం. ఒకనెలపాటు పూర్తి విశ్రాంతి 5, 6 నెలలపాటు శరీరం అలిసేటంతగా పనిచేయకుండా ఉండటం అవసరం.

పౌష్టికాహారం ముఖ్యముగా మాంసకృత్తులు హెచ్చుగా ఉన్న అహారం. (పాలు, గ్రుడ్లు, చేపలు, మాంసం మొ॥) ఎక్కువగా తీసుకోవటం అవసరం. టి. బి. పేషంట్లు తీసుకోగూడనిదంటూ ఏమీలేదు. ఏది యిష్టమైతే అది తీసుకోవచ్చు.

మందులు:- Steptomy cine ఇంజక్షన్లు

టి. బి. మందులన్నిట్లోకి శక్తివంతమైనది. 100 ఇంజక్షన్ల వరకు వాడవలసిఉంటుంది. దగ్గు, జ్వరము తగ్గేవరకూ రోజు కొక ఇంజక్షను చొప్పున, ఆ తరువాత రోజువిడిచిరోజు కొక ఇంజక్షను చొప్పున వాడవచ్చు. తరువాత మూడురోజుల కొక ఇంజక్షను చొప్పున వాడవచ్చును,

I. N. H :- Steptomycine తరువాత శక్తివంతమైన మందు, అన్ని మందులకంటె చౌక, రోజుకు 300 మి. గ్రా చొప్పున చివరి వరకు వాడవచ్చును.

P. A. S :- ఇదికూడ మంచిమందు రోజుకు 10, 12 గ్రాముల వరకు వాడవలసి వుంటుంది. కారప్పూస పలుకుల లాటి పలుకుల రూపంలోను, మాత్రల రూపంలోను దొరుకుతుంది. ఈ మందు ఎక్కువ మోతాదులో తీసుకోవాలి కావున మ్రింగుట కొంచెం కష్టం.

Thiacetazone :- ఇది రోజుకి 150 మి. గ్రా. చొప్పున వాడాలి. ఇదికూడా చౌక, కొద్దిమందికి ఈ మందు పడక

20

పోవుటవలన వాంతులు రావచ్చును. అలాంటప్పుడు ఈమందు మార్చి మిగిలిన మందులు వాడాలి.

**Ethambutol :-** ఇది శక్తివంతమయిన మందే కాని ఖరీదైన మందు. 50 కి. గ్రా. బరువున్న రోగికి రోజుకు 450 మి. గ్రా. చొప్పున వాడవలసి వుంటుంది.

ఇదిగాక **Dianazide, Pronicid, Kenamycine** మొదలైన మందులున్నవి. ఇవన్నీ పై మందులకన్నా ఎక్కువ ఖరీదైనవి. తక్కువ శక్తివంతమైనవి. పై మందులు పడని సందర్భాలలో మాత్రమే ఇవి వాడవలసి వుంటుంది.

టి. బి. లో మందులు ఎక్కువకాలం వాడవలసి వుంటుంది. పి. టి. లో మందులు షుమారు సంవత్సరం వాడవలసి వుంటుంది. టి బి ఎక్కువగా వున్న తెనుల్లో ఇంకా ఎక్కువకాలం వాడవలసివస్తుంది. **Joint T. B, Bone T.B** లలో 2-3 సం॥ వరకు మందులు వాడవలసివుంటుంది. ఒక సంవత్సరమువరకు పూర్తి విశ్రాంతి అవసరము )

మనదేశంలో చాలమంది సం॥పాటు మందులు వాడలేరు. వాడగలవారిలోకూడ అనేకులు 2, 3 నెలలు వాడిన తరువాత బరువు పెరిగి హుషారుగా వుండేసరికి. ఇంక తగ్గిపోయినట్లేనన్న భావంతో మందులు మానివేస్తారు. 1, 2 నెలల్లో క్రిములు పెరిగి జబ్బు తిరగబెడుతుంది. క్రిములు ఇదివరకు వాడిన మందులకు నిరోధక శక్తిని పెంచుకుంటాయి అందువలన మందులు ఇదివరకటంతబాగా పని చేయవు. కొత్తమందులు ఖరీదు ఎక్కువ, శక్తి తక్కువ అందువలన ఈతడవ జబ్బు తగ్గటానికి మరింత ఎక్కువకాలంపడుతుంది. కొంతమంది మళ్ళీమళ్ళీ మందులు మానేస్తూనే వుంటారు. ముఖ్యంగా మందులు కొనుక్కోలేక. అలాంటప్పుడు ఈజబ్బు దీర్ఘకాలిక వ్యాధిగా మారుతుంది. మందులు వాడినంతకాలం ఉపశమనమిస్తుంది. మానేసిన కొద్దిరోజులలో తిరుగబెడుతుంది. బ్రతికినంతకాలం దానితో బాధపడవలసిన స్థితి ఏర్పడుతుంది.

★

## జీవిత చందాలు

శ్రీ కె. ఎల్లాగౌడ్ అండ్ అదర్స్, కొత్తగూడెం రు116/-
శ్రీ కల్లూరి వెంకటరామరాజు భీమవరం ప. గో. రు 116/-
పై ఉద్యమాభిమానులందరికీ సంపాదకవర్గం తరఫున, రాష్ట్ర సంఘం తరఫున కృతజ్ఞతాభి వందనాలు!


సంక్రాంతి శుభాకాంక్షలతో

అన్నపూర్ణ కార్పొరేషను
పాలకొల్లు. ఫోన్ నెం. 360
వాయిదాల పద్ధతిని నడిపే సంస్థ
శ్రీ రామా సైకిల్ అండ్ మోటారు స్టోర్సువారి
అభివందనలతో.




## ఆదర్శ వివాహం

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర సంఘ ఉపాధ్యక్షులు, తూ. గో. జిల్లాశాఖ అధ్యక్షులు అగు శ్రీ పి. బి. ముత్తారావుగారి జ్యేష్ఠపుత్రుడు చి॥ వరప్రసాద్. బి. కాం. కు రాజమండ్రి మునిసిపల్ టీచర్ శ్రీ దండు సుబ్బరాజుగారి పుత్రిక చి. సౌ. ఉదయ కుమారికి ది. 7-12-75 ఉ 8 గం. లకు ఆదర్శ వర్ణాంతర వివాహం అతివైభవంగా యు. టి. యఫ్ రాష్ట్రసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటుస్వామిగారి ఆచార్యత్వం క్రింద జరిగింది. శ్రీ కందుకూరు వీరేశలింగం పంతులు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎ. వి. చలపతిరావుగారు అధ్యక్షత వహించారు.

పలువురు బంధుమిత్రులు, అధికార అనధికార్లు, రాజకీయనాయకులు, ట్రేడ్‌యూనియన్ నాయకులు, వివిధ ఉపాధ్యాయ సంఘ కార్యకర్తలు సుమారు 15 వందల మంది ఆ ఆదర్శవివాహాన్ని తిలకించి వధూవరులకు శుభాకాంక్షలందించారు. పలువురు సంఘసంస్కరణాభిలాషులు, ముఖ్యమంత్రి, వెల్ఫేర్ శాఖామంత్రి, జిల్లా పరిషత్ చైర్మన్ శుభాకాంక్ష సందేశాల్ని పంపారు.

ఆ సందర్భంలో వధూవరుల తలిదండ్రులు యు. టి. యఫ్‌కు చెరియొక రు 116/- లు కానుకగా ఇచ్చారు.

చిరంజీవులు వరప్రసాద్, ఉదయకుమారి యువదంపతులకు రాష్ట్ర యు. టి. యఫ్ తరఫున శుభాకాంక్షలు అందిస్తూ వారి తలిదండ్రుల సంఘసంస్కరణాభిలాషను కొనియాడుతూ కృతజ్ఞతాభివందనాల నందిస్తున్నాము.


శ్రీనివాసా ఖాదీ భాండార్
ప్రకాశం రోడ్ - గవర్నర్ పేట
విజయవాడ-2
మా ఖాతాదార్లకు సంక్రాంతి శుభాకాంక్షలు

With the best compliments from :
Grams : "AGRICULT"

Phones : Office : 74199
Factory : 86 - 373

# NAVABHARAT

## Agricultural & Commercial Corporation

Prakasam Road, Governorpet, P. B. 365, VIJAYAWADA-2.

Branch : 11-4-650, Lakdi-ka-pul, **HYDERABAD - 500004.** Phone : 32848.

Dealers for : HARSHA TRACTORS

Manufacturers : Agricultural Implements, Trailers and Water Tankers etc., for All Models of Tractors.

Dealers in : All kinds of Tractor Spare Parts, Tyres, Tubes and A.D.V. Sets.

---

With the best compliments of :

# BHARAT AUTO MOBILES

Dealers in : AUTOMOBILE SPARES, TYRES AND ACCESSORIES

Grams : 'BHARATATO'

Phones : Off : 76400, 76586
Res : 75383, 72260

P. B. No. 311
**Prakasam Road,**
**VIJAYAWADA - 520002.**

---

# శ్రీ లక్ష్మి ఎంటర్ ప్రైజెస్

బ్లాక్ మేకర్స్

మ్యూజియం రోడ్డు, విజయవాడ-2
ఫోన్ : 77869

22

# ప్రభుత్వ జూనియర్ కాలేజీలకు చెందిన హైస్కూల్ సిబ్బంది సమస్యలు

జూనియర్ కాలేజీలకు అనుబంధింపబడిన హైస్కూలు సెక్షన్లకు (6 నుండి 10 తరగతుల వరకు) 1970 లో జిల్లాపరిషత్తులనుండి ఆప్షన్ అడిగి సీనియారిటీ ప్రాతిపదికగా ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది తాత్కాలిక విలీకరణం జరిగింది ప్రస్తుతం జూనియర్ కాలేజీ హైస్కూళ్ళలో 1. స్థానిక సంస్థలనుండి అబ్జార్బ్ అయిన సిబ్బంది 2. ఆయాజిల్లాల డి. ఇ. ఓ. లతో డైరెక్టుగా అపాయింట్ చేయబడిన సిబ్బంది పని చేస్తున్నారు.

డైరెక్టర్ ప్రొసీడింగ్స్ జి. ఓ. నెం 2511 తేది 9-3-72లో (1) పూర్వంయిచ్చిన ఉత్తర్వుల ప్రకారం 6, 7 తరగతులు తొలగింపబడినచో మిగిలిన 7, 9, 10 తరగతులతో జూనియర్ కాలేజీ సెటప్ వుంటుందనీ, అలా తొలగింపబడని పక్షంలో 6నుండి 10 తరగతులవరకు యధాతధ స్థితి కొనసాగింపబడుతుందనీ, (2) జిల్లాపరిషత్‌లు మునిసిపాలిటీలనుండి వచ్చిన వారి సర్వీసు మొత్తము గ్రహించి జీతానికి, పెన్షన్‌కు రక్షణ కల్పింపబడుతుందనీ (3) రెగ్యులరైజేషన్ అయిన తేదీనుండి వారివారి ప్రస్తుతపు కేడర్‌లో సీనియారిటీ అనుమతింపబడుతుందనీ డిపార్టుమెంటు టెస్టులు ప్యాసయినవారికి ప్రభుత్వ సర్వీసులోవలె సెలక్షన్ గ్రేడ్, హెడ్మాష్టరు పోస్టులకు ప్రమోషన్ యివ్వబడుతుందనీ పేర్కొనబడింది.

పై పేర్కొన్న ప్రయోజనాలకు ఇష్టపడి అనేకమంది సీనియర్ టీచర్లు, పోస్టుగ్రాడ్యుయేట్లు జూనియర్ కాలేజీ హైస్కూళ్ళలో అబ్జార్బ్ అయ్యారు. ఆ లిస్టులనుకూడా ఆయా జిల్లా విద్యాశాఖాధికారులు రాష్ట్ర విద్యాశాఖ అనుమతికి పంపటం జరిగింది. ఇలా 70 లో అబ్జార్బ్ అయినవారు కొందరు, 72 లో అబ్జార్బ్ అయినవారు కొందరు, డి. ఇ. ఓ. ల డైరెక్ట్ అపాయింట్‌మెంట్‌తో చేరినవాళ్ళు కొందరు ప్రస్తుత ప్రభుత్వ జూనియర్ కాలేజీ హైస్కూళ్ళలో పనిచేస్తున్నారు.

కాని మూడు సంవత్సరాలు గడుస్తున్నా ఆ లిస్టులు రాష్ట్ర విద్యాశాఖచే ఖరారు చేయబడలేదు. ఫలితంగా ఆ టీచర్ల స్థితి త్రిశంకు స్వర్గం మాదిరి అయింది.

స్థానికసంస్థలవారేమో 'మీరు ప్రభుత్వ సర్వీసులో అబ్జార్బ్ అయ్యా'రని తమతమ సీనియారిటీ లిస్టులనుండి ఆ టీచర్ల పేర్లు తొలగించారు. విద్యాశాఖవారేమో 'మీరింకా సాధికారికంగా అబ్జార్బ్ కాలేదు. మీమీ మేనేజిమెంట్లకే చెందుతార'ని వివరణలిస్తున్నారు. దానితో ఆ టీచర్లు రెంటికి చెడిన రేవళ్ళయి అనేక కష్టనష్టాలకు గురిఅవుతున్నారు.

1. టీచర్లు స్థానికసంస్థల్లోనేవుంటే కొందరికి సెలక్షన్ గ్రేడ్ వచ్చిఉండేది.

2. మరికొందరు హెడ్మాష్టర్ పేనల్‌లోకి ఎక్కిఉండేవారు.

3. ప్రభుత్వ సర్వీసులో సాధికారికంగా ఖరారుచేయబడలేదు కాబట్టి మళ్ళీ ఆ సర్వీసులోవచ్చే ప్రయోజనాలన్నీ నిరాకరింపపడుతున్నాయి.

4. ఇన్‌సర్వీసు అభ్యర్థులు కూడా జె. యల్. ప్రమోషన్‌లో ఫ్రెషర్సుగా పరిగణింపబడుతున్నారు.

ఇది ఇలావుండగా పులిమీద పుట్రలా జి.ఓ.యం యస్. నెం. 684 లో (1) అబ్జార్బయిన టీచర్ల సర్వీసులో ప్రమోషన్‌కు 50 శాతం సర్వీసు మాత్రమే తీసుకోంటామనీ (2) 6 7 తరగతులు తొలగించి స్థానిక ప్రాథమిక పాఠశాలలకు అనుబంధింపవలసిందనీ (3) ఆ టీచర్లను స్థానిక సంస్థలలోనికి బదిలీ చేయవలసిందనీ ఆర్డర్లు జారీ అయి మరిన్ని దుష్ఫలితాలకు దారితీసింది.

(1) అలా 6, 7 తరగతులు తొలగిస్తే తప్పనిసరిగా కొన్ని సెక్షన్లు తగ్గి పోస్టులు పోయి రిట్రెంచ్‌మెంట్ జరిగే దుస్థితి ఏర్పడుతుంది.

(2) డి. ఇ. ఓ. తో డైరెక్టుగా అపాయింట్ చేయబడిన టీచర్లు నిరుద్యోగానికి గురి ఔతారు.

(3) డైరెక్టర్ ప్రొసీడింగ్స్ జి. ఓ. నెం. 2511 లో పేర్కొనిన వాగ్దానాలను నమ్మి ఎన్నో ఆశలతో ప్రభుత్వ సర్వీసులోకి వచ్చినవారు నిరాశోపహతులవుతారు.

(4) సంవత్సరం మధ్యలో డిటాచ్‌మెంట్‌లూ; బదిలీలూ జరగటంవలన విద్యాబోధన దెబ్బతింటుంది.

పైదుస్థితికి వ్యతిరేకంగా ఉపాధ్యాయ సంఘాలు ఆందోళన చేయటంవల్ల, టీచర్ యమ్. యల్. సి. ల కృషివల్ల 654 జి.ఓ. అమలుపరచటం తాత్కాలికంగా ఆగిపోయింది. కాని ఆ ప్రమాదం నూతనసంవత్సరంలో కాచుకునేకూర్చుంది.

ఇలా విద్యాశాఖ తాత్సారంవల్ల, అస్థిర విధానాలవల్ల పైసిబ్బంది కల్లోలానికి లోనై కష్టనష్టాలకు గురవుతున్నారు. పైగా జూనియర్ కాలేజీవ్యవస్థ ఇలాగే స్థిరంగా ఉంటుందని గ్యారంటీలేదు. అలాంటప్పుడు స్థిరంగావుండే హైస్కూలు వ్యవస్థను చిందరవందర చేయటం అనేక అనర్థాలకు దారి తీస్తుంది.

కాన విద్యాశాఖ ఇప్పటికయినా మేల్కొని (1) ప్రభుత్వ జూనియర్ కాలేజీ హైస్కూళ్ళలో పనిచేస్తున్న ప్రస్తుతసిబ్బందినంతటినీ ప్రభుత్వ సర్వీసులోవున్న వారినిగానే పరిగణించాలనీ (2) జిల్లా విద్యాశాఖాధికారులు పంపిన అబ్జార్బ్ అయిన టీచర్ల (6నుండి 10 తరగతులవరకు) లిస్టును విద్యాశాఖఖరారు చేయాలనీ (3) ప్రభుత్వ సర్వీసులోకి తీసుకోటానికిచేసిన వాగ్దానాలన్నీ నెరవేర్చాలనీ (4) జె. యల్. ప్రమోషన్‌లో ఫ్రెషర్సుగా గాక ఇన్ సర్వీసువారినిగానే పరిగణించాలని రాష్ట్ర యు. టి. యఫ్. డిమేండ్ చేస్తున్నది.

---

### వర్ధిల్లు

**శ్రీ 'రామదూత' రాధాకృష్ణ**

జన్మదినం ... జన్మదినం ... నేడే ... నేడే
అణగారిన ఆశలన్నీ చిగురించిన పీ నాడే
కలలన్నిటి పండించిన శుభదినమీనాడే !
అజ్ఞాన తిమిరాన్ని అంతమొందించింది
విజ్ఞాన ప్రభలనే వెలికిదెచ్చింది
నిండుగా నూరేళ్ళు వర్ధిల్లు తల్లీ !
పండువెన్నెలగూర్చు మా కల్పవల్లీ !




## రాజధానిలో

# యు. టి. యఫ్. రాయబారాలు

1975 డిశంబరు 4, 5, 6 తేదీలలో హైదరాబాదులో ఉపాధ్యాయుల వివిధ సమస్యలపై రాష్ట్రసంఘ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ కె. నారాయణరావు, శ్రీ ఎ. వెంకటుస్వామి, నగరసంఘాధ్యక్షుడు శ్రీ పి. భాస్కరశర్మ, నల్లగొండజిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ పి. సత్యనారాయణ రాయబారాలు జరిపారు. పంచాయతీరాజ్ శాఖామంత్రి, విద్యాశాఖ కార్యదర్శి, పంచాయతీరాజ్ కార్యదర్శి, ట్రయిబల్ వెల్ఫేరు డైరెక్టర్, చైల్డువెల్‌ఫేర్ గౌరవకార్యదర్శి మొదలగువారిని కలిసి సమస్యలపై చర్చలు సాగించారు. రాయబారాల్లో శ్రీ యం. కె. మాణిక్యాలరావు యం. యల్. సి గారు కూడ పాల్గొన్నారు.

(1) డి ఏ. మెర్జరు స్కేళ్ళలోని లోపములు సవరించాలని, స్పెషల్ అలవెన్సులు, అదనపు యింక్రిమెంట్లు, డ్యూటీ అలవెన్సుతో పెరిగిన డి.ఏ. ఫిక్సేషన్సుతో కలుపుకు 76 ఆప్షన్ ఇవ్వాలని, (2) కేంద్రంమేరకు డి. ఎ పెంచాలని (3) సెలక్షన్ గ్రేడు పోస్టులు 74 సంవత్సరంవరకు అమలు జరుపుతూ 75 పోస్టులు విడుదలచేయాలని. (4) లిబరలైజ్డ్ పెన్షన్ 69నుండి అమలుజరపాలని. (5) 68 పూర్వపు ఎరియర్సు యివ్వాలని, (6) ఏజన్సీ అలవెన్సులు అందరికీ యివ్వాలని, (7) సరెండరు లీవు సౌకర్యం ఉపాధ్యాయులకు యివ్వాలని, (8) ఉపాధ్యాయుల పిల్లలకు విద్యా అలవెన్సులు యివ్వాలనీ, (9) విద్యా సౌకర్యములకు ఆదాయపరిమితి పదివేలకు పెంచాలని; (10) స్టయిపెండరీప్లాను, మొదలగువారి జీతాలు రెగ్యులర్‌గా యివ్వాలని; (11) కంటిన్‌జెంట్స్ టీచింగ్ గ్రాంటులో పది శాతం యివ్వాలని; (12) రిటయిరుమెంటుతేదీ ఉపాధ్యాయులకుకూడ నెలాఖరుకు విడుదల చేయాలని (13) హాఫ్ ఎ మిలియన్ జాబ్స్ స్కీముక్రింద శాంక్షన్ అయిన పోస్టులు (2874) విడుదలచేయాలనీ (14) ఉపాధ్యాయులుస్వగ్రామంలో వుండరాదను నేటి వీటీ సూత్రం రద్దుచేయాలని (15) సెకండరీ గ్రేడువారిని తెలంగాణాలోకూడ 12-12-66నుండే అప్‌గ్రేడు చేయాలని; (16) అర్హతలు బట్టి జీతం యివ్వాలని (17) నాన్‌పేనల్ టీచర్లందరినీ వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని; (18) డి. పి ఐ వద్దకు వెళ్ళిన రెగ్యులరైజేషన్ కేసులు వెంటనే పరిష్కరించాలని; (19) ఎయిడెడ్ మరియు స్పెషలు స్కూలు ఉపాధ్యాయుల రీఫిక్సేషన్ స్థానిక మేనేజిమెంట్లుచేత వెంటనే చేయించాలనీ; (20) పెన్షన్ సకాలములో


ఫోన్ నెం. 706

**SAIT KEVAL CHAND SUMERMAL & Co.,**

**BHIMAVARAM**

**సేట్ కేవల్ చంద్ సుమేర్‌మల్ అండ్ కో**

హోల్ సేల్ అండ్ రిటైల్ స్టెయిన్‌లెస్ స్టీల్ వ్యాపారం

మెయిన్‌రోడ్, భీమవరం (వెంకట్రామాటాకీస్ ఎదుట)

ఫోన్ నెం. 492

**మోడరన్ క్లాత్ షో రూమ్**

ప్రొ॥ తటవర్తి వెంకటరత్నం సన్ అండ్ కో

**మెయిన్‌రోడ్, భీమవరం**

అన్ని రకముల మిల్లు బట్టలు, సిల్కుచీరలు, టెర్లిన్, టెరికాటన్ వస్త్రములు సరసమైన ధరలకు లభించును.

**శ్రీ రాఘవేంద్ర గైడ్స్**

3-4-5-6-7-8-9-10 తరగతులకు గైడ్స్,

7-10 తరగతులకు టెస్టుపేపర్స్, మినీ పాకెట్ గైడ్స్

1-2-3-4-5-6-7- తరగతులకు ఇయర్ వార్ ప్లాన్స్ & మంత్‌వార్ ప్లాన్స్,

1-2-3-4-5 తరగతులకు యూనిట్ ప్లాన్ & లెసన్ ప్లాన్స్

5 వ తరగతికి కామన్ పరీక్షా పత్రములు (సమాధానములతో) గలవు.

**శ్రీ రాఘవేంద్ర పబ్లిషింగ్ హౌస్**

మెయిన్‌బజార్ : : విజయవాడ-1.

యిచ్చు ఏర్పాట్లు చేయాలని; (21) కో-ఆర్డినేషన్ సమావేశాలు రెగ్యులర్‌గా జరిపించాలని; (22) ఉపాధ్యాయులకు పండుగ అడ్వాన్సులు యిప్పించాలని; (23) మేరేజి అడ్వాన్సులు ఉపాధ్యాయులకుకూడా యివ్వాలని; (24) అందరకు యింటి అద్దెలు చెల్లించాలని; (25) విజయవాడ, గుంటూరు పట్టణాలలోని ఎయిడెడ్ ఉపాధ్యాయులకు 15 శాతం యింటి అద్దె యివ్వాలని; (26) ఇంటి అద్దె చెల్లించుటకు ఆదాయ పరిమితి పెంచాలని; (27) ఎయిడెడ్ ఉపాధ్యాయులకు ఫామిలీ బెనిఫిట్ స్కీము అమలు జరపాలని; (28) తెలంగాణా నుండి ఆంధ్రకు వచ్చినవారి సమస్యలు పరిష్కరించాలని: (29) 75 జనవరి సంక్రాంతి శలవులలో ఓటర్ల లిస్టులు వ్రాసిన వారికి శలవుహక్కు రిజర్వు చేయాలని; (30) సర్వీసులో వుండి అదనపు క్వాలిఫికేషన్ పొందినవారిని కన్వర్టుచేసి ప్రమోషనులు యివ్వాలని; (31) ఎయిడెడ్‌వారికి 24 శాతం డి. ఎ చెల్లించాలని; (32) 68 నుండి 70 వరకు మినహాయించిన 50 శాతం డి. ఎ. చెల్లించాలని; (33) జనరల్ ప్రావిడెంటు ఫండు నిబంధనలు ఉపాధ్యాయులకు అమలు జరపాలని, (34) బదిలీలు నిలుపుదల చేయాలని, (35) విజయవాడ చిట్టినగర్ యు. పి. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, (36) ప్రకాశంజిల్లా దగ్గుపాడు హైస్కూలు ఉపాధ్యాయులకు న్యాయం కల్పించాలని, (37) గుంటూరు జిల్లా అత్తలూరు ఆర్. సి. యం. మేనేజిమెంటుచే ఉద్యోగమునందు చేర్చుకొనబడని ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించాలని, 38) పోడూరు సమితిలో 25 మంది ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, 39) విస్సన్నపేట సమితిలో బదిలీల సందర్భమున బ్రేకువచ్చిన 6 గురిని ఆన్‌డ్యూటీగా గుర్తించాలని, 40) శ్రీమతి పి.యం. థెరేసా 98 రోజుల బ్రేకుపీరియడు ఆన్‌డ్యూటీగా గుర్తించాలని, 41) విజయవాడ మునిసిపాలిటీలో పేనలు లిస్టులు తయారుచేసి అమలుజరిపేలాచూడాలని, 42) హైస్కూలు హెడ్మాష్టర్లకు, కాలేజీ ప్రిన్సిపాల్స్‌కు నాన్ వెకేషన్ డిపార్టుమెంటువారికిచ్చే శలవులు యివ్వాలని, 43) శ్రీ యన్. సీతారామాచారిగారి కేసు పరిశీలించి న్యాయం కల్పించాలని, 44) శ్రీ షేక్ మస్తాన్ (గన్నవరం సమితి) గారికి జిల్లామార్పిడిసందర్భంలో సీనియారిటీగుర్తింపులో సర్వీసుమొదటి నుండి గ్రహించి న్యాయం కలుగజేయాలనీ, 45) నెల్లూరుజిల్లా సూళ్లూరుపేట సమితిచే శ్రీ డి. కోటయ్యగారికి వెంటనే పోస్టింగు యిప్పించి మొత్తం జీతం అంతా యిప్పించాలని కోరుతూ మెమొరాండంయిచ్చారు.

ఇందు 2. 3 5, 12, 13, 26, 45 సమస్యలు పరిష్కారదశలో వున్నాయని మరికొన్ని పరిశీలిస్తున్నామని, మొత్తం అన్ని సమస్యలపై డిశంబరు నెలాఖరులోగా రిపోర్టు రప్పించి రికార్డు తయారుచేయించి, చర్చలకు ఒకతేదీ నిర్ణయించుతానని డి. పి.ఐగారు చెప్పారు. అదనపు యింక్రిమెంట్లు మొదలగు వాటిపై త్వరలో ఉత్తర్వులు యివ్వగలమని విద్యాశాఖ డైరెక్టరుగారుచెప్పిరి. ఏజన్సీ సంక్షేమ పాఠశాలలపోస్టులు 75-76 సంవత్సరమునకుకూడా కంటిన్యూ చేస్తూ జీవో 1072 ద్వారా ఆర్డర్లు యిచ్చామని ట్రయిబయి వెల్ఫేరు డైరెక్టరుగారు చెప్పారు. బాల్వాడీ టీచర్లకు సెకండరీగ్రేడ్ స్కేలు విషయం కేంద్రప్రభుత్వానికి వ్రాశామని చైల్డు వెల్ఫేరు కౌన్సిలు గౌరవ కార్యదర్శిగారు తెల్పారు.

గత ఫిబ్రవరిలో మనం పదివేల సంతకాలతో అసెంబ్లీకి సమర్పించిన విజ్ఞప్తి పత్రమునందలి 13 కోర్కెలలో పరిష్కారముకాగా మిగిలినవి పరిష్కరించుటకు ఎన్నారెన్సు కమిటీ ముందు పరిశీలనలో వున్నవి. మనం సెప్టెంబరు నెలలో 15 వేల మందిచే జయప్రదంగా నిర్వహించిన కార్డు కేంపెయిన్ నందలి 10 సమస్యలకు సగం యీపాటికే పరిష్కరింపబడినవి. మిగిలినవాటి పరిష్కారమునకు యింకా కృషి చేయవలసియున్నది

## నిర్బంధ రిటయిర్‌మెంట్, నేటివిటీ ఉత్తర్వు

సబ్ కమిటీ నిర్ణయం ప్రకారం, అన్ని ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు లెటరు నెం. 1490 తేదీ 1-12-75న లెటర్లు పెట్టుటం జరిగింది. 4-12-75న హైదరాబాదులో అన్నిసంఘాల నాయకులను, ఉపాధ్యాయ యమ్.యల్.సి లను స్వయంగా కలసి చర్చలు సాగించారు. సమస్యల వాస్తవాలు గుర్తించి అందరుకలిసి పనిచేయుటకు సంసిద్ధతను తెల్పేరు. ఆంధ్రప్రదేశ్ యన్.జి వో సంఘ అధ్యక్షులు శ్రీ ఐ. బి. రామకృష్ణారావుగారు డిశంబరు నెలాఖరులోగా అన్ని సంఘాలవారితో ఒక సమావేశము ఏర్పాటుచేస్తానని, అందుకు నిర్ణయాలు తీసుకొని కృషిచేద్దామని చెప్పేరు.


ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి రచనలు

| | | | |
|---|---|---|---|
| నందనవనం | 11-00 | బృందావనం | 7-50 |
| దివ్య దీపావళి | 7-50 | కల్పవృక్షం | 6-00 |
| దిక్చక్రం | 6-00 | శాంతినికేతన్ | 10-00 |
| చక్రనేమి | 10-00 | శంఖుతీర్థం | 10-00 |
| భాగ్యచక్రం | 9-00 | ధర్మచక్రం | 8-00 |
| చక్రవాకం | 7-50 | చక్రభ్రమణం | 6-00 |
| ప్రేమనగర్ | 6-00 | కళ్యాణ మందిర్ | 6-00 |
| సంసార చక్రం | 6-00 | జవనిక | 6-00 |
| అనిర్వచనీయం | 6-00 | తీయని శాపం | 6-00 |
| పెళ్ళి ఎవరికి ? | 6-00 | శోభకృతు | 6-00 |
| సుప్రభాతం | 6-00 | | |

పరిమళా సోమేశ్వర్ రచనలు

| | | | |
|---|---|---|---|
| పిల్లలతో ప్రేమయాత్ర | 6-00 | ఈ తరం స్త్రీలు | 7-00 |
| ప్రణయజీవులు | 6-00 | నర్తకి | 8-00 |
| సుగంధి | 8-00 | తప్పటడుగు | 6-00 |

పోల్కంపల్లి శాంతాదేవి రచనలు

| | | | |
|---|---|---|---|
| ప్రేమబంధం | 7-50 | పువ్వుల పడవ | 6-00 |
| మనసు ఒకరికే - మనిషి ఒకరికే | | | 6-00 |
| డాక్టర్ సంఘమిత్ర | 4-00 | రేకులు విరిసిన మొగ్గ | 3-50 |
| జీవన వీణ | 3-50 | నిశిరాత్రిలో నక్షత్రప్రభలు | 6-00 |
| పచ్చిక | 5-00 | వెండి అంచు | 5-00 |
| పూజాసుమం | 5-00 | | |

నవజ్యోతి పబ్లికేషన్సు, విజయవాడ-2

## కేంద్రంతో సమానంగా డి. ఏ. ఇవ్వాలి

### యు. టి. యఫ్. ప॥ గో॥ జిల్లాశాఖ కౌన్సిల్ విజ్ఞప్తి

యు. టి. యఫ్. ప॥ గో॥ జిల్లా శాఖ కౌన్సిల్ విస్తృత సమావేశం అత్యుత్సాహపూరిత వాతావరణంలో డిశంబరు 14 న శ్రీ పి. జోసఫ్‌గారి అధ్యక్షతన పాలకొల్లులో జరిగింది. యు. టి. యఫ్. రాష్ట్ర కార్యదర్శి శ్రీ అర్. రాఘవయ్య సమావేశానికి హాజరై రాష్ట్ర రిపోర్టు సమర్పించారు. జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ యస్. అర్. పోలిసెట్టి, వివిధ సెంటర్ శాఖల కార్యదర్శులు కృషి, ఆర్థిక నివేదికలు సమర్పించారు. వాటి చర్చల్లో అనేకులు పాల్గొని లోపాలను ఎత్తిచూపి ఉద్యమాభివృద్ధికి అనేక సూచనలు చేశారు. చర్చానంతరం నివేదికలు ఆమోదింపబడ్డాయి.

పిదప కేంద్రప్రభుత్వోద్యోగుల కిస్తున్న డి. ఎ వారు పొందుతున్న తేదీనుండి అమలుపరచాలనీ, బదిలీ ఉత్తర్వులోని నేటివిటీ ఉత్తర్వు తొలగించాలనీ, అనుభవంగల ఉపాధ్యాయుల సేవ విద్యారంగానికి ఎంతో అవసరమన్న కొఠారీ కమిషన్ సిఫార్సు ప్రకారం నిర్బంధ రిటైర్‌మెంట్ విరమించాలనీ, ప్రమోషన్‌లేని ఉద్యోగవర్గమైన ఉపాధ్యాయులకు సెలక్షన్‌గ్రేడ్ పద్ధతి అమలుచేయాలనీ మొత్తం 15 ముఖ్యతీర్మానాలు ఆమోదించారు.

రాష్ట్రసంఘ కార్యకలాపాలను వివరిస్తూ శ్రీ అర్.రాఘవయ్య "సంఘాలన్నీ నిస్తబ్ధతలోనున్న పరిస్థితిలో మనం రెండు రాష్ట్రవ్యాపిత కార్యక్రమాల్ని దిగ్విజయంచేశామనీ, అన్ని సంఘాలతో స్వయంగా సంప్రదింపులు సాగించి నిర్బధ రిటైర్‌మెంట్, నేటివిటీ జి ఓ ల మీద ఐక్యోద్యమాన్ని నిర్మించటానికి యు టి.యఫ్ సర్వశక్తులూ వినియోగిస్తున్నదనీ, సంఘ కార్యకర్తలు అగ్రభాగాన ఉండి దానిని దిగ్విజయం చేయాలనీ ఉద్బోధించారు. సమావేశానికి వందమందికిపైగా కౌన్సిలర్లు, ప్రత్యేక ఆహ్వానితులు హాజరై నూతనోత్తేజాన్ని పొందేరు.

### డి. యి. ఓ తో రాయబారం

డిశంబరు 15న జిల్లాశాఖ ప్రతినిధులు డి యి.ఓ గారిని కలుసుకొని ఎయిడెడ్ టీచర్లకు పెఫిక్సేషన్‌కు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలివ్వవలసినదిగాను, భీమవరం మునిసిపల్ యు పి స్కూలుకు బి. యి. డి పోస్టు ఎలాట్ చేయుటగాని సెకండరీ గ్రేడుపోస్టును అప్‌గ్రేడ్ చేయుటగాను, ప్లాను పోస్టుల జీతాల బట్వాడాగురించి, ఎయిడెడ్ ఉపాధ్యాయులకు టి. యస్. అర్‌లు సప్లయిగురించి శ్రీ యన్. ప్రసాదరావు, సమస్యలగురించి మెమొరాండం సమర్పించారు. డి యి ఓ.గారు సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకొన్నారు. స్కూలు ఎడ్యుకేషన్ అడిషనల్ డైరెక్టరుగార్కి టి యస్ అర్. సప్లయిగురించి అదే తేదీన డి.ఒ. లెటర్ వ్రాయడం జరిగింది.

## ఫేమిలీ బెనిఫిట్ స్కీమును వెంటనే అమలుజరపాలి

### ఖమ్మంజిల్లా యు. టి. యఫ్. విజ్ఞప్తి

ఖమ్మంజిల్లా యు. టి. యఫ్. అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ జి. లక్ష్మయ్య, శ్రీ వి. మల్లిఖార్జునరావుగార్లు 20-11-75 న జిల్లాపరిషత్ కార్యదర్శిగారిని కలిసి ఉపాధ్యాయుల సమస్యలపై మెమోరాండం యిచ్చారు. వారు దానిని విద్యాసంబంధమైన సెక్షన్ హెడ్‌కు పంపుతూ పేరావారీగా తనకు నోట్సు పంపవలసినదిగా కోరారు.

ఆ మెమోరాండంలో గవర్నమెంట్ కంట్రోలులోనికి మారిన టీచర్లకు 50% జి. పి యఫ్. మొత్తాలను ట్రాన్స్‌ఫర్ చేయాలనీ, ఫేమిలీ బెనిఫిట్‌స్కీమును జిల్లాపరిషత్ వెంటనే అమలు పరచాలనీ, 150-300 స్కేలులోని పోస్టుగ్రాడ్యుయేట్ టీచర్లకు 5 ఎడ్వాన్స్ ఇంక్రిమెంట్లు అనుమతించాలనీ, కోఆర్డినేషన్ సమావేశాలకు హాజరైన ఉపాధ్యాయ ప్రతినిధులను డ్యూటీలో ఉన్నట్లు పరిగణించాలనీ, మునిసిపల్ సరిహద్దులకు 8 కి.మీ పరిధిలోగల ఉపాధ్యాయులకు ఇంటి అద్దె అలవెన్స్ సౌకర్యాన్ని కల్పించాలనీ, సర్వీసు రెగ్యులరైజ్ చేయాలనీ, పి.యఫ్. ఖాతాదార్లకు స్లిప్‌లు అందించాలనీ, జి. పి. యఫ్. ఖాతాదారులకు వారి లెఖ్ఖల వివరాలు తెలపాలనీ, అర్హత గల్గిన తెలుగు పండితులను గ్రేడ్ I & II పోస్టులలోనికి మార్చాలనీ వారికి ప్రమోషన్ ఇవ్వాలనీ, నాన్‌ప్యానల్ పోస్టులుగల పాఠశాలలలో సీనియర్ బి యిడి ఉపాధ్యాయులను ప్యానల్ హెడ్మాష్టర్లుగా వేయాలనీ, 1969 వేసవిలో ఊస్టు చేయబడి తిరిగి పోస్టు చేయబడిన ఉపాధ్యాయుల సర్వీసు కాలాన్ని రెగ్యులరైజ్ చేయాలనీ, జిల్లా పరిషత్ పాఠశాలలకు న్యాయమైన పద్ధతిలో కంటింజెన్సీ రేట్లు పెంచాలనీ, పెఫిక్సేషన్‌కు చెందిన ఉత్తర్వును జిల్లా పరిషత్ వెంటనే పాఠశాలలకు పంపాలనీ, 1975 ఆగస్టు-సెప్టెంబరు నెలలకు చెందిన హెడ్మా


వివాహాది శుభకార్యములకు
డిన్నర్ పార్టీలకు
ప్రతినిత్యము ఇంటివాడుకకు
పరిశుభ్రముగా బాగుచేయబడినవి.

నమ్మకమైన పాతబియ్యం
సప్లయిచేయుటలో ప్రసిద్ధి చెందినది

శ్రీ విజయ రైస్ కంపెనీ

ప్రొప్రయిటరు :- పొట్టి సత్యనారాయణ
గవర్నరుపేట, విజయవాడ-2

స్థాపితం 1941 ఫోన్ 73704

ష్టర్ల ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలనీ, ఏజన్సీ జిల్లా బోర్డు ద్వారా నియామకం జరిగిన ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజ్ చేయాలనీ కోరేరు.

అదే రోజు జిల్లా విద్యాశాఖాధికారిని కలసి మరొక మెమొరాండం సమర్పించారు దానిలో "జిల్లాపరిషత్ మేనేజిమెంటునుండి ప్రభుత్వం కంట్రోలులోకి వెళ్ళిన ఉపాధ్యాయులకు 50% జి.పి.యఫ్. మొత్తాన్ని బదిలచేసే విషయం జిల్లా పరిషత్ అధికారులకు వ్రాయాలనీ, కూనవరం సమితిలోని ఎయిడెడ్ ఉపాధ్యాయులకు అక్టోబరు నెల జీతాలు చెల్లించాలనీ. కూనవరం రేంజిలోని పాఠశాలల హెడ్మాష్టర్లకు 1-4-63 నుండి 31-12-73 వరకు డ్యూటీ అలవెన్సుల బకాయీలు చెల్లించాలనీ నూతనంగా ఇడ్. పి నుండి ప్రభుత్వ అధీనంలోకి వచ్చిన కొత్తగూడెం హైస్కూలు టీచర్లకు జీతాలు చెల్లించాలనీ, కొత్తగూడెంలో గల క్వార్టర్సును ఉపాధ్యాయులకు సక్రమంగా తిరిగి కేటాయింపు జరగాలనీ, కొత్తగూడెం పట్టణంలోని ప్రాథమిక పాఠశాలల కంటింజెన్సీ రేట్లను ప్రతి టీచరుకు రు 20 ల చొప్పున చెల్లించు ఏర్పాటు చేయాలనీ, హాఫ్ ఏ మిలియన్ పథకం క్రింద పనిచేస్తున్న టీచర్లను వెంటనే విలీనం చేసుకోవాలనీ, సమితులలోని ఎస్ జి బి టి; హెచ్ జి బి.టి. తెలెనోగ్రఫర్ ఉపాధ్యాయుల సీనియారిటీని గణించి సరియైన సీనియారిటీ లిస్టును ప్రకటించాలని, కొత్తగూడెం కాలరీ అధికారులతో సంప్రదించే ఉపాధ్యాయులకు వైద్య సౌకర్యం కాలరీ ఆసుపత్రిలో ఏర్పాటు చేయించాలనీ, వివిధ మేనేజిమెంట్ల సమస్యలను చర్చించి పరిష్కరించుటకు వీలుగా సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలనీ కోరారు.

సమస్యలన్నింటిని శ్రీ డి. ఓ.గారు సావధానంగా విని కూనవరం రేంజిలోని పాఠశాలల అక్టోబరు నెల జీతాలకు సంబంధించిన బిల్సు రెండు రోజుల్లో తప్పక పంపిస్తామని వాగ్దానంచేశారు. హెచ్. యం ఎరియర్స్ విషయం పరిశీలించి తగు ఉత్తర్వులనీయగలనవీ, 50% జి.పి.యఫ్ విషయమై జిల్లా పరిషత్తుకు వ్రాస్తాననీ, కొత్తగూడెంలోని టీచర్ల క్వార్టర్స్ యాజమాన్యాన్ని తమకు వెంటనే అప్పగింపవలసినదిగా జిల్లా పరిషత్‌కు వ్రాసి తను ఏర్పాట్లు చేస్తాననీ, కలెక్టర్‌గారితో సంప్రదించి అక్కడి కాలరీ హాస్పెటల్‌లో వైద్య సౌకర్యం కలిగించుటకు తప్పక ప్రయత్నిస్తాననీ, కంటింజెన్సీ మొత్తాల్ని పెంచటానికి గ్రాంటుకై ప్రభుత్వానికి వ్రాశాననీ అనుమతి రాగానేచెల్లిస్తాననీ, హాఫ్ ఎ మిలియన్ పథకంలో పనిచేస్తున్న టీచర్లను కొద్దిరోజులలోనే అబ్జార్బ్ చేసుకోగలననీ వాగ్దానం చేశారు. అయితే కొత్తగూడెం పాఠశాలల టీచర్ల జీతాల చెల్లింపు విషయమై వారెట్టి నిర్దిష్టహామీ ఇవ్వలేమన్నారు. దానికి కారణం జిల్లా పరిషత్ అధికారయుతంగా జరపవలసిన కార్యక్రమాల్ని పూర్తిచేయకపోవడమేనని తన నిస్సహాయత వెల్లడించి, ఆ సమస్యను రాష్ట్ర స్థాయిలో సంఘం కృషి సాగించి పరిష్కరించుకోవలసిందిగా సలహా యిచ్చారు.

## సభ్యులుగాచేరి సంఘటితశక్తిని ప్రదర్శించండి

### ఖమ్మంసమితి యు టి.యఫ్ కార్యవర్గ సమావేశం విజ్ఞప్తి

23-11-75న ఖమ్మం సమితి యు. టి. యఫ్ కార్యవర్గ సమావేశం శ్రీ వి. నరసయ్యగారి అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి శ్రీ యన్ సత్యనారాయణగారు సమితిలో వివిధ సమస్యలపై సంఘం తరపున జరిగిన కృషిని వివరించారు. సమావేశంలో 76 సం॥నకు 150 మంది సభ్యులుగా చేర్పించాలనీ, జనరల్ ఫండ్ కోటా డిశంబరు 15కు పూర్తిచేయాలనీ భవిష్యత్ కార్యక్రమం రూపొందించడం జరిగింది. సమితిలో (ఖమ్మం పట్టణంతో సహా) సుమారు 80 పత్రికలను చేర్పించిన కార్యకర్తలను సమావేశం అభినందించింది. జిల్లా సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ప్రధానాహ్వానితులుగా విచ్చేసి సందేశాలిచ్చారు. తదుపరి కూనవరం సమితిలో ఉపాధ్యాయులపై కక్ష సాధింపు చర్యలను తక్షణమే విరమించాలని సమితి డి.ఐ.ని కోరుతూ తీర్మానించారు.

## ఐక్యతా శక్తిగా యు.టి.యఫ్. పురోగమనం

### మధిరసమితి యు.టి.యఫ్. కార్యవర్గ సమావేశంలో ఉద్బోధ

3-11-75న మధిర గవర్నమెంటు జూనియర్ కాలేజిలో శ్రీ వి.యల్. నరసింహారావుగారి అధ్యక్షతన మధిర యు. టి. యఫ్. కార్యవర్గ సమావేశం జరిగింది. అధ్యక్షుని తొలి ప్రసంగంలో యు. టి. యఫ్. ఏవిధంగా ఇతర సంఘాలకంటె పురోగామి శక్తిగా, అన్నివర్గాల ఉపాధ్యాయులను ఐక్యపరచే ఏకైక సంస్థగా ముందుకుపోతున్నదీ వివరించారు. తదుపరి ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి సుబ్బారావుగారు కృషినివేదిక సమర్పించారు. చర్చానంతరం అది ఏకగ్రీవంగా ఆమోదింపబడింది. జిల్లాసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. మల్లిఖార్జునరావు ఆ సమావేశానికి హాజరై, జిల్లాసంఘ కృషిని సమీక్షించి సమితిలో సభ్యత్వం 125 మించి చేయుటకు నిర్మాణాత్మక సూచనలిచ్చారు.

సమావేశానికి ప్రత్యేకాహ్వానితులుగా జూనియర్ కాలేజినుండి హాజరైన సభ్యులతరపున శ్రీ ఆర్. రోశయ్యగారు, రావినూతల యు. పి. స్కూలు హెడ్మాష్టరు శ్రీ సుదర్శన శాస్త్రిగారు యు టి.యఫ్‌కు తమ తోడ్పాటును పునరుద్ఘాటిస్తు సమితిలో ఒక ప్రధానశక్తిగా రూపొందించుటకు తగు సూచనలిచ్చి కార్యకర్తల్ని ఉత్తేజపరిచారు.

## అంచవాకుమించి సభ్యత్వం చేర్పించాలి

### విస్సాకోడేరు సమితిశాఖ కార్యవర్గం విస్తృత సమావేశం

23-11-75న పశ్చిమగోదావరిజిల్లా విస్సాకోడేరుసమితి యు. టి. యఫ్. కార్యవర్గ విస్తృత సమావేశం భీమవరంలో శ్రీ మంతెన గాంధిరాజుగారి అధ్యక్షతన జరిగింది, తొలుత అధ్యక్షులు సమితిశాఖ సాగించిన కార్యకలాపాల్ని వివరించారు. ప్రధాన కార్యదర్శి శ్రీ పీటర్‌పాల్ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు తదుపరి సెంటర్ వారీగా కార్యకర్తలు తమ ఏరియాతో సభ్యత్వ క్యాంపెయిన్ వివరాలు యిచ్చారు వాటినిబట్టి అప్పటికే సమితిలో 215 మంది సభ్యులుగా చేరినట్లు. ఆ సంఖ్యను 250 పైబడి చేయుటకు కార్యకర్తలు కార్యక్రమం తీసుకున్నారు సమితిలోని ఉపాధ్యాయులకు అప్పనే పాఠాలు యు. టి. యఫ్. సమితిశాఖచే ఉచితంగా సరఫరా

చేయించబడినయ్. జిల్లాసంఘ కార్యదర్శి శ్రీ సి. హెచ్. ఆదినారాయణ హాజరై రాష్ట్ర జిల్లా రిపోర్టులిచ్చి భవిష్యత్ కార్యక్రమాన్ని వివరించారు.

## కాకినాడ మునిసిపల్ కమిషనర్‌గార్కి మెమోరాండం

24-11-75 న యు.టి.యఫ్ పట్టణశాఖ తరపున శ్రీ డి. శివరామరాజు (యమ్. యల్. సి) ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్‌గారిని కలుసుకొని మెమొరాండం సమర్పించారు. దానిలో పి. వి. ఐ. లకు సెకండరీస్కేలు అమలు జరపాలని, గత మూడు సంవత్సరాలకు పి. యఫ్ స్లిప్పులిప్పించాలని, టేకెనోవర్ టీచర్స్‌కు 3 వ వెయిటేజీని ఇస్తూ పే ఫిక్సేషన్ పూర్తి చేయాలని ముఖ్య సమస్యల్ని కమిషనర్‌గారి దృష్టికి తెచ్చి చర్చించారు. వారు వాటిని సత్వరం పరిష్కరింపగలమని అన్నారు.

## ఉలవపాడు సమితి శాఖ సబ్ కమిటీ సమావేశం

ప్రకాశం జిల్లా ఉలవపాడు సమితి యు.టి.యఫ్ సబ్ కమిటీ సమావేశం 16-11-75న సింగరాయకొండలో శ్రీపూసల సుబ్బయ్య అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్యదర్శి యం. కోటయ్య కృషి రిపోర్టు సమర్పించారు. సమితిలో వివిధ సెంటర్ల నుండి వచ్చిన బాధ్యులు చేర్పించిన సభ్యత్వం భర్తీచేయించిన అప్షన్ ఫారాలు వివరాలతో ప్రాంతీయ రిపోర్టులిచ్చారు. చర్చానంతరం అవి ఆమోదింపబడినయ్. జిల్లాశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ డి. రామిరెడ్డి మాట్లాడుతూ పేఫిక్సేషన్‌కు అప్షన్‌కోరుటలో వచ్చిన కొత్తవిధానాలను, జిల్లా కోఆర్డినేషన్ మీటింగులో చర్చించిన విషయాలను సభ్యులకు విశద పరిచారు.

## అధికసంఖ్యలో యు. టి. ఎఫ్‌లో చేరండి

### కొత్తగూడెం సమితి యు. టి. ఎఫ్ కార్యవర్గం

### ఉపాధ్యాయులకు విజ్ఞప్తి

ది. 7-12-1975 వ తేదీన కొత్తగూడెం యు. టి. ఎఫ్ సమితి కార్యవర్గ సమావేశం జె. బి. యస్. లో ఆర్. శ్రీరాములుగారి అధ్యక్షతన సమావేశమైనది. అధ్యక్షులు తమ ప్రారంభోపన్యాసంలో ఖాజీపేట చరిత్రాత్మక నిర్ణయం మొదలుకొని ఇప్పటివరకు యు.టి.యఫ్ కొనసాగించిన కార్యకలాపాలు, అన్నివర్గాల ఉపాధ్యాయులను కలుపుకొని ముందుకుపోతున్న తీరు, సోదరకార్మిక సంఘాలతో కలసి జిల్లాలో ప్రథమంగా వేతన స్థంభనకు వ్యతిరేకంగా సదస్సు జరుపుట మొదలగు విషయాలను వివరించి, ఎదురయ్యే సమస్యలను అధిగమించి కార్యకర్తలు, అంచనాకుమించి సభ్యత్వమును కొనసాగించవలసినదిగా విజ్ఞప్తిచేశారు.

తదుపరి ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. జానకిరామారావుగారు నివేదికను ప్రవేశపెట్టారు. ప్రధానాంశంగా నిత్యజీవితావసరవస్తువులను సమితిలోని ఉపాధ్యాయులకు అందించుటకై తహశీల్‌దారునుండి రేషన్ కార్డులు పొందడంలోని తమ అనుభవాలను, తదితర కార్యక్రమాలను వివరించారు. జమా ఖర్చుల రిపోర్టును శ్రీ ప్రసాద్‌గారు ప్రవేశపెట్టారు. చర్చల అనంతరం అవి ఏకగ్రీవంగా ఆమోదింపబడినవి. 1976వ సంవత్సరమును 125 సభ్యత్వమును చేర్పించుటకు కార్యక్రమం తీసికోనైనది. జిల్లాసంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. మల్లిఖార్జునరావుగారు సమావేశంలో పాల్గొని జిల్లాసంఘ కార్యకలాపములు, ఇతర సమితులలో ఉత్సాహంగా సాగుచున్న సభ్యత్వ కాంపెయిన్, యు. టి. ఎఫ్ ఏవిధంగా అన్నివర్గాల ఉపాధ్యాయుల మన్ననలను పొందుతున్నదీ వివరించారు.

పిమ్మట ఉపాధ్యక్షులు శ్రీ వై. బాలస్వామిగారి వందన సమర్పణతో సమావేశం విజయవంతంగా ముగించబడినది.

## ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ తూర్పుగోదావరి జిల్లాశాఖ విస్తృత కార్యవర్గ సమావేశం

### సభ్యత్వకేంపెయిన్ ముమ్మరంగా సాగించాలనినిర్ణయం

ది 7-12-75 తేదీ ఆదివారం తూర్పుగోదావరి జిల్లాశాఖ విస్తృత కార్యవర్గ సమావేశము రాజమండ్రి సీరుకొండ రామారావు మునిసిపల్ ఎలిమెంటరీ స్కూలులో శ్రీ పి. బి. ముత్తారావుగారి అధ్యక్షతను జరిగింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. సూర్యనారాయణరాజుగారి సందేశం జి. శ్రీరామమూర్తి చదివి వినిపించిన తర్వాత పశ్చిమ గోదావరిజిల్లా కార్యకర్తలు శ్రీయుతులు వి. శ్రీరామమూర్తి ఎ. సత్యనారాయణరాజుగారలు తమ సందేశాలనిచ్చిరి. యన్.జి.ఓ నాయకులు శ్రీ కె. సూర్యనారాయణగారు కూడ సందేశమిచ్చిరి. యు.టి.ఎఫ్ ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామిగారు తమ సందేశంలో రాష్ట్రసంఘ ఈ మధ్య సమస్యలపై తీసుకొన్న కార్యక్రమాలను వివరించి. 45 సమస్యలతో ప్రభుత్వానికి హాజరిచ్చామని దానిని చర్చించుటకు డిశంబరు నెలాఖరుకు తేదీనిర్ణయించి తెలియజేస్తామన్నారని 15కి. మీ. దూరం ట్రాన్స్‌ఫర్ జి. నిర్బంధ రిటైరుమెంటు జి ఓ. ను రద్దుకోరకు రాష్ట్రవ్యాపిత ఉద్యమ నిర్మాణానికి రాష్ట్ర యన్ జి. ఓ. సంఘంతోను వివిధ ఉపాధ్యాయ సంఘాలతోను స్వయంగా మాట్లాడామని, త్వరతో అన్ని సంఘాల ఐక్యకార్యచరణ నెలకొల్పబడుతుందని, అందుకు రాష్ట్రసంఘ నిర్విరామ కృషి చేస్తుందని ఉత్తేజకరమైన రిపోర్టు నిచ్చిరి.

పిమ్మట కార్యదర్శి జె. శ్రీరామమూర్తి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టిరి. ఆ నివేదికపై రాదాపు 20 మంది కార్యకర్తలు చర్చలో పాల్గొనిరి. చర్చల అనంతరం కార్యదర్శి నివేదిక ఆమోదింపబడినది.

జిల్లాలో కార్యకర్తలు సెలవుపెట్టి సభ్యత్వం, పత్రిక, విరాళం, కార్యక్రమాన్ని ముమ్మరంగా కొనసాగించాలని నిర్ణయం చేయబడింది.

అధ్యక్షులు శ్రీ పి. బి. ముత్తారావుగారు వందన సమర్పణ చేసిరి.

## నిర్బంధ రిటైరుమెంటు, నేటివిటీ జి.ఒ.ల రద్దుకు సమిష్టిగా కృషిచెయ్యాలి

### శ్రీ యం.జె.మాణిక్యరావు, యం.యల్.సి,గారి ఉద్ఘాటన

ది 28-12-76 న సింగరాయకొండలో జరిగిన యు. టి. యఫ్. ప్రకాశంజిల్లా శాఖ, ఉలవపాడు సమితి శాఖల కౌన్సిళ్ళ సంయుక్త సమావేశములో ప్రసంగిస్తూ శ్రీ యం. జె. మాణిక్య

రావు యం. యల్. సి. గారు తాను గత 18 నెలలుగా చేసిన కృషిని వివరిస్తూ, ఉపాధ్యాయుల పోరాటం లేకుండా ఏ సమస్యా యం. యల్. సి, ల వలననే పరిష్కారం కాదని, లిబరలైజుడు పథకం 1969 నుండి రాకపోవుటకు, సెలక్షను గ్రేడులు రద్దగుటకు ఉద్యమముల బలహీనతే కారణమన్నారు: నిర్బంధ రిటైర్‌మెంటు జి. ఒ ప్రస్తుతం కొద్దిమందిపై మాత్రమే ఉపయోగపడినా అవసరమైనపుడు అది ఎవరిమీదనైనా ఉపయోగపడుతుంది గాన నేటివిటి, నిర్బంధ రిటైరుమెంటు జి ఒ. లకు యు. టి. యఫ్. చూపిన చొరవ నాధారం చేసికొని సమిష్టి ఉద్యమం నడపాలని ఉద్ఘాటించారు. అంతకుముందు ఐక్యఉపాధ్యాయ ప్రధాన సంపాదకులు శ్రీ మైనేని మాట్లాడుతూ ఉపాధ్యాయుని అనుభవం సర్వీసుతో పెరుగుతుంది గాని తరగదనియు, రిజల్ట్సునుబట్టిగాని, అర్ధగంట తరగతిలో చూసే ఇన్‌స్పెక్షనునుబట్టిగాని ఉపాధ్యాయుని సామర్థ్యం పరిగణింపరాదని చెప్పారు. రాష్ట్రంలో ప్రథమంగా యు. టీ. యఫ్. ఈ సమస్యపై చొరవ తీసికొని సమిష్టి ఉద్యమానికి పిలుపు ఇచ్చిందని ఆ కృషి కొనసాగిస్తామని చెప్పిరి.

ఆ తర్వాత జరిగిన కౌన్సిలు సమావేశములకు వరుసగా శ్రీయుతులు టి, బాలకృష్ణమూర్తి, వి. సుబ్బయ్యగారలు అధ్యక్షతవహించిరి. శ్రీ డి. రామిరెడ్డి జిల్లాకార్యదర్శి నివేదికను శ్రీ యం. కోటయ్య ఉలవపాడు సమితి కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టిరి. కొండపిసమితి ప్రాంతీయ రిపోర్టు శ్రీ బి. వి. సుబ్బయ్య, వరుచూరు సమితి ప్రాంతీయ నివేదిక శ్రీ టి. బాలకృష్ణమూర్తి, కొరిశపాడు సమితి నివేదిక శ్రీ యన్. శాంప్సన్ గారలిచ్చిరి, అతర్వాత జరిగిన చర్చలలో శ్రీయుతులు జె. శ్రీరాములు, జి. వెంకటేశ్వర్లు, జె. మల్లిఖార్జునరావు, వి. వి. కృష్ణారెడ్డి, పి. శంకరయ్య, యన్. యల్లమంద, యన్. శ్రీనివాసరావు, కె. నాగేశ్వరరావు మున్నగువారు పాల్గొనిరి. నివేదికలు, తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదింపబడెను. నూతనజీతములు వచ్చినపుడు ప్రతిఒక్కరినుండి ఒకనెల ఇంక్రిమెంటును జనరల్‌ఫండుగా వసూలుచేయుటకు నిర్ణయించిరి.

## తీ ర్మా న ము లు

1. డి.ఎ. మెర్జడు స్కేల్సులోని అనామలీస్ వెంటనే సవరించవలెను. (ఎ) సమాన జీతమునకు సమాన యింక్రిమెంటు ప్రాతిపదికపై యింక్రిమెంట్సు రేటు సవరించవలెను (బి) అదనపు విద్యార్హతకు అదనపు జీతం అన్న సూత్ర ప్రకారము వివిధ క్యాడర్లలో హయ్యరు స్టార్టులు, పోస్టుగ్రాడుయేటు వేతనం నిర్ణయించవలెను (సి) సమాన విద్యార్హతలకు సమానవేతనం ప్రాతిపదికపై డ్రాయింగు టీచర్లకు హయ్యరుగ్రేడు యిచ్చుట వి.వి.ఐ ల స్కేళ్ళ రివిజను మున్నగు సమస్యలు పరిష్కరించవలెను. 2 ప్రధానోపాధ్యాయుల అలవెన్సు త్వరగా పే కమీషను నివేదిక ప్రకారము సవరించవలెను.

3) అన్నివర్గముల ఉద్యోగులకు యిచ్చిన సరెండరులీవు సౌకర్యము ప్రభుత్వేతరోపాధ్యాయులకు గూడ వర్తింపజేయవలెను (4) ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, గుంటూరు, జిల్లాలకు గూడ యితరజిల్లాలకిచ్చినట్లు 1974-75 కు సెలక్షనుగ్రేడు పోస్టులు ఉపాధ్యాయులకు మంజూరుచేయవలెను.

5) ఉన్నతపాఠశాలల స్పెషల్‌ఫీరేట్లను సవరించవలెను. అన్నితరగతులను రద్దుపరచి ఒకేతరగతిగా ప్రకటించవలెను.

6) విద్యాసౌకర్యములకై ఆదాయ గరిష్టపరిమితిని 10 వేలకు పెంచవలెను.

7) తగినన్ని పోస్టులు మంజూరుచేసి అఫ్‌ఎమిలియాను, ఇన్‌సర్వీసు టీచర్లందరను ఒకేసారి ఛార్జి చేసికొనవలెను, ఇంకను జిల్లాపరిషత్ సమస్యలపై అనేక తీర్మానములు ఆమోదింపబడెను.

## ఇన్‌సర్వీసు ట్రయినింగ్‌కు హాజరైన ఉపాధ్యాయులకు టి.ఎ, డి.ఎలు మంజూరుచేయాలి

### గన్నవరం రేంజిలో యు.టి.యఫ్. కార్యకర్తల కృషి

రాష్ట్రవ్యాపితంగా మూల్యాంకనా విధానంపై ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులు 20-10-75 నుండి 31-10-75 వరకు గన్నవరం రేంజిలో గన్నవరం, తేలప్రోలు, కానుమోలు కేంద్రాలుగా నిర్వహింపబడ్డాయి. ఆ తరగతులకు దాదాపు 20, 30 మైళ్ళ దూరప్రాంతాలనుండి కూడా టీచరు హాజరు కావలసి వచ్చింది. అట్టి వారికి టి ఎ, డి.ఎలు అడ్వాన్సుగా మంజూరు చేసి యిప్పించాల్సిన అధికారులు ఆ విధంగా చేసియుండలేదు. ఆ అన్యాయాల్ని సరిదిద్దాలని గన్నవరం సమితి యు.టి.యఫ్. శాఖ ఉపాధ్యాయుల పక్షాన చొరవతో మహాజరు పిటీషన్లు తయారుచేయించి ఆయా కేంద్రాలలో సంతకాలు చేయించి డిప్యూటీ ఇన్స్‌స్పెక్టర్‌గారి ద్వారా డి యి ఓ గారికి దాఖలు చేయటం జరిగింది. ఐక్యతా దృక్పథంతో తయారుచేసిన ఆ మహాజరుపై వివిధ సంఘాలకు చెందిన ఉపాధ్యాయులు సంతకాలు చేశారు. కాని రిజిష్టర్డ్ ఫెడరేషన్ సమితి నాయకత్వం మాత్రం తన సహజ ఉలిపికట్టె ధోరణిలో ఆ ప్రయత్నాన్ని విచ్ఛిన్నం చేయతలపెట్టి విఫలమయింది.

## గన్నవరం సమితి సెమినార్ (సవరణ)

డిశంబరు సంచికలో పైశీర్షిక క్రింద ప్రచురించబడిన 'జిల్లాలోని అన్నిశాఖలనుండి 102మంది వచ్చారు.' అనే వాక్యానికి బదులు 'గన్నవరం సమితినుండి 97 మంది, జిల్లా కార్యకర్తలు 5మంది హాజరయ్యారని చదువుకోవాలి.

## పెసర్లంకలో ఉద్యమాభిమానుల వితరణ

గుంటూరుజిల్లా రేపల్లెతాలూకా పెసర్లంకలో 16 12-75న యు. టి. యఫ్ అధ్వర్యాన సభ జరిగింది. ఆ సభకు స్థానిక హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కట్టయ్యగారు అధ్యక్షత వహించారు. సెంటరుకుచెందిన ప్రాథమిక, సెకండరీ ఉపాధ్యాయులతోపాటు ఉద్యమ శ్రేయోభిలాషి, ఆ గ్రామ వి. యమ్ శ్రీ వేణుగోపాలరావుగారుకూడా ఆ సభలో పాల్గొన్నారు. ఆ సభలో జిల్లా యు. టి. యఫ్. అధ్యక్షులు శ్రీ సి. హెచ్. గోపాలరాజుగారు మాట్లాడుతూ 'సంఘం ఏర్పడిన సంవత్సరంలోనే ఎలా పురోగమించిందీ, సమస్యా పరిష్కారానికి ఎలా కృషిచేసిందీ, ఉపాధ్యాయుల ఆదరణను ఎలా పొందుతున్నదీ' వివరించారు.

తదుపరి స్థానిక హైస్కూలు, ఎలిమెంటరీ ఉపాధ్యాయులందరూ సంఘ సభ్యత్వాన్ని స్వీకరించడమే కాకుండా శ్రీ వేణుగోపాలరావుగారు, స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులైన శ్రీ సూర్యదేవర సత్యనారాయణగారు ఐక్య ఉపాధ్యాయ జీవిత చందాదారులుగా చేరి వెంటనే సొమ్ము కూడా చెల్లించారు వారిరువురికి రాష్ట్రసంఘం తరపున సభాముఖంగా అభివందనాలు తెల్పబడినవి. *

# అమరజీవి చెన్నుపాటి వర్ధంతి సభలు

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ పిలుపు ననుసరించి రాష్ట్రంలో నలుమూలలా వర్ధంతి సభలు జరిగాయి. వీలయినమేరకు ఈ సంచికలో వివరిస్తున్నాం.

## అమరజీవి చెన్నుపాటి ఆశయాలను ముందుకుగొనిపోదాం (రాష్ట్రకార్యాలయంలో)

అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్య 8వ వర్ధంతిసభ డిసెంబరు 13వ తేదీని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్రకార్యాలయంలో శ్రీ కె. నారాయణరావుగారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ రత్నకుమార్ అమరజీవి గేయం పాడారు. సభ్యులు పుష్పమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ కె. నారాయణరావు (అధ్యక్షులు) చెన్నుపాటి ఉద్యమ పితామహుడని, ఆయన వలననే అన్ని రంగాలలోని ఉద్యమాలు చైతన్యం పొందాయని, ఆయన ఆశయాల సాధనకు అందరిని ఒకే వేదికమీదికి సమీకరించి, ఉపాధ్యాయుల హక్కులకై యు.టి.యఫ్ కృషి చేస్తుందని చెప్పిరి.

శ్రీ యన్. యం. కొండయ్య (ప్రయిమరి ఎడ్యుకేషన్ సెంటరు ఆర్గనైజరు) సభను ప్రారంభిస్తూ, తాను యీ వృత్తిలోనికి రావటానికి చెన్నుపాటియే కారకులని, వారు యిచ్చిన తర్ఫీదువల్లనే, పత్రిక, ప్రచురణ రంగంలో అనుభవం సంపాదించామని, బలమైన ఉద్యమంద్వారా ఎన్నో హక్కులు సాధించిన లక్ష్మయ్యగారికి ఉపాధ్యాయలోకం రుణపడి ఉన్నదని, నేడు వారి ఆశయాల కనుగుణంగా యు. టి. యఫ్. పని చేస్తున్నదని, ఐక్య ఉపాధ్యాయ పత్రికకూడా వారి అడుగుజాడలలోనే నడచి అభివృద్ధి చెందినదని చెప్పిరి.

శ్రీ పి. మురళీకృష్ణ (ప్రధాన కార్యదర్శి కృష్ణాజిల్లా (యస్. యఫ్. ఐ.) చెన్నుపాటి చివరి వరకు నమ్మిన ఆశయానికి అంకితమైనారని, వారి ఆశయ సాధనకు ఉపాధ్యాయ, విద్యార్థి సమైక్యతయే మార్గమని అందుకు కృషిచేస్తామని చెప్పిరి.

శ్రీ డి ధైర్యానందం (ప్రజానాట్యమండలి) ఉపాధ్యాయులకు యీనాడు బలమైన సంఘాలు ఏర్పడుటకు కారకులు శ్రీ లక్ష్మయ్యగారని ఉద్యమాన్ని, పత్రికను నిర్వహించి అనేకహక్కులు సాధించారని, భార్యమరణించినా కౌన్సిలుకు హాజరయిన త్యాగశీలియని, చివరిక్షణాలలో ఫెడరేషన్ ఆఫీసులోనే కన్నుమూసిన ధన్యజీవియని చెప్పిరి.

శ్రీ డి. వెంకటేశ్వరరావు (పట్టణశాఖ అధ్యక్షులు) చెన్నుపాటి ఉద్యమనిర్వహణద్వారా సమాజమార్పుకి కృషి చేశారని. ఈ వ్యవస్థ మారనిదే మనఅవస్థలు మారవని, చిత్తశుద్ధిగల కార్యకర్తల సమైక్యకృషిద్వారా యు.టి.యఫ్. ముందుకు పయనించగలదని చెప్పిరి,

శ్రీ ఎ. వెంకటస్వామి :- (ప్రధానకార్యదర్శి) చెన్నుపాటి ఏ ఆశయసాధనకై ఉద్యమాన్ని నడిపారో ఆ ఆశయ సాధనకు యింకా కృషిచేయవలసి వున్నదని, సంఘనిర్మాణంలో, సమస్యా పరిష్కారంలో, శాసనసభారంగంలో ఆయన కృషి అద్వితీయాలు, ఆదర్శప్రాయాలని, వారి ఆశయ సాధనకై యు టి యఫ్ ఏర్పడి, ఆంధ్ర తెలంగాణాలకు, అన్ని కేడర్లకు వ్యాపించిన ఏకైకసంఘమని, శ్రీలక్ష్మయ్యగారి ఆశయాలు ముందుకు గొనిపోతామని చెప్పారు ఉపాధ్యాయులు, యితర రంగాల ప్రజాసంఘాల నుండి, మహిళలతో సహా మహాసభకు హాజరైరి. శ్రీ వి. రంగారావు (పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి వందన సమర్పణతో సభ జయప్రదంగా ముగిసింది.

పాలకొల్లులో : యు. టి యఫ్. ప. గో. జిల్లా శాఖ ఆధ్వర్యాన డిశంబరు 14న పాలకొల్లులో జిల్లా ఉద్యమ నిర్మాత చెన్నుపాటి సహచరుడగు శ్రీ తోలేటి సుబ్బారావు గారి అధ్యక్షతన వర్ధంతిసభజరిగింది. శ్రీతోలేటి మాట్లాడుతూ యు టి.యఫ్. నిర్మాణం చెన్నుపాటి ఆశయ సాధనకేనని రుజువయిందని, అందుకే ఇంత తొందరలో అభివృద్ధి అయిందని, మనం అమరజీవి త్యాగాలకు ఆశయ సాధనకు పునరంకితమయి ఆయన వారసులుంగా ముందుకు పోవాలని ఉద్బోధించారు శ్రీ పి వి. సుబ్బరాజుగారు మాట్లాడుతూ శ్రీ తోలేటి అధ్యక్షతన స్మారక సభ జరగటం ఎంతో సముచితమని చెన్నుపాటి బాటనే యు టి. యఫ్. పయనిస్తున్నదని ఉద్ఘాటించారు. శ్రీ చెన్నుపాటి జీవిత విశేషాలను శ్రీ ఆర్. రాఘవయ్య, శ్రీ బి. యన్. గోపాలం, శ్రీ పి. జోసఫ్‌గార్లు వివరిస్తూ యువతరం కార్యకర్తలు రంగానికురికి ఆయన ఆశయ సాధనకు పాటుబడటమే నేటి కర్తవ్యమని ప్రబోధించారు. జిల్లాశాఖ కార్యదర్శి శ్రీ వి. శ్రీరామమూర్తి వందన సమర్పణతో సభ దిగ్విజయంగా ముగిసింది.

వలపర్ల సెంటర్ : ప్రకాశం జిల్లా వలపర్ల సెంటర్‌లో యు టి.యఫ్. ఆధ్వర్యాన శ్రీ కె. వెంకటేశ్వర్లు అధ్యక్షతన వర్ధంతిసభ జరిగింది. చెన్నుపాటి త్యాగనిరతిని గూర్చి శ్రీయన్. సాంసన్, శ్రీ కె అంజనేయులు ప్రసంగించారు.

## చెన్నుపాటి త్యాగమయ జీవితం మనకాదర్శం

### సింగరాయకొండలో శ్రీ యమ్.జె. మాణిక్యారావు (యమ్.యల్.సి) ఉద్బోధ

ప్రకాశంజిల్లా, యు టి యఫ్ జనరల్ కౌన్సిల్ 28-12-75న సింగరాయకొండలో శ్రీ టి. బాలకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగిన సందర్భంలో చెన్నుపాటి వర్ధంతిసభకూడా జరిగింది. తొలుత అమరజీవికి జోహార్లర్పిస్తూ శ్రీ మైనేని గేయం గానంజేసి ఆయన జీవిత సందేశాలను సోదాహరణంగా వివరించారు. పిదప శ్రీడి. రామిరెడ్డి, శ్రీయన్. శాంసన్ అమరజీవి గుణగణాలను ప్రస్తుతించారు. చివరికి శ్రీ యం.జె. మాణిక్యారావు మాట్లాడుతూ జిల్లా కౌన్సిల్ లక్ష్మయ్యగారి స్మారకసభతో ప్రారంభించటం ప్రశంసనీయమనీ, చీలికలు వచ్చినంత మాత్రాన ఉపాధ్యాయ ఉద్యమ పితామహుణ్ణి మర్చిపోవటం మంచిదికాదనీ, నిజానికి ఆయన ప్రారంభించిన ఉద్యమ ప్రభావంవలననే తమ బోటివాళ్ళు కార్యకర్తలంగా నిలబడగలిగామనీ, సెకండరీ కాలేజీ

రంగాల్లోకి వ్యాపింపగలిగేమని, నిస్వార్థంగా తన జీవితాన్ని ఉద్యమంకోసం శ్రీ చెన్నుపాటి అంకితం చేశారనీ, ఆయన స్మారకసభలు ఉపాధ్యాయుల్లోని అన్నివర్గాల వాళ్ళు జరపటం భావ్యమని, తద్వారా మనం పునరుజ్జీవం పొంది ఉపాధ్యాయుల సేవ చేయగలమని తమ అనుభవాలు చెప్పి ఉద్బోధించారు. 'చెన్నుపాటికి జోహార్' చెప్తూ సభ్యులు మూడుసార్లు నినదించి ఉత్తేజం పొందేరు.

అమలాపురంలో ది 14-12-75 తేదీ సాయంత్రం గం 4 లకు అమలాపురం ముమ్మిడివరం సమితి, అమలాపురం మునిసిపాలిటీ శాఖల తరపున అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్యగారి అష్టమవర్ధంతిసభ అమలాపురం ఎంప్లాయిస్ హోంలో జరిగింది.

సమావేశానికి శ్రీ కె. గంగిశెట్టిగారు అధ్యక్షతవహించిరి. ఆయన తన ఉపన్యాసంలో లక్ష్మయ్యగారు ఉపాధ్యాయ ఉద్యమనిర్మాతని, నిరాడంబరమైన నాయకుడని తన జీవితమంతా పీడితోపాధ్యాయులకు సేవచేయుటకే అర్పించారని కార్యకర్తలను తయారుచేయుటలో ఆపదసమయాల్లో ఆదుకొనుటలో ఆయనకు ఆయనే సాటియని, ఆయన చూపిన వెలుగుబాటలో ఉద్యమాన్ని మరింతముందుకు తీసుకొనిపోవడమే మన కర్తవ్యమని చెప్పారు.

శ్రీయుతులు జి. సోమేశ్వరరావు, యల్. వెంకటరాజు, టి. వి. యల్. నారాయణ, జి. సూర్యనారాయణ, ఎ. ఉమామహేశ్వరరావు, జి. శ్రీరామమూర్తిగారలు మాట్లాడుతూ లక్ష్మయ్యగారి త్యాగమయజీవితాన్ని ప్రశంసించిరి. ఆయన మహోన్నత ఆశయాలను నెరవేర్చుటకు ప్రతినబూనుతూ, తమ జోహార్లర్పించారు.

శ్రీ జి శ్రీరామమూర్తి వందనసమర్పణతో సభముగిసింది.

వరంగల్లులో :- ది 13-12-1975 రోజు సాయంకాలము గం. 3 లకు శ్రీ జె. కనకయ్యగారి అధ్యక్షతన అమరజీవి చెన్నుపాటి లక్ష్మయ్యగారి 8వ వర్ధంతిని పురస్కరించుకొని వరంగల్ జిల్లా కార్యాలయములో ఐక్య ఉపాధ్యాయ కార్యకర్తలు సమావేశమై చెన్నుపాటి త్యాగనిరతిని, పట్టుదలను స్మరిస్తూ వారి అడుగుజాడలలో నడుచుచు సంఘమును పటిష్ఠము చేయగలమని ఏకగ్రీవముగా తీర్మానించుచు జోహార్లు అర్పించిరి.

సత్తెనపల్లిలో :- 14-12-75వ తేదీ సాయంత్రం గం. 4-30లకు సత్తెనపల్లి జడ్. పి. హెచ్. స్కూలులో పరసత్యాళ్లూరు, రాజుపాలెం సమితిశాఖల ఆధ్వర్యాన అమరజీవి చెన్నుపాటి వర్ధంతి సభజరిగింది.

సభకు యం. యల్. సి. శ్రీ యం జె మాణిక్యరావుగారు అధ్యక్షత వహించారు. చెన్నుపాటి చిత్రపటాన్ని వారు ఆవిష్కరించి, పుష్పమాలాలంకృతం చేశారు. ఉపాధ్యాయులంతా ఏకకంఠంతో "జోహార్ ! చెన్నుపాటి" అని ముమ్మారు నినదించారు. శ్రీ బి కోటేశ్వరరావుగారు "జోహార్" అనే గేయాన్ని ఆలపించారు.

జిల్లా యు.టి.యఫ్. ప్రధాన కార్యదర్శి శ్రీ టి. అంజిరెడ్డిగారు లక్ష్మయ్యగారు ప్రాథమికోపాధ్యాయుడైనా అన్ని స్థాయి ఉపాధ్యాయుల హక్కులరక్షణకై ఉద్యమాన్ని నిర్మించి, దానిని ముందుకు గొనిపోవటానికి ఎదురైన అన్ని ఆటుపోటులను తట్టుకొన గలిగారని, వివిధస్థాయి ఉపాధ్యాయ సంఘాల ఐక్యతకు కృషిచేశారని, వారి అనంతరం వారి ఆశయాలపై ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని అన్నితరగతిఉపాధ్యాయులను ఐక్యపరచి పోరాటసంస్థను నిర్మించటానికే ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడిందని, దానిలోచేరి పనిచేసే కార్యకర్తలము లక్ష్మయ్యగారి ఆశయాలను ముందుకు గొనిపోవటానికి అవసరమైన ఎట్టిత్యాగాలనైనా చేయటానికి సిద్ధమేనని స్పష్టపరచిరి. జి వి. మస్తానయ్య (ప్రధానకార్యదర్శి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ టీచర్స్ అసోసియేషన్) గారు లక్ష్మయ్యగారి ఉత్తమ లక్షణాలు, లక్ష్యాల గురించి, తనకుగల అనుభవాలను వివరించిరి. శ్రీమతి జ్ఞాన సుందరమ్మ (టీచర్, గరల్స్ హైస్కూలు, సత్తెనపల్లి) గారు ఉపన్యసిస్తూ లక్ష్మయ్యగారు ఉపాధ్యాయ ఉద్యమ నిర్మాతేగాక, ఒక ఉత్తమ ఆదర్శమూర్తి కనుకనే చరిత్రలో "అమరజీవి"గా నిలిచారన్నారు. శ్రీ యం. జె మాణిక్యారావుగారు లక్ష్మయ్యగారి కుటుంబానికి, తన కుటుంబానికి గల సన్నిహిత సంబంధాల గురించి వివరించి, తను నమ్మిన ఉత్తమ ఆశయానికై, తన సర్వస్వం త్యాగం చేయగల సమాజంలోని బహుకొద్దిమంది వ్యక్తులలో లక్ష్మయ్యగారు ఒకరని, అది అందరకు సాధ్యంకాదని, ఉపాధ్యాయ ఉద్యమానికి వారు చేసిన సేవ అనంతమైందని తెల్పిరి.

శ్రీ బి. కోటేశ్వరరావు, శ్రీ వి. నాగేశ్వరరావు, శ్రీ యం. రాయన్న గారలు కూడా లక్ష్మయ్యగారి సేవలను గురించి చెప్పి, వారికి జోహార్లర్పించిరి. చివరన సభ్యులంతా రెండు నిమిషాలు మౌనం పాటించి చెన్నుపాటికి స్మృత్యంజలి సమర్పించారు.

ప్రకాశంజిల్లా పరుచూరు, గుడ్లూరు, పెదపవని, ప.గో. జిల్లా దొడ్డిపట్ల, గుంటూరు జిల్లా కొల్లూరు, తూ. గో. జిల్లా రాజమండ్రి, మల్కిపురం. రాయవరం మొదలగుచోట్ల జరిగిన వర్ధంతి సభల వివరాలు తర్వాత సంచికలో ప్రకటింపగలము.

---

వర్ధిల్లు ! శ్రీ యమ్, జాన్, శాస్త్రి, అనపర్తిసావరం

నవ్యశిక్షికలతో నవనవోన్మేషముగ
సవ్యరీతిని భవ్యభావములు గుప్పించి
దివ్యకీర్తిని నీవు దినదినము పొందుచు
వెయ్యేళ్ళపాటుగా వర్ధిల్లు తల్లీ !

శ్రీ వై యల్. నారాయణ, వేమూరు.

ఐక్యోద్యమ నిర్మాణ ఆశాజ్యోతీ !
దివ్యదీధితి వెలుగు దినకరుని భాతి.

శ్రీ యమ్. మహంతయ్య, గన్నల్

సర్వదా మాకు మార్గదర్శివి కమ్మ !
ఉద్యోగులందరికి ఊరటలు తెమ్మ !

శ్రీ వి, ఆశీర్వాదం, కొండపర్వ

"ఐక్యోపాధ్యాయ" సార్థక నామమై
ఆంధ్రా తెలంగాణ అందరూ ఏకమై
ఆనంద క్షీరాబ్ధి తేలింపుమమ్మా !
ఆత్మబలమును మాకు అందించుమమ్మా !

శ్రీ టి. సుదర్శనం, కనిగిరి

జీవితాల మార్పుదెచ్చు జ్యోతిగా వెలగాలి !
చెడుభావాలన్ని ఛేదించివేయాలి !

# వివిధ స్థాయిలలో సమన్వయ సమావేశాలు

## తూర్పుగోదావరిజిల్లా కోఆర్డినేషన్ సమావేశం

ది 22-11-75 తేదీని తూర్పుగోదావరిజిల్లా పరిషద్ ఆఫీసులో జిల్లాకోఆర్డినేషన్ సమావేశం జరిగింది. ఆ సమావేశానికి యు. టి యఫ్ జిల్లాశాఖ హాజరై చర్చల్లో పాల్గొని సమస్యల పరిష్కారానికి అనేక నిర్మాణాత్మక సూచనలు చేయడం జరిగింది.

మహజరులో పి. యఫ్. అకౌంటు స్లిప్పులు యిచ్చుట గతంలో యిచ్చినవాటిలోని తేడాలు సవరించుట, పి. యఫ్. లోనులు వెంటవెంటనే మంజూరు చేయుట, పి. యఫ్. బోనసులు రిటైరు టీచర్లకు చెల్లించుట, 50% డి. ఎ. తిరిగి చెల్లించుట, ఏంటిసిడెంట్సు వెంటనే సమితులకు పంపుట, స్టయిపెండరీ బి యిడి వారిని అబ్జార్బ చేయుట, సెలెక్షన్ గ్రేడు ఉత్తరువులు సమితులకు పంపుట, యస్ ఆర్ లు ఆయా సమితులకు పంపుట, అడ్వాన్సులు, మేరేజి అడ్వాన్సులు ఉపాధ్యాయులకుకూడ మంజూరుచేయుట, వివిధ సమితుల్లోగల ఉపాధ్యాయుల వ్యక్తిగత సమస్యలనుకూడ చర్చించి వెంటనే పరిష్కరించమని కోరారు.

ఈ సమావేశంలోని నిర్ణయాలను ఎంతవరకు నెరవేర్చింది రాబోవు కోఆర్డినేషన్ సమావేశంలో తెల్పాలని, కమిటీలో నిర్ణీతమైన ఎజెండామేరకు చర్చలు జరగాలని నిర్ణయంజరిగింది.

పిమ్మట యం.యల్.సి, శ్రీ డి. శివరామరాజుగారితో కలిసి జిల్లా కలెక్టరుగారికి సమస్యలపై మహజరు సమర్పించబడినది.

ఈ సమావేశానికి యు. టి. యఫ్ జిల్లా శాఖ తరపున శ్రీయుతులు పి బి. ముత్తారావు(ప్రెసిడెంటు) యు అమ్మిరాజు, జి. చిట్టెయ్య (ఉపాధ్యక్షులు) రాష్ట్ర యు టి.యఫ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వెంకటస్వామి, జిల్లా ప్రధానకార్యదర్శి శ్రీ వి.సూర్యనారాయణరాజు, శ్రీయుతులు జి శ్రీరామమూర్తి, కె. బ్రహ్మాజీరావు, టి. వెంకటరావు (కార్యదర్శులు) మరికొందరు కార్యకర్తలు పాల్గొనిరి.

ఖమ్మంజిల్లా పరిషత్‌లో :- 10-12-75 న ఖమ్మంజిల్లా పరిషత్ కోఆర్డినేషన్ సమావేశం జిల్లాపరిషత్ కార్యదర్శిగారి అధ్యక్షతన జరిగింది. యు.టి యఫ్. తరపున జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ జి. లక్ష్మయ్య, శ్రీ వి. మల్లికార్జునరావుగార్లు పాల్గొని ఈ క్రింది సమస్యలను ఎజెండాకు సమర్పించారు.

1. పి యఫ్ స్లిప్పులు అందజేయుట 2. 1963-70 వరకు మినహాయించిన 50% జి పి.యఫ్ మొత్తం లెక్కల్ని టీచర్లకు తెలియపరచుట 3. మునిసిపల్ సరిహద్దులకు 8 కి. మీ. పరిధిలోగల పాఠశాలలకు ఇంటిఅద్దె చెల్లింపు సౌకర్యాన్నిగురించి 4. నాన్‌ప్యానల్ పోస్టులుగల పాఠశాలలలో సీనియర్ బి. యిడి లను హెడ్మాష్టర్లుగా వేయుట 5. నాన్ డి ఎస్ సి టీచర్ల సర్వీసు రెగ్యులరైజేషన్ 6. 1968 వేసవిశలవులలో తీసివేయబడిన ఉపాధ్యాయుల గ్యాప్‌పీరియడ్‌ను క్రమబద్ధంచేయుట 7. ఫేమిలీ బెనిఫిట్ స్కీము అమలు 8. పే ఫిక్సేషన్ సర్క్యులర్ పంపుట 9. ప్రభుత్వ కంట్రోల్ మరియు సమితుల లోనికి మారిన ఉపాధ్యాయులకు 50% జి.పి.ఎఫ్ ఎకౌంటును బదలాయించుట 10) 150-300 లో పనిచేయుచున్న పోస్టు గ్రాడ్యుయేట్ ఉపాధ్యాయులకు 5 ఎడ్వాన్సు ఇంక్రిమెంట్లను మంజూరుచేయుట 11 సమితులలో $\frac{1}{2}$ మిలియన్ పథకంలోపని చేస్తున్న టీచర్లను విలీనీకరణంచేసికొనుట 13 ప్రధానోపాధ్యాయుల 75 సాంవత్సరిక ఇంక్రిమెంట్లు మంజూరు 13 ఏజన్సీ జిల్లాబోర్డుచే నియమింపబడిన ఉపాధ్యాయుల సర్వీసు రెగ్యులరైజేషన్ 14 కన్వర్షన్ ఇచ్చుటలో గ్రేడ్ II తెలుగు, హిందీ పండితులకు జరిగిన లోపాలు 15 సర్వీసుగల అర్హతగల తెలుగు పండితులకు గ్రేడ్ I పోస్టులలోకి ప్రమోషన్ గురించి 16 నూతనంగా అప్‌గ్రేడ్ చేయబడిన పాఠశాలలకు ప్యానల్ హెడ్మాష్టర్ నియామకం గురించి 17 ఉన్నత పాఠశాలలకు వాచ్‌మెన్ పోస్టుల మంజూరుచేయుట 18 ప్రతి పాఠశాలకు క్లరికల్, లైబ్రరీ, ఎటెండర్ పదవులను ఏర్పాటుచేయుట 19 వి. ఆర్. పురం బ్లాకులో ముగ్గురు టీచర్లకు జీతాలు చెల్లింపని పరిస్థితిగురించి 20 కోఆర్డినేషన్ సమావేశాలకు హాజరైన ప్రతినిధులను అన్‌డ్యూటీగా పరిగణించుట గురించి 21 సంక్రాంతి శలవుల గురించి చర్చలు జరిగినయ్.

చర్చానంతరం ఈ క్రింది వాగ్దానాలు చేయబడినయ్.

1. పి. యఫ్. స్లిప్పులు పూర్తి అయినవని త్వరలో అందజేస్తామని అన్నారు, 2 జి. పి. యఫ్ వివరాలనుతయారు చేసే బాధ్యత కార్యదర్శిగారు సంఘ ప్రతినిధులకు సూచింపగా వారు శలవుల్లో పూర్తిచేయటానికి అంగీకరించారు. 3. నాన్ ప్యానల్ పోస్టులలోనికి ప్యానల్ హెడ్‌మాష్టర్లను నియమించుట కంగీకరించారు. 4. జనరల్ ఫండు లేనికారణంగా హెచ్. ఆర్. ఎ కోర్కె మన్నించలేదు. 5 సర్వీసు రెగ్యులరైజేషన్ విషయమై కార్యదర్శి తగు చర్యలు తీసుకొంటామన్నారు. 6. శ్రీ జె. సత్యనారాయణగారి గ్యాప్ పీరియడ్ సరిచేయబడినదన్నారు. 7. కుటుంబ సంక్షేమ పథకం అమలుకు, 5. వాయిదాలలో మొత్తం రాబట్టుటకు అంగీకరించారు. 8 ఫిక్సేషన్ సర్క్యులర్ వెంటనే పంపుతామనీ, జనవరి 16లోగా ఫిక్సేషన్స్ పూర్తిచేస్తామనీ అన్నారు. 9. 50 శాతం జి. పి. యఫ్ వివరాలను ఇస్తూ వ్యక్తిగత దరఖాస్తులను ప్రధానోపాధ్యాయులు, జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్స్‌ద్వారా పంపవలసినదిగాకోరారు. 10. పోస్టుగ్రాడ్యుయేట్లుకు 5ఎడ్వాన్సు ఇంక్రిమెంట్లు విషయంలో నిర్దుష్ట జి. ఓ వున్నప్పటికి క్లారిఫికేషన్‌కు వ్రాసిన పిమ్మట పరిశీలిస్తామన్నారు. 11. అర్ధమిలియను పథకంలో నియమింపబడినవారిని త్వరలో విలీనీకరణ చేసుకొంటామన్నారు. 12. హెడ్మాష్టర్ల సాంవత్సరిక ఇంక్రిమెంట్లు మంజూరు చేశామన్నారు.

13. వి ఆర్ పురం బ్లాకులోని ముగ్గురు ఉపాధ్యాయులకు సమితి జీతాలు చెల్లింపని విషయమై బి. డి. ఒ. లకు వ్రాస్తామన్నారు.

14. కోఆర్డినేషన్ మీటింగులకు హాజరైన సంఘ ప్రతినిధులకు టి ఎ, డి ఎ లేని పద్ధతిన అన్ డ్యూటీగా పరిగణించుటకు అంగీకరించారు.

32

15. సంక్రాంతి శలవులు గత సంవత్సరంలో లాగానే ఉంటాయన్నారు.

16. ఏజన్సీ జిల్లాబోర్డుచే నియామకం పొందిన ఉపాధ్యాయుల సర్వీసులను వారి నియామకం తేదీనుండి రెగ్యులరైజ్ చేయమని ప్రభుత్వాదేశాలు లేనందున తామేమీ చేయజాలమని తెలిపారు.

ఏలూరులో : డిశంబరు 16న పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ ఆఫీసులో సమన్వయ సమావేశం జరిగింది. ఆ సమావేశానికి పరిషత్ కార్యదర్శి, డిప్యూటీ కార్యదర్శి, ఎకౌంట్స్ ఆఫీసరు, డి.యి.ఓ, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, శ్రీ డి. శివరామరాజు (యమ్.యల్.సి) యు టి యఫ్ తరవున రాష్ట్రసంఘ ఉపాధ్యక్షులు శ్రీ పి వి. సుబ్బరాజు నాయకత్వాన జిల్లా శాఖ అధ్యక్ష, కార్యదర్శులు శ్రీయుతులు పి. జోసఫ్, యన్.ఆర్. పోలిసెట్టి, యన్.యన్.యన్. శర్మ, వి. శ్రీరామమూర్తి, యన్. సుబ్బారావుగార్లు పాల్గొన్నారు. యు టి.యఫ్ పక్షాన ప్రతిపాదించిన 14 సమస్యలు పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. వాటిల్లో ముఖ్యమైనవి పి.యఫ్. స్లిప్పులు అందజేయటం, పి యఫ్. మొత్తాలు సమితుల నుండి సత్వరం రాబట్టటం, అప్పు మంజూరు పద్ధతి సరళం చేయటం, 1973 వేసవిలో పనిచేసిన కాలం శలవు హక్కుగా రిజర్వ్ చేయటం, ప్రత్యేక క్వాలిఫికేషన్ పొందిన ఇన్‌సర్వీసు ఉపాధ్యాయులను ఏర్పడిన ఖాళీ పోస్టులలో నియమించటం, 1975 ఏప్రియల్ నుండి అమలులోనికి వచ్చు సెకండరీ సెలక్షన్ గ్రేడు పోస్టులను 2వ బ్యాచ్ లిస్టు విడుదల చేయటం వగైరా అనేక సమస్యలు చర్చకు వచ్చినవి. వానిలో కొన్ని సమస్యలు పరిష్కరించటానికి వెంటనే చర్యలు తీసుకొన్నారు.

గుంటూరులో : 30-12-75న గుంటూరుజిల్లా పరిషత్ ఆఫీసులో శ్రీ చైర్మన్‌గారి అధ్వర్యాన కోఆర్డినేషన్ మీటింగు జరిగింది. అధికారుల పక్షాన పరిషత్ శక్రటరీ, డిప్యూటీ శక్రటరీ గజిటెడ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్సు శ్రీ మస్తాన్ రెడ్డి మొదలగువారు పాల్గొన్నారు. ఉపాధ్యాయ ప్రతినిధి వర్గానికి యం. యల్. సి. శ్రీ యం. జె మాణిక్యారావు నాయకత్వం వహించారు. యు. టి. యఫ్. తరపున శ్రీ టి. అంజిరెడ్డి, శ్రీ యన్.వి. బసవయ్య, శ్రీ యం. రాయన్నగార్లుపాల్గొన్నారు. చర్చలు సుహృద్భావ వాతావరణంలోజరిగినయ్ యు.టి.యఫ్. తరపున 85 మంది వ్యక్తిగత సమస్యలు, 16 సమిష్టి సమస్యలు అధికారుల దృష్టికి తేవటం జరిగింది. వీనిలో ఎక్కువ భాగం పరిష్కరించబడ్డాయి. పరిషత్తులో నిర్విరామ కృషిచేసి కొత్త స్కేల్సులో ఫిక్సేషన్ పూర్తిచేసి నూతన సంవత్సర కానుకగా వానిని విడుదల చేసినందుకు ఉపాధ్యాయులందరి తరపున శ్రీ యం. జె. యం. పరిషత్తు అధికారులను సిబ్బందిని అభినందించారు. పది మాసాలుగా జీతాలులేని 6 హైస్కూళ్ళ గ్రేడ్ I హిందీ పండిట్స్‌కు జనరల్ ఫండ్ నుండి జీతాలు ఇవ్వటానికి అంగీకరించారు. సెలెక్టు కాబడి టీచర్స్ సర్వీసు 1 సం॥ అయిన తర్వాత యాంటిసిడెంట్స్ రిపోర్టులు రాకపోయినా కొత్తగా వచ్చిన అర్డరు ప్రకారం రెగ్యులరైజ్ చేయటానికి అంగీకరించారు. రాబోవు ఖాళీలను ఇన్ సర్వీసు టీచర్లతో నింపటానికి ఆమోదించారు. ఇంటి అద్దె విషయమై ప్రభుత్వ ఉత్తర్వులు అమలు జరపటానికి ఆలోచిస్తామన్నారు. సమ్మె కాలపు క్రెడిట్ చేయవలసిన శలవు జి ఓ. ను ఒత్తి పరిష్కరిస్తామన్నారు. నిర్బంధ రిటైరుమెంట్ విషయమై ఏ ఉపాధ్యాయుల్ని గురిచేయకుండా చూడవలసిందిగా అధికారులకు విజ్ఞప్తి చేయబడింది.

గూడూరు సమితి : నెల్లూరుజిల్లా గూడూరు సమితిలో ఉపాధ్యాయుల సమస్యలపై 21-11-75 న ప్రప్రధమంగా కోఆర్డినేషన్ సమావేశం సమితి బి డి ఓ గారిచే జరుపబడింది. సమితిపక్షాన శ్రీ బి డి ఓ, గుమాస్తాలు, యు టి యఫ్ పక్షాన ప్రధాన బాధ్యులు ఆ సమావేశానికి హాజరయ్యారు. ఈ క్రింది సమస్యలు అధికారులదృష్టికి తేబడి చర్చింపబడినయ్

తాత్కాలికోపాధ్యాయుల సర్వీసు క్రమబద్ధం చేసి ప్రొబేషన్ డిక్లేర్ చేయుట, అప్‌గ్రేడింగ్ ఆఫ్ పోస్ట్సు, యు పి పాఠశాలలలోని భాషాపండితుల సర్వీసు రెగ్యులరైజ్ చేయుట కేర్ సమస్యలు, టుకేనోవర్ సెకండరీ ఉపాధ్యాయుల పే రీ ఫిక్సేషన్, టి టి ఏ ల చెల్లింపు, స్టయిఫెండరీ ఉపాధ్యాయుల జీతాలు, పంచాయితీ ఎన్నికలకు హాజరైనందున వచ్చు ఎరెండ్ లీవు, ఎస్ ఆర్ లలో నమోదు, పి ఎఫ్ స్లిప్పులు మొదలగు 18 జనరల్ సమస్యలు, మరి 10 వ్యక్తిగత సమస్యలు ఆ సమావేశంలో చర్చింపబడినయ్

ప్యానల్ అయిన ఉపాధ్యాయుల సర్వీసులను క్రమబద్ధం చేసి ప్రొబేషన్ డిక్లేర్ చేస్తామనీ, సెకండరీగ్రేడ్ అర్హత గల్గి హైయర్‌గ్రేడ్ పోస్టులో కొంతకాలం పనిచేసి పోస్ట్ అప్‌గ్రేడ్ చేయబడి అందులో పనిచేసున్న వారికి మొదటి నుండి సర్వీసులోకి తీసుకొను అర్డరు 31-12-75 లోపల ఇస్తామనీ, పంచాయితీ ఎన్నికల ఎరండ్ లీవును యస్ ఆర్‌లో నమోదు చేస్తున్నామనీ, 1971 తర్వాత ఇవ్వవలసిన పి యఫ్ స్లిప్పులు రాగానే ఇస్తామనీ, అన్ని సమస్యల్నీ వీలువెంట పరిష్కరింపగలమనీ శ్రీ బి డి. ఓ గారు జవాబిచ్చిరి. ఈ విధంగా వారు ఉపాధ్యాయ సమస్యల యెడ సానుభూతి జూపి, పరిష్కార కృషితో సహకరించినందుకు యు టి యఫ్ ప్రతినిధులు చివరికి అభినందనాలు తెలియజేశారు.

పాలకొల్లు మునిసిపాలిటీలో :- 24-11-75న పురపాలక సంఘ కార్యాలయంలో కోఆర్డినేషన్ సమావేశం జరిగింది. యు. టి. యఫ్ పాలకొల్లు పట్టణశాఖ పక్షాన అధ్యక్షులు శ్రీ జి. ఎ. ఫిలిప్, ప్రధానకార్యదర్శి శ్రీ జి ఎన్. ప్రసాదరావు ఆ సమావేశానికి హాజరై మొత్తం 13 సమస్యలు ప్రతిపాదించి చర్చించారు. అందు ముఖ్యంగా కేంద్రప్రభుత్వ విలీనీకరణ వేతనాలు వెంటనే అమలు పరచాలనీ, పి యఫ్. నిల్వలు తెలియజేయాలనీ సెకండరీగ్రేడ్ టీచర్ల సీనియారిటీ లిస్టు అందజేయాలనీ, 1973లో తగ్గిన 14 రోజుల వేసవిశలవులు ఎరండ్‌లీవుగా క్రెడిట్ చేయాలనీ సమస్యలు సేకరించుటకు సమయముండే లాగున సమన్వయ సమావేశాలు ఏర్పాటుచేయాలనీ మొదలగు సమస్యలు అధికారులదృష్టికితెచ్చి చర్చించుట జరిగింది. మునిసిపల్ కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుగారగు శ్రీ డి. ఆర్. గోపాల్ పట్నాయక్‌గారు కొన్ని సమస్యలు వెంటనే పరిష్కరించుటకు, పి. యఫ్ నిల్వలు తెల్పుటకు ప్రతి నెల 4వ వారంలో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయుటకు అన్ని సమస్యలు సత్వరం పరిష్కరించుటకు తీర్మానించి తమ

సహకారాన్ని అందజేశారు.

ఉలవపాడు సమితిలో :- ప్రకాశంజిల్లా ఉలవపాడు పంచాయితీ సమితి ఆఫీసులో ది 24-12-75 న శ్రీ కె. సుబ్రహ్మణ్యం, (బి డి ఓ) అధ్యక్షతన ఐక్యఉపాధ్యాయఫెడరేషను ప్రతినిధులతో కోఆర్డినేషను మీటింగు జరిగింది. గత మీటింగు నిర్ణయాలను సమీక్షచేసి రివైజుడు కంటింజెంటు రేట్లతో బకాయిలను, హాండుబుక్సు సరఫరా, రివైజుడు శెలవుల జాబితాలను, న్యూట్రిషను కేంద్రాల ఆర్గనైజర్ల జీతాలు చెల్లిస్తామన్నారు. సీనియారిటీ లిస్టుల ప్రకటన, వ్యక్తిగత సమస్యలు పరిష్కరిస్తామన్నారు. 1975 లో ఓటర్ల జాబితాలు తయారుచేసినవారికి లీవు మంజూరు చేస్తామన్నారు. కొత్త జీతాల ఫిక్సేషను ఉత్తర్వులు జనవరి నెలాఖరుకు యివ్వగలమన్నారు. కార్యదర్శి మక్కెన కోటయ్య వందనసమర్పణ చేశారు.

ఈమని సమితిలో : 19-12-75న గుంటూరుజిల్లా ఈమని సమితి టీచర్ల సమస్యలు చర్చించుటకు ఇన్‌ఛార్జి బి డి ఓ గారు ఏర్పాటుచేసిన సమావేశానికి యు.టి యఫ్ సమితిశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీ పి. ఏసురత్నం, శ్రీ యి.అప్పారావు హాజరై ఈక్రింది సమస్యలు చర్చించారు. మొదట శ్రీఅప్పారావు గారి సూచనపై ఇటీవల మరణించిన రిటైర్డ్ బి.డి.ఓ శ్రీ ఎ రామయ్యగారికి మౌనాన్ని పాటించి సంతాపాన్ని తెలియజేశారు. చర్చలలో శ్రీ బి.డి ఓ, యి.ఓ గార్లు పాల్గొన్నారు. సమస్యల్ని సుహృద్భావ వాతావరణంలో చర్చించటం జరిగింది.

(1) శ్రీమతి పి. జ్ఞానరత్నం (వల్లభాపురం) ప్రొబేషన్ డిక్లరేషన్ పోలీసు రిపోర్టురాగానె చేస్తామని (2) శ్రీమతి కె. నందివర్ధని (మున్నంగి) శ్రీమతి మరియ మాణిక్యం (రేవేంద్రపాడు) గార్ల 1974 ఇంక్రిమెంట్లు, మెర్జడ్ స్కేల్సు ఫిక్సేషన్‌తోపాటు పూర్తి చేస్తామని (3) శ్రీమతి యం. సరోజిని (అనంతవరం) 1975 జూలై 4, 5 తేదీల ఎరండ్ లీవు వెంటనే శాంక్షన్ చేస్తామని (4) శ్రీ ఇ. సుబ్బారెడ్డి (వల్లభాపురం) ఎరెండులీవు వివరాలు మంగళగిరి నుండి రాగానే శాంక్షన్ చేస్తామని (5) అక్టోబరు 1 తర్వాత రిటైర్ అయ్యే టీచర్ల సర్వీసును విద్యా సంవత్సరం చివరివరకు పొడిగించి వేసవి శలవుల జీతం యిస్తామని (6) డి. ఏ. మెర్జడ్ ఫిక్సేషన్ డిశంబరు చివఱకు అన్నీ పూర్తిచేస్తామనీ, రీఫిక్సేషన్‌కు డి. ఏ. ఐ. ఆఫీసుకు వెళ్ళిన సర్వీసు రిజిష్టర్లు తిరిగిరాగానే అవి కూడా పూర్తి చేస్తామనీ (7) శ్రీమతి బి ఎస్తేరు బ్రేక్ సర్వీసు నెలపైగా ఉన్నందున డి. పి ఐ. కి వ్రాశామనీ, అదిరాగానే పేఫిక్సేషన్ చేస్తామని (8) కి. శే. వి. ఆంజనేయులుగారి కోర్టు తీర్పుపై జీతం చెల్లించే విషయం హైకోర్టుకు అప్పీలు చేయబోతున్నామనీ (9) శ్రీ ఎ. జగన్నాథం, అటెండర్, ఈమని ప్రొబేషన్ డిక్లేరు చేస్తామని (10) శ్రీమతి సి. హెచ్. నాగేంద్రం, హిందీ పండిట్, హనుమాన్‌పాలెం జీతం సంగతి ప్రభుత్వానికి జీతం ఇస్తారా లేక పోస్టు రద్దు చేసుకోమంటారా అని వ్రాశామనీ, జనరల్ ఫండ్ నుండి చెల్లించటం సాధ్యంగాదనీ (11) కోఆర్డినేషన్ మినిట్స్ అందజేస్తామనీ (12) అప్‌గ్రేడ్ చేయాల్సినవారిని త్వరగా చేస్తామని (13) 1971లో ఓటర్స్ లిష్టులు వ్రాసినవారు దరఖాస్తులు పెట్టుకొన్న ఎరెండ్ లీవు క్రెడిట్ చేస్తామని (14) కండక్టర్ సర్వీసు రిజిష్టర్ల ప్రారంభానికి అభ్యంతరం లేదనీ మొత్తం 19 సమస్యలు చర్చించటం జవాబు లివ్వటం జరిగింది.

సంఘాల పక్షాన శ్రీ యి అప్పారావు సమితిఅధికారులకు అభివందనలు తెలిపేరు, పిదప అక్కడికి వచ్చిన వివిధ సంఘాలవారితో నేటిబిటి జి, ఓ నిర్బంధ రిటైర్‌మెంట్ జి, ఓ అమలుచేయకుండ అవుదల చేయుటకు శ్రీ అప్పారావుగారు చర్చించి ఆయాసంఘాల నాయకత్వాలను కదిలించాలని విజ్ఞప్తి చేయగా వారు అందుకు అంగీకరించారు.

రాజోలు సమితి : యు.టి యఫ్ శాఖ శ్రీ యన్. రామకృష్ణంరాజు, శ్రీ డి.జనార్దనరావు మొదలగువారు 17-12-75న బి.డి ఓ ను కలుసుకొని మెమోరాండం ఇచ్చారు. నూతన వేతనాలు అరియర్స్ చెల్లింపు సంక్రాంతిలోగా చెల్లిస్తామని, హయ్యర పేలో ఉన్న సెకండరీగ్రేడ్ వారికి అ గ్రేడ్ స్కేలు ఇస్తామని చెప్పారు.

## చందా దారులకు సూచనలు

1 పత్రిక చందా ముగిసినవారు వెంటనే తిరిగి చందా సొమ్ము పంపుతూ తమ పాతచందా నెంబరు కూడా తెలుపకోరుచున్నాం.

2. చందా పైకము M.O. చేయునపుడు కమీషను మినహాయించుకొనరాదు.

3 అడ్రసులు స్పష్టంగా, పిన్‌కోడ్ నెంబరుతోసహా వ్రాసి 2 కాపీలు పంపించవలెను. ఒక కాపీ రిజిష్టరు నంబరుతో తిరిగి పంపుతాము.

4. పత్రికకు బ్యాంకు డ్రాఫ్టులు పంపువారు 'ఐక్య ఉపాధ్యాయ, విజయవాడ' అని మాత్రమే క్రాసుచేసి పంపించాలి. వ్యక్తులపేర్లతో పంపించరాదు.

5. పత్రికకు M.O. చేయువారు ఎడిటరు ఐక్య ఉపాధ్యాయ అకులవారివీధి, విజయవాడ-2 అనుఅడ్రసుకే పంపించాలి. M.O. కూపన్‌క్రింది భాగంలో వారి అడ్రసు వివరంగా వ్రాయాలి.

6. సంఘమునకు M.O.చేయువారు ప్రధాన కార్యదర్శి ఐక్యఉపాధ్యాయ ఫెడరేషన్ అకులవారివీధి, విజయవాడ-2 అని; బ్యాంకు డ్రాఫ్టులు పంపువారు, "ఆంధ్ర ప్రదేశ్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ విజయవాడ" అని క్రాసుచేసి పంపాలి, వ్యక్తులపేర పంపరాదు

7. బ్యాంకు డ్రాఫ్టులు ఏ బ్యాంకునుండి అయినా పంపవచ్చు. మన అకౌంటులు మాత్రం 'యూనియన్ బ్యాంక్‌లో'' పత్రిక 686, సంఘం 637 నెంబర్లలో గలవు.

## జన్మదిన కానుక

శ్రీ కె. అబ్రహం, టీచరు కావూరు తమ చిరంజీవి కె. ఆర్. ఐ. వి నందా 5వ జన్మదినోత్సవ సందర్భాన ఐక్య ఉపాధ్యాయకు కానుక 5-00.

Published by M. Venkataratnam on behalf of A. P. United Teachers Federation From U. T. F. office Akulavari Veedhi, Vijayawada-2 and Printed by him at Prajasakti Press, Vijayawada-2

# ప్రభుత్వ ఉత్తర్వులు

ఎ. డి. ఏ. పెంపుదల ఉత్తర్వు

## COVERNMENT OF ANDHRA PRADESH

### ABSTRACT

Allowances - Dearness Allowance - Increase in existing rates - Orders - Issued.

Finance & Planning (Fin. Wing - P. R. C. I.) Department

G.O.Ms.No. 370, dated 16th December, 1975.

Read the following :-

1. G.O.Ms.No. 320, Finance (P. C.) Department, dated 27th December, 1973.
2. Government Memo. No. 63/P C.74-1, Finance (P.C.) Department dated 18th January, 1974.
3. Government Memo. No. 2352/P.R.C.1/74-1, Finance & Planning (Fin. Wing - P.R C.I.) Department, dated 26th October, 1974.
4. G O.Ms.No. 8, Finance & Planning (Fin. wing - P, R C. I) Department dated 11th January 1975.

ORDER :

Government have decided that the rates of ad hoc Dearness Allowance sanctioned in the G.O. fourth cited shall be revised as follows ;-

| Pay Range | Revised rate of Dearness Allowance per month |
|---|---|
| Up to Rs. 300 | 43% of pay subject to a maximum of Rs. 128, |
| Above Rs. 300 and up to Rs. 1,600 | 32% of pay subject to a minimum of Rs. 128 and maximum of Rs. 283. |
| Above Rs. 1,600 and up to Rs. 1,640 | Amount by which Pay and Ad hoc Dearness Allowance falls short of Rs. 1,883. |
| Above Rs. 1,640 and up to Rs. 2,250 | Rs. 243 with marginal adjustments at higher pay levels so that pay plus ad hoc Dearness Allowance does not exceed Rs. 2,400. |

Note :- The payment on account of ad hoc dearness allowance shall be rounded off to the nearest 10 paise.

2. Pay for the purpose of calculation of Ad hoc Dearness Allowance shall be the basic pay in the revised Dearness Allowance merged scales of pay. However, in respect of Government servants who remain in the old scales of pay after 1st January, 1974, in accordance with the relevant rules, pay for this purpose shall be the basic pay in the old scales of pay plus the dearness allowance admissible at the rates which existed as on 31st December, 1973, appropriate to such basic pay.

3. The Ad hoc Dearness Allowance now sanctioned shall be admissible to all categories of Personnel viz., Government Servants, Aided Schools and College Teachers. Non-Teaching Staff in Panchayat Samithies, Zilla Parishads and Municipalities, all other employees of Panchayat Samithis, Zilla Parishads, Employees of Gram Panchayats, Municipal employees, Contingent Staff and Work-charged establishment who get monthly wages. The Ad hoc Dearness Allowance now sanctioned will not, however, be taken into account for purposes of calculating 'Contingencies' to Aided Educational Institutions under grant-in-aid code.

4. Government have also decided that all Village Officers and Village Servants shall be given an ad hoc increase of Rs. 5 per month.

5. The above orders shall take effect from 1st January, 1976,

6 The element of increase in Ad hoc Dearness Allowance i.e., the difference between the rates of Ad hoc Dearness Allowance sanctioned through the G.O. fourth read above and the revised rates as now sanctioned shall be subject to the provisions of the additional emoluments (Compulsory Deposit) Act, 1974 (Central Act 37 of 1974.

7. All the Departments of Secretariat and Heads of Departments are requested to take prompt steps to provide additional funds under the relevant heads of account.

(By order and in the name of the Governor of Andhra Pradesh.)

B. P. R. VITHAL,
Secretary to Government.

1976 ఇంక్రిమెంటు తేదీకి లేదా ఆ తేదీకి ముందు మాత్రమే నూతన వేతనాలకు ఆప్షన్ కోరుకోవాలి

## GOVERNMENT OF ANDHRA PRADESH

Finance & Planning (Fin. Wing-PRC. III) Department

Circular Memorandum No. 587/PRC. III/75-1, dt. 16-12-1975

Sub : Public Services - Revision of Pay Scales - Recommendations of Pay Revision Commissioner - Certain clarification - Issued.

Ref : G.O. Ms. No. 180 Finance and Planning (Finance Wing - PRC (III) Department, dt. 15—7—1975.

In accordance with para 14 (i) of the Government order read above and Rule 5 of the Andhra Pradesh Revised Scales of Pay Rules. 1973 appended thereto, a Government employee holding a post under Government on the 1st January, 1974 the scale of which is revised, may opt :-

a) to remain in the existing scale of pay until he vacates his post or ceases to draw pay in the existing scale of pay,

OR

b) to draw pay in the revised scale of pay 1974 either from the 1st January, 1974 or from

the date on which he earns his next or subsequent increment in the existing scale of pay.

It has been brought to the notice of Government that some employees may get benefit if they exercise their option to elect the revised pay, scales from the date of increment accruing in the year 1976 or 1977 and so on due to increase in the higher slab of D.A. consequent on the accrual of that increment and sought clarification whether an individual may opt to elect the revised pay scales of 1974 with effect from the date of increment accruing during the year 1976 or 1977.

The benefit of option is only from the date of next increment after 1—1—1974 or subsequent increment and it is not for any subsequent increment. In effect the benefit of option is permissible only in respect of the two increments accruing between 1-1-1974 and 31-12-1975 and it cannot be extended to the date of increment accruing beyond 31-12-1975. It is hereby clarified that all employees are eligible to exercise option from 1-1-1974 or from the date of next increment after 1—1—1974 accruing in 1974 or from the date of subsequent increment accruing during the year 1975 and the option from any date beyond 31—12—1975 is not admissible.

The provisions of this circular memo also apply to all teachers as well as those in U. G. C. and A.I.C.T.E. scales of pay and to the employees of local bodies (including Panchayat Raj institutions), Municipalities in raspect of whom separate orders for the D. A. merged scales of pay have been issued from the concerned departments of Secretariat.

All the Heads of Departments are requested to follow the above instructions seruplously.

B. R. BHOOSHANAM,
Deputy Secretary to Governme t.

## 1-1-74 తర్వాత నియమితులకు, ప్రమోషన్ పొందినవారికి ఫిక్సేషన్ నిబంధనలు.

## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT

Andhra Pradesh Revised Pay Scales of 1974—Fixation of pay of persons appointed/promoted to a post of after 1st January, 1974 Orders-issued.

FINANCE & PLANNING (PRC. II)
DEPARTMENT (FIN. WING)

G.O.Ms.No. 203 Dated ; 11—8—975

Read the following

G.O.Ms.No. 180, Fin. & Plg, (Fin. Wing. PRC. III) Dept. dt. 15-7-1975.

ORDER:

Under rule 5 of the Andhra Pradesh Revised Scales of pay rules, 1975, a Government employee holding a post under Govt. on 1st Jan. 1974 has the option to retain the existing scale of pay until the date on which he earns his next or subsequent increment in that scale or until he vacates the post or ceases to draw pay in that scale. This option will not be available to persons draw pay in that scale. This option will not be available to persons appointed to Govt. Service or to persons who were promoted from another post after 1st Jan. 1974 and they are necessity to be followed pay in the revised pay scales only. Until the issue of orders in the Govt. Order read above communicating the revised pay scales of 1974 such persons appointed or promoted after 1st Jan, 1974 would have drawn pay in the pre-revised scales of pay and consequent on the issue of the above Govt. order their pay sheuld be fixed in the revised scale of pay of the post to which they were appointed or promoted from the date of sueh appointment or promotion, as it is not correct in principle to allow a person any option to retain the existing scale in respect of a post to which he was not actually appointed or promoted on or before 1st Jan. 1974, the pre-revised scale having ceased to exist on that date. Accordingly all persons recruited after 1st Jan. 1974 or promoted after that date should be allowed pay in the revised pay scales of 1974 in accordance with the provision of Fundamental Rules.

In some of these cases fixation of pay in revised pay scales of 1974 may involve drop in emoluments. However to mitigate the adverse effect of the retrospective application of the Govt. order read above resulting to drop in such cases, the Govt. hereby order that the difference between the existing emoluments i. e., basic pay, dearness pay, dearness allowances at the rates in force on 31—12—73 and special pay where admissible actually drawn or would have been drawn in the pre-revised scale on the date of issue ef the Govt. order read above, and the emoluments in the revised pay scales ie., pay in the revised pay scales of 1974 and special pay, if any, may be allowed as personal pay to be absorbed in future increases in pay,

(By order and in the name of the Governor of Andhra Pradesh).

B. P. R. VITHAL,
Secretary to Government.

ఎయిడెడ్ ఎలిమెంటరీ సెకండరీ ఉపాధ్యాయుల హెచ్. ఆర్.ఎ.కు డియర్‌నెస్ జీతముకూడ లెక్కించవచ్చును.

## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT

Education - Aided - Secondary and Elementary - Treatment of portion of Dearness Pay for the purpose of H.R.A. Orders Issued.

Education (G) Department

G.O.Ms.No. 1366. Edn. Dated 29-11-1975

Read the following :-

1. G.O.Ms.No. 207, Fin., dt. 23-6-1971
2. Govt. Memo No. 3987/G1/71-8, Edn., dt. 1-10-1973,
3. From the Convenor, Andhra Pradesh Teachers United Front, Hyderabad Memorandum dated 6-2-197.
4. From the President, R. J. U. Parishad, Vijayawada representation dated 1-6-1974.
5. From Sri M.J Manikya Rao, and Sri D. S. Raju, M.L Cs. letter dated 23-9-1974
6. From M, Balakrishnamma, M.L.C.Lr.No. 1453/75 dated 24-11-1975,

ORDER:

In G. O. Ms. No. 207, Finance Department dated 23–6–71 Government have allowed the H.R.A. to be calculated on the basis of pay and Dearness Pay and have extended the benefit of H.R.A. to those drawing upto Rs. 1000/-.

2. In Government Memo No. 3987-G1/71-8, Edn., dt. 1-10-73 orders were issued allowing H.R.A. to the teaching and non-teaching staff working in local bodies and private managements, in places where it is admissible as per the orders issued in G.O.Ms.No. 173, Fin,, dt. 13-6-1969, subject to the condition that the Managements bear the extra liability.

3. Representations have been received requesting to extend the orders issued in G.O.Ms.No. 207, Fin, dt. 23-6-71 also the teaching and non-teaching staff, working in aided schools.

4. Government, after careful examination, allow to treat the portion of Dearness Pay to count towards calculation of H.R A. and to raise the unit of pay from Rs. 325/- to Rs. 1000/- for purposes of H.R.A. for teaching and non-teaching staff working in aided schools, provided the managements concerned bear the expenditure from their own funds without grant-in-aid from the Government.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

R. V. KRISHNAN.
Deputy Secretary to Government.

మేక్సిమమ్‌కు చేరుకొన్న సెకండరీ ఉపాధ్యాయులకు సెలక్షన్ గ్రేడు సౌకర్యము.

## GOVERNMENT OF ANDHRA PRADESH

Education Department.

Memo No. 1710-K1/72-19, dt. 2-11-1975

Sub:- Revision of scales of pay-extension of selection grade to eligible teachers who reached maximum in the pre-revised scale of Rs. 80—150—Orders—Issued.

Ref:- G.O.Ms.No. 632, Edn., dt. 14-3-1966.

2. Government Memo No. 2765-B1/66-7, Edn., dated 9-11-1966.
3. Government Memorandum No. 6156-B1/68-3, Edn., dt. 3-6-1969.
4. G.O.Ms.No. 910, Edn., dated 27-4-1970
5. G.O.Ms.No. 1818, Edn., dated 4-12-1971.
6. From the Director of Public Instruction, letter No. 2077.AV/AIII/70, dt. 13-9-74 and 1-8-1975.

The Director of Public instruction has reported that the promotions to the selection grade scale of Secondary grade Trained Teachers are generally ordered with retrospective effect and as such the date from which such promotions are ordered to take effect is to be taken into account. The Director has also stated that 377 teachers were promoted from retrospective affect whose pay fixation have not been done and 322 teachers reached maximum in the scale of Rs. 80-150 (Pre-revised) and were eligible for promotion as on 1-4-70 or earlier whose cases have not been finalised. The Director further stated that according to clarification issued in Government Memo. No. 2765-B1/66-7, Edn., dated 9-11-1966, the extended scale of Rs. 150-180 (pre-revised selection grade) sanctioned in G.O,Ms.No. 632, Edn., dated 14-3-1966 is applicable to all the teachers in the scale of Rs. 80-150 (pre-revised). These cases of Munshi passed and Middle trained teachers who are drawing their pay in the scale of Rs. 80-150/96-200 are covered by the above orders and they are also eligible to get selection grade within limit of 25% selection grade posts.

2. In the circumstances Government after careful examination direct in continuation of the orders issued in G.O.Ms.No. 1818, Edn., dated 4-12-1971 that the Secondary grade trained teachers including Arts and Craft teachers, Physical Training Instructors and Language teachers etc. working in the scale of Rs. 80-150. who are eligible for promotion to selection grade on 1-4-70 or earlier according to rules then in force i. e who reached the maximum of Rs. 150/- in the pre

IUV01A109

revised scale of Rs. 80-150 but whose cases for promotion to selection grade could not be finalised before 27-4-70 be appointed to selection grade Rs. 150-180/200-240 on due date in accordance with rules then inforce subject to the limit of 25% specified above and their pay in the revised selection grade Rs. 200-240 be fixed in accordance with the orders in G, O. Ms. No. 910, Edn., dt, 27-4-1970 on national basis in the Selection grade scale till the scale gets merged in the revised pay scales of 1974 with payment of arrears from 1st May, 1975 or any subsequent date according to the options to elect the revised scales of pay. The promotions to selection grade effected in the vacancies during the period 19-3-69 to 27-4-1970 shall be deemed to have been made to the revised selection grade viz. Rs. 200-240, eventhough orders have been issued subsequently.

3. This Memorandum issues with the concurrence of Finance and Planning Department vide their U.O.No. 94/52/PRCII/75-2, dated 20-11-1975.

C. SRINIVASA SASTRY,
Secretary to Government.

## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT

Education - Teachers appointed under the Scheme of Half-a-Million Jobs Programme - Further continuance - Orders - Issued.

Education Department

G.O.Rt.No. 1671 Edn. Dated 7th November'75

Read :-

1. G.O.Rt.No. 1693 Edn., dt. 12-12-1974
2. Govt. Memo No. 491-Q2/75-1-Edn., dt. 6-2-75.
3. Govt. Memo No. 491-Q2/75-4-Edn., dt.27-2-75
4. Govt. Telegram No.1074-Q2/75-Edn.,dt.29-3.75
5. Govt.Memo No.1073-Q2/75-2-Edn. dt. 8-4-75
6. Govt. Telegram No. 2348-Q2/75, dt, 27-6-75
7. G.O.Rt.No. 1506-Edn., dated 1-10-1975

ORDER:

Government sanction continuance of the teachers appointed under the Scheme of "Half-a-million Jobs Programme" last continued in the reference 7th read above, for a further period of two months from 1-11-1975 to 31-12-1975. Orders regarding the absorption of the teachers appointed under the scheme will issued separately

2. The expenditure shall be debited to the relevant sub-head under Major Head "277 Education..........................".

3. The Director of School Education is requested to issue instructions immediately to all District Educational Officers and other appropriate authorities to arrange payment of salaries to the teachers appointed under the above scheme under intimation to Government.

4. This order issues with the concurrence of Finance & Planning (Fin. Wing) Department - vide their U. O. No. 3412/2199/E.E. / 75-1 dated 30-10-1975.

(By order and in the name of the Governor of Andhra Pradesh)

G. SRINIVASA SASTRY.
Secretary to Government.

## GOVERNMENT OF ANDHRA PRADESH
## ABSTRACT

TRIBAL WELFARE-Tribal Development Blocks Ashram Schools opened under T. D. Funds during IV Five Year Plan post facto sanction and continuance orders-Issued.

Employment and Social Welfare (D) Department.

G.O.Ms.No. 1072 Dated 27-11-1975

Read the following .

1. From the D.T,W's. Lr.No. 15281/75-D4, dt. 16—10—1975.

ORDER:

In the circumstances reported in his letter read above sanction is accorded post-facto for the continuance of 51 Ashram Schools with the staff, scales of pay strength of boarders etc., as specified in Annexure I to this order from 1969-1970 to the end of 29—2—1976.

2. Post-facto sanction is also accorded for opening the 28 Ashram Schools together with the staff scales of pay and strength of the boarders etc., as specified in Annexure II to this order from the year opening as indicated against each Ashram school upto the and of 29—2—1976.

3. The staff sanctioned in all the 79 Ashrnm schools as in annexures I and II to this order shall be eligible to draw D, A, and other allowances admissible to them under rules.

4. The expenditure sanctioned in paras 1 and 2 above shall be debited to "288-Social Security and Welfare of Scheduled Castes, Scheduled Tribes II-Education (ii) - Ashram Schools".

5. This order issues with the concurrence of the Finance and Planning Department Vide under U.O.No. 5478/FPSP/75, dt, 20-11-'75.

(By Order and in the name of the Governor of Andhra Pradesh.)

DILSUKHRAM
Secretary to Government.